సాక్షి 24|7
విశాఖ సిటీ
గురువారం
31-8-2017

వెళ్లిరా.. వినాయకా..



భక్తులు పెట్టిన ఉండ్రాళ్లు ఆరగించి.. వారి పూజలు స్వీకరించి.. విన్నపాలు ఆలకించిన విఘ్న నాయకుడు.. ఇక సెలవంటూ.. భువి నుంచి తిరుగు పయనమయ్యాడు.

ప్రత్యేక పూజలు, దీపారాధనలు.. భారీ ఊరేగింపులతో గణేషుడిని భక్తులు తోడ్కొనివెళ్లి సాగరునికి అప్పగించారు. బుధవారం సాయంత్రం నుంచి అనుపు ఉత్సవాల సందడితో బీచ్‌రోడ్డు, కోస్టల్ బ్యాటరీ ప్రాంతాలు కళకళలాడాయి.

ఫొటో ఫీచర్ 9 లో

జడిపించిన వాన

రాత్రి వేళ ఉన్న పళంగా భారీ వర్షం



పగలంతా ఎండ కాసింది.. అడపాదడపా మేఘాల తునకలే తప్ప.. వర్షం జాడలే లేవు.. కానీ రాత్రి పది గంటల వేళ హఠాత్తుగా చినుకులు ప్రారంభమయ్యాయి..క్షణాల్లోనే జడివానగా మారింది.. దానికితోడు ఉరుములు, మెరుపులు.. అదే సమయంలో కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో ప్రజలు అవస్థలు పడ్డారు. రాత్రి 12.30 గంటల వరకు వర్షం కురుస్తూనే ఉంది.

6 లో

- జైలు సామర్థ్యం.. **914**
- ప్రస్తుత ఖైదీల సంఖ్య... **1330**
- గంజాయి నిందితులు.. **550**
- శిక్షలు పడిన ఖైదీలు.. **400**
- ఇతర కేసుల్లో రిమాండ్ ఖైదీలు.. **380**

బెయిల్ రాదు.. కేసు పోదు



- రిమాండ్‌లోనే మగ్గిపోతున్న గంజాయి నిందితులు
- వారితోనే నిండిపోయిన కేంద్ర కారాగారం
- నిందితులందరూ కూలీలు.. ఇతర రాష్ట్రాలవారే..
- బెయిల్ కావాలంటే లక్షల్లో పూచీకత్తు ఇవ్వాలి
- అది సాధ్యం కాక.. కేసులు పరిష్కారం కాక.. నెలలు, ఏళ్ల తరబడి జైలులోనే..

2 లో

గంజాయి ఘాటుతో కేంద్ర కారాగారం ఉక్కిరి బిక్కిరి అవుతోంది. ఊపిరి సలుపుకోలేకపోతోంది..

అంటే దీనర్థం అక్కడ గంజాయి పండిస్తున్నారని కాదు సుమా!.. గంజాయి కేసుల్లో రిమాండ్ పొందిన నిందితులందరినీ విశాఖ కేంద్ర కారాగారానికి తరలిస్తున్నారు.

ఫలితంగా కారాగారం కిటకిటలాడిపోతోంది.

ఇప్పటికే సామర్థ్యానికి మించి ఖైదీలున్న ఈ జైలులో.. గంజాయి నిందితుల సంఖ్య 550కి పైగా ఉంది..

ఆరు నెలలు.. ఏడాది.. అంతకుముందు నుంచీ రిమాండ్‌లోనే మగ్గిపోతున్నవారూ వీరిలో ఉన్నారు..

ఇతరత్రా కేసుల్లో రిమాండ్ పడిన నిందితులు పూచీకత్తు చెల్లించి రోజుల వ్యవధిలోనే వెళ్లిపోతుంటే..

గంజాయి కేసుల నిందితులు మాత్రం నెలలు సంవత్సరాల తరబడి రిమాండ్‌లోనే మగ్గిపోతున్నారు..

కారణమేంటంటే.. ఈ కేసుల్లో బెయిల్ పొందాలంటే లక్షల రూపాయల పూచీకత్తు ఇవ్వాల్సి ఉంటుంది.. ఈ కేసుల్లో పట్టుబడిన వారిలో దాదాపు అందరూ కూలీస్థాయి వారే కావడం.. పైగా చాలామంది ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కావడంతో ష్యూరిటీలు ఇవ్వలేకపోతున్నారు..

మరోవైపు ఈ కేసుల పరిష్కారంలో జరుగుతున్న తీవ్ర జాప్యం.. వీరిని జైలులోనే మగ్గబెట్టేస్తోంది.

• ఉట్టిపడిన జీవ'కళ'



కోరింగ అడవులు.. అక్కడి మత్స్యకారులు జీవనచిత్రం, పరిసరాల్లో పరిశ్రమలను ప్రతిబింబిస్తూ ఏయూ అధ్యాపకుడు రమణమూర్తి తీర్చిదిద్దిన శిల్పాలు ఆకట్టుకుంటున్నాయి. కాకినాడ సమీపంలోని కోరింగ జీవవైవిధ్య కేంద్రంలో త్వరలో ఇవి కొలువుదీరనున్నాయి.

సెంటర్‌స్ప్రెడ్‌లో..

సముద్రంలో దొంగలు పడ్డారు..

12 లో

- రెచ్చిపోతున్న ఇసుకాసురులు
- గోదారి ఇసుకతో సముద్ర ఇసుక కల్తీ
- ఎన్‌ఏవోబీలో నిర్మాణాలకు వినియోగం



బెయిల్ రాదు.. కేసు పోదు

ఆరిలోవ (విశాఖ తూర్పు):

గంజాయి కేసుల నిందితులతో విశాఖ కేంద్ర కారాగారం నిండిపోతోంది. ఈ కేసుల్లో రిమాండ్ పడి ఇక్కడికి రావడమే తప్ప.. బెయిల్‌పై బయటకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో రోజురోజుకూ వీరి సంఖ్య పెరుగుతోంది. ఇక్కడ ఏడాదికి పైగా బెయిల్ రాక రిమాండ్‌లో ఉన్నవారు కొందరైతే, ఆరు నెలలగా మగ్గుతున్నవారు ఇంకొందరున్నారు. గత నెల రోజుల్లోనే రిమాండ్‌పై జైలుకు వచ్చిన వారు 50 మంది వరకు ఉన్నారు. ప్రస్తుతం జైలులో ఉన్న ఖైదీలు రిమాండులో ఉన్న నిందితుల్లో గంజాయి కేసులకు సంబంధించిన వారే 550 మంది వరకు ఉన్నారని జైలు అధికారులు చెబుతున్నారు.



ఇతర రాష్ట్రాలవారే అధికం

గంజాయి కేసుల్లో పట్టుబడుతున్న వారిలో మన రాష్ట్రంతోపాటు బీహార్, మహరాష్ట్ర, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాలకు చెందిన వారు ఉన్నారు. గంజాయి రావాణా చేస్తూ విశాఖ జిల్లా పరిధిలో పట్టుబడిన వారిలో సుమారు 70 శాతం మంది ఇతర రాష్ట్రాల వారే కావడం విశేషం. విశాఖ జిల్లాలోని పాడేరు, అరుకు, ముంచంగిపుట్టు, సీలేరు తదితర ప్రాంతాలకు చెందిన వారు 30 శాతం వరకు ఉన్నారు. కాగా జైల్లో మగ్గుతున్నవారంతా కూలీలే. గంజాయి స్మగ్లర్లందరూ బయట ప్రపంచంలో దర్జాగా తిరుగుతుంటే.. వీరు మాత్రం జైలులో మగ్గిపోతున్నారు. కుటుంబాలకు దూరమవుతున్నారు. ఏజెన్సీలో సాగువుతున్న గంజాయిని స్మగ్లర్లు కొనుగోలు చేసి.. ఇతర ప్రాంతాలకు తరలించడానికి గిరిజనలు, ఇతర కూలీలను వాడుకుంటుంటారు. వారికి డబ్బులు ఇచ్చి బస్సులు, రైళ్లు, ఇతర వాహనాల్లో తరలిస్తుంటారు. రవాణా సమయంలో పోలీసులు పలువురిని పట్టుకొని కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నారు.

ఈ క్రమంలోనే ఇతర రాష్ట్రాల నుంచి ఎగుమతి కోసం గంజాయిని తీసుకొచ్చినవారు కూడా విశాఖ పరిధిలో పోలీసులకు పట్టుబడి జైలుపాలవుతున్నారు. వారంతా ఎప్పుడు బయట ప్రపంచంలోకి చేరుతామా అంటూ ఎదురు చూస్తున్నారు.

సామర్థ్యానికి మించి..

విశాఖ కేంద్ర కారాగారం 914 మంది ఖైదీలు ఉండేందుకే సరిపోతుంది. కానీ ప్రస్తుతం ఇక్కడ 1330 మంది ఉన్నారు. వీరిలో 550 మందికి పైగా గంజాయి కేసుల్లో రిమాండ్ పడిన వారే ఉన్నారు. దీర్ఘకాల శిక్షలు పడిన ఖైదీలు సుమారు 400 మంది ఉన్నారు. మిగిలిన వారు ఇతరత్రా కేసుల్లో రిమాండ్‌లో ఉన్నవారు. సాధారణంగా రిమాండ్‌లో ఉన్న ఇతర నిందితులు వారం రోజుల్లోనే బెయిల్‌పై వెళ్లిపోతుంటారు. గంజాయి కేసుల్లో మాత్రం తిరిగి వెళ్లే అవకాశం లేక.. వారితోనే జైలు నిండిపోతోంది.

ష్యూరిటీలు కట్టలేక.. వాయిదాలకు రాలేక..

గంజాయి కేసుల్లో నిందితులకు బెయిల్ లభించడం చాలా కష్టం. అందుకోసం లక్షల్లో పూచీకత్తు చెల్లించాల్సి ఉంటుంది. ఒక నిందితుడికి ఇద్దరు వ్యక్తులు కేసు స్థాయిని బట్టి కనీసం రూ.లక్ష చొప్పున పూచీకత్తు ఇవ్వాల్సి ఉంటుంది. అదే ఇతర కేసుల్లో రిమాండ్‌లో ఉన్న వారు కేసు తీవ్రతను బట్టి రూ.5 వేలు నుంచి రూ. 30 వేల వరకు పూచీకత్తు ఇస్తే బెయిల్ వచ్చేస్తుంది. గంజాయి నిందితుల్లో అధికశాతం చిన్నస్థాయి కూలీలే కావడంతో అంత మొత్తంలో ష్యూరిటీ తెచ్చుకోలేకపోతున్నారు. దీనికి తోడు నిందితుల్లో అధిక శాతం ఇతర రాష్ట్రాలకు చెందినవారే ఉన్న నేపథ్యంలో.. ఒకవేళ కష్టపడి బెయిల్ పొందిన కేసు ప్రతి వాయిదాకు అంత దూరం నుంచి విశాఖకు రావడం కష్టం. విచారణకు రాలేకపోతే ష్యూరిటీ ఇచ్చిన వారితో పాటు నిందితుల తరపు న్యాయవాదులకు కోర్టుపరంగా ఇబ్బందులు తప్పవు. ఈ కారణాలతో బెయిల్ పొందే అవకాశం లేక.. ఉన్నా కావాలనే తీసుకోకుండా.. నెలలు, సంవత్సరాల తరబడి రిమాండ్‌లోనే ఉండిపోతున్నారు.

ఇంతకీ నీది ఏ పార్టీ?

- విలువల్లేని వ్యక్తి 'నంద్యాల'పై మాట్లాడటమా?
- సబ్బం హరిపై గుడివాడ అమర్‌నాథ్ ధ్వజం



సాక్షి, విశాఖపట్నం: పూటకో పార్టీకి, నాయకునికి వకాల్తా పుచ్చుకుని మాట్లాడే మాజీ ఎంపీ సబ్బం హరి ప్రస్తుతం ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్ డిమాండ్ చేశారు. ఆయన ప్రస్తుతం ఏ పార్టీలో ఆయనకే తెలియని పరిస్థితిలో ఉన్నారన్నారు. బుధవారం ఆయన 'సాక్షి'తో మాట్లాడుతూ సబ్బం హరికి నైతిక విలువలు లేవని, అలాంటి వ్యక్తి ఏం మాట్లాడినా ప్రజలు పట్టించుకోరని చెప్పారు. నైతిక విలువలకు కట్టుబడి ఎంపీ పదవికి రాజీనామా చేసి రావాలని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గతంలో సూచించారని, కానీ ఆ పదవిని వదలకుండా ఆఖరి వరకూ వేలాడుతూ పబ్బం గడిపారని విమర్శించారు. నంద్యాల ఉప ఎన్నిక ఫలితాలపై వైఎస్సార్‌సీపీని విమర్శిస్తూ ఆయన మాట్లాడటంలో అర్థం లేదన్నారు. తనను తాను రాజకీయ మేధావిగా ఊహించుకుంటూ ప్రసార మాధ్యమాల్లో ప్రచారం కోసం మాట్లాడడం ఆయనకే చెల్లిందన్నారు. 2014 ఎన్నికల్లో పోటీలో నిలిచిన హరి ఆఖరి నిమిషంలో బీజేపీ నేతలకు అమ్ముడుపోయి మద్దతు ప్రకటించిన విషయం ప్రజలు మరిచిపోలేదన్నారు. నంద్యాల ఎన్నిక నేపథ్యంలో సీఎం చంద్రబాబుకు అనుకూలంగా మాట్లాడటం ఆయన దిగుజారుడుతనానికి నిదర్శమని అమర్‌నాథ్ పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో హెచ్‌ఎం మృతి



విజయ్‌కుమార్(ఫైల్)

పెందుర్తి: పెందుర్తి మండలం బొడ్డపూడివానిపాలెం వద్ద బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో పాఠశాల ప్రధానోధ్యాయుడు మృతి చెందారు. పెందుర్తి ఎస్‌ఐ అప్పలరాజు తెలిపిన వివరాల ప్రకారం..వేపగుంట దరి సంతోష్‌నగర్‌లో నివాసం ఉంటున్న బోడపాటి డేవిడ్ విజయ్‌కుమార్(56) ఆనందపురం మండలం భీమందొరపాలెంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. బుధవారం ఉదయం పాఠశాలకు తన ద్విచక్ర వాహనంపై వెళుతుండగా బొడ్డపూడివానిపాలెం వద్దకు వచ్చేసరికి ఎదురుగా వచ్చిన టాటా ఏస్ వాహనం బలంగా ఢీకొట్టింది. రోడ్డుపై తుళ్లిపడిన విజయ్‌కుమార్ తలపై తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు స్పందించి 108కి సమాచారం అందించి కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందారు. మృతునికి భార్య వాణి, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

కస్టడీకి గణేష్ డ్రైవర్ చంద్రశేఖర్?

- గణేష్ ఆగడాలపై నిజాలు రాబట్టే ప్రయత్నం
- నేడో రేపో కోర్టు నుంచి ఉత్తర్వులు



సాక్షి, విశాఖపట్నం:

రికార్డుల ట్యాంపరింగ్‌లో కీలక నిందితుడైన ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ జీఎల్ గణేశ్వరరావు(గణేష్) డ్రైవర్ దామోదర చంద్రశేఖర్‌ను కస్టడీ కోరుతూ సిట్.. కోర్టులో పిటీషన్ వేసింది. ఒకటి రెండ్రోజుల్లో ఆయన్ని కస్టడీలోకి తీసుకునే అవకాశం ఉంది. అంతకుముందు గణేష్‌ను ఆరు రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని సిట్ పోలీసులు విచారించారు. నకిలీ డాక్యుమెంట్లు, రికార్డుల ద్వారా సుమారు 3,900 కోట్ల విలువైన ప్రభుత్వ భూములు చేతుల మారడంలో గణేష్ కీలకపాత్ర పోషించాడని అతడ్ని అరెస్ట్ చేసిన సమయంలో సీపీ యోగానంద్ ప్రకటించారు. వందలాది పట్టాదారు పాస్‌పుస్తకాలు, టైటిల్ డీడ్స్, తహసీల్దార్ల సంతకాలు, 1బీ రిజిస్ట్రార్లు, ఎఫ్‌ఎంబీలు, 200 మందికి పైగా ప్రైవేటు వ్యక్తుల ఫొటో ఆల్బమ్ ఇలా పెద్ద ఎత్తున విలువైన రికార్డులను గణేష్ డ్రైవర్ చంద్రశేఖర్ ఇంటి నుంచి స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ రికార్డులతో తనకు ఎలాంటి సంబంధం లేదని, అసలు చంద్రశేఖర్‌తో తనకు ఎలాంటి పరిచయం లేదని కస్టడీలో సిట్ పోలీసుల ఎదుట గణేష్ స్పష్టం చేసినట్టు తెలియవచ్చింది. ఆరు రోజుల పాటు ఎన్ని విధాలుగా ప్రయత్నించినా.. తనకు సంబంధం లేదని గణేష్ సమాధానాలు చెప్పినట్టుగా సిట్ వర్గాల సమాచారం. ఆశించిన స్థాయిలో కీలక సమాచారం రాబట్టలేకపోవడంతో లై డిటెక్టర్ పరీక్ష ద్వారా నిజాలు రాబట్టాలన్న ఆలోచన సిట్ చేసింది. ఆ దిశగా కోర్టు అనుమతికోరేందుకు కూడా సిద్ధపడింది. మరోపక్క గణేష్ డ్రైవర్‌గా పనిచేసినట్టుగా చెబుతున్న చంద్రశేఖర్ నుంచి కీలక సమాచారం రాబట్టేందుకు ఐదు రోజుల కస్టడీ కోరుతూ కోర్టులో పిటీషన్ వేసినట్టుగా చెబుతున్నారు. కస్టడీ కోరిన విషయం వాస్తవమేనని, అయితే కోర్టు నుంచి ఇంకా ఎలాంటి ఆదేశాలు రానందున ఈరోజు సిట్ కస్టడీకి చంద్రశేఖర్‌ను అప్పగించలేదని జైలు వర్గాలు తెలిపాయి. అగనంపూడిలోని చంద్రశేఖర్ ఇంటి వద్ద లభించిన రికార్డులు, డాక్యుమెంట్లు ఎక్కడ నుంచి వచ్చాయి? వీటిని దాచేందుకు గణేష్ ఎందుకు చంద్రశేఖర్ ఇంటిని ఎంచుకున్నాడు? ఎన్నాళ్ల క్రితం దాచాడు? వీటిని ఉప యోగించి గణేష్‌తో కలిసి ఏం చేసారు? వంటి సమాచారాన్ని చంద్రశేఖర్ నుంచి రాబట్టేందుకు సిట్ ప్రయత్నిస్తోంది.

సిట్ కొనసాగింపుపై జారీ కానీ జీవో

సిట్ కొనసాగింపుపై బుధవారం కూడా జీవో జారీ కాలేదు. అయినా విచారణను మాత్రం ఎక్కడా ఆపడం లేదని, తమ పని తాము చేసుకుపోతున్నామని సిట్ వర్గాలు చెబుతున్నాయి.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

పాతపోస్టాఫీసు (విశాఖ దక్షిణ): పిల్లలు కలగడం లేదని మనస్తాపంతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఒకటో పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉడ్‌యార్డ్ వీధికి చెందిన వానపల్లి శ్రీను (38) భార్య సంతోషితో కలిసి నివాసం ఉంటున్నాడు. వీరికి వివాహం జరిగి 15 ఏళ్లయినా ఇంకా పిల్లలు కలగలేదు. వైద్యులను సంప్రదించి మందులు వాడుతున్నారు. అయినా పిల్లలు కలగలేదని మనస్తాపంతో శ్రీను గతంలో ఓసారి పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు స్పందించడంతో ముప్పు తప్పింది. బుధవారం మధ్యాహ్నం మధురవాడలో ఉంటున్న కన్నవారింటికి భార్య సంతోషి వెళ్లగా.. శ్రీను ఇంట్లో ఉరివేసుకున్నాడు. సాయంత్రం తిరిగి వచ్చిన సంతోషి ఇంట్లో ఉరివేసుకొని ఉన్న భర్తను చూసి బోరున విలపించింది. స్థానికుల సహాయంతో పోలీసులకు సమాచారం అందించింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు.



• భూగర్భంలో విద్యుత్ వైర్లు

తీగల టెన్షన్‌కు తెర



విద్యుత్ భూగర్భ కేబుల్ పనులు (ఫైల్)

- నగరంలో భూగర్భ విద్యుత్ కేబుల్ వ్యవస్థ
- తొలి దశలో 842 కి.మీ మేర ఏర్పాటు
- రూ.720 కోట్ల ప్రపంచ బ్యాంకు నిధులు
- మలి విడతలో నగరమంతా పూర్తి
- త్వరలో పాత స్తంభాలు, వైర్ల తొలగింపు



సాలె గూడుల్లా వేలాడుతున్న విద్యుత్ వైర్లు

సాక్షి, విశాఖపట్నం : ఇకపై నగరంలో విద్యుత్ తీగలు వేలాడవు. ఒకే స్తంభానికి పెద్ద సంఖ్యలో వైర్లు.. సాలె గూడుల్లా పెనవేసుకుపోయే తీగలు కనిపించవు. గాలి, వానలకు విద్యుత్ తీగలు తెగిపడిపోతాయేమోన్న భయాలుండవు. ఎందుకంటే రాష్ట్రంలోనే తొలిసారిగా నగరంలో భూగర్భ విద్యుత్ కేబుల్ (యూజీసీ) వ్యవస్థకు మార్గం సుగమం అవుతోంది. అన్నీ అనుకున్నట్టు జరిగితే విశాఖలో ఏడాదిన్నర కాలంలో ఇది కార్యరూపం దాల్చనుంది. విశాఖలో ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) చేపట్టనున్న తొలి విడత భూగర్భ విద్యుత్ కేబుల్ ప్రాజెక్టుకు ప్రపంచ బ్యాంకు రూ.720 కోట్ల నిధులు మంజూరు చేసింది. నాలుగు ప్యాకేజీల్లో 842.87 కిలోమీటర్ల మేర దీని నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఇందుకోసం ఇప్పటికే రెండు ప్యాకేజీల టెండర్లను ఖరారు చేశారు. త్వరలో మూడో ప్యాకేజీ టెండర్లను తెరవనున్నారు. నాలుగో టెండరు తెరిచేందుకు ప్రపంచ బ్యాంకు అనుమతి కోసం ఎదురు చూస్తున్నారు. ఈ నిధులను రూ.717 కోట్లు భూగర్భ విద్యుత్ కేబుల్ ఏర్పాటుకు, రూ.3 కోట్లు ఫాల్ట్ లొకేటింగ్ వెహికల్ కొనుగోలుకు వెచ్చించనున్నారు.

23 సబ్‌స్టేషన్ల పరిధిలో...

నగర పరిధిలో మొత్తం 33/11 కేవీఏ సామర్థ్యం గల 80 సబ్‌స్టేషన్లున్నాయి. ఈ యూజీసీ ప్రాజెక్టులో 23 సబ్‌స్టేషన్లు కవరవుతాయి. ప్రస్తుతం 100, 160, 250, 315 కేవీఏ సామర్థ్యం ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లున్నాయి. వీటి స్థానంలో లోడును బట్టి 500 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లతో పాటు 1000 కేవీఏ కాంపాక్ట్ సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేస్తారు. నగరవ్యాప్తంగా ఆరు లక్షల విద్యుత్ కనెక్షన్లుండగా తొలిదశ యూజీసీ ప్రాజెక్టులోకి లక్షా 66 వేల 990 కనెక్షన్లు రానున్నాయి. వీటన్నిటికి భూగర్భ కేబుల్ అమర్చాక స్తంభాలు, వాటికున్న తీగలను తొలగిస్తారు. విద్యుత్ స్తంభాల నుంచి ఇళ్లకు ప్రస్తుతం ఉన్న సర్వీసు వైర్ల స్థానంలో భూగర్భం నుంచే కనెక్షన్లు అమరుస్తారు. భూగర్భ లైన్‌లో మూడు రంగుల కేబుల్ వైర్లను ఏర్పాటు చేస్తారు. వీటిలో నారింజ రంగు 33 కేవీఏకి, పసుపు 11 కేవీఏకి, నలుపు రంగు ఎల్‌టీ లైన్‌కు కేటాయిస్తారు. ఎప్పుడైనా అవసరమైనప్పుడు సంబంధిత కేబుల్‌ను మాత్రమే సరిచేసేందుకు ఈ రంగులు దోహదపడనున్నాయి.

ఏడాదిన్నరలో అందుబాటులోకి..

ఈ ప్యాకేజీ పనుల కాంట్రాక్టును దక్కించుకున్న సంస్థలు పని ప్రారంభించిన నాటి నుంచి 18 నెలల్లో పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ లెక్కన 2019 మార్చి నాటికి విశాఖలో తొలివిడత భూగర్భ కేబుల్ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ప్రపంచ బ్యాంకు) బి.రమేష్ ప్రసాద్ 'సాక్షి'కి చెప్పారు. భూగర్భ కేబుల్ వ్యవస్థ వస్తే విద్యుత్‌కు తరచూ అంతరాయం ఉండదని, గాలి, వానలకు విద్యుత్ వైర్లు తెగిపడే ప్రమాదం తలెత్తదని, తీగలకు తగిలే చెట్ల కొమ్మలు నరికే అవసరం రాదని, దీంతో విశాఖలో పచ్చదనం పెరుగుతుందని వివరించారు.

విశాఖలో ఎక్కడెక్కడ?

	ఏప ప్రాంతాలు	కిలోమీటర్లు	వెచ్చించే సొమ్ము
01.	ఎంవీపీకాలనీ, శివాజీపార్కు, లాసన్స్‌బేకాలనీ, పెదవాల్తేరు, సిరిపురం, కేజీహెచ్	276.00	రూ.223.18 కోట్లు
02.	కైలాసమెట్ట, ఆర్కేబీచ్, విద్యుత్‌శాఖ, టీఎస్సార్ కాంప్లెక్స్, దొండపర్తి, రాజేంద్రనగర్, పాండురంగాపురం	242.72	రూ.229.40 కోట్లు
03.	పోర్టు, కొత్తరోడ్డు, ఔటర్‌హార్బర్, పోలీస్ బ్యారెక్స్, చిత్రాలయ, వెంకటేశ్వరమెట్ట	155.59	రూ.149.80 కోట్లు
04.	ఎండాడ, ఆదిభట్లనగర్, రుషికొండ	168.56	రూ. 114.60 కోట్లు
	మొత్తం	842.87	రూ. కోట్లు 716.98

కార్మిక రాజ్య బీమా సంస్థ డైరెక్టరుగా రామకోటి



బి.రామకోటి

మురళీనగర్(విశాఖ ఉత్తర): కార్మిక రాజ్య బీమా సంస్థ విశాఖపట్నం ఉప ప్రాంతీయ కార్యాలయం సంచాలకుడిగా (డైరెక్టర్) బి.రామకోటి నియమితులయ్యారు. ఈ మేరకు ఢిల్లీలోని ఆ సంస్థ కమిషనరు ఉత్తర్వులు జారీ చేశారు. వాస్తవానికి ఆయనకు ఈ పదవికి జూలైలోనే పదోన్నతి కల్పించారు. కొన్ని సర్వీసు నిబంధనలకు సంబంధించిన సమస్యల వల్ల ఆలస్యమైంది. ఆయన ప్రస్తుతం విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు సంబంధించిన రీజనల్ కార్యాలయం జాయింట్ డైరెక్టరుగా పనిచేస్తున్నారు. విశాఖ సబ్ రీజనల్ కార్యాలయాన్ని డైరెక్టర్ స్థాయికి పెంచుతూ ప్రస్తుతం పనిచేస్తున్న ఆర్‌జేడీ రామకోటిని ఇదే కార్యాలయానికి డైరెక్టరుగా నియమించారు. ఆయన 1992లో ఈఎస్ఐ సంస్థలో గ్రేడ్–2 ఇన్‌స్పెక్టరుగా ఉద్యోగంలో ప్రవేశించారు. అనంతరం యూపీఎస్సీ ద్వారా ఆయన డిప్యూటీ డైరెక్టరుగా ఎంపికయ్యారు. డిప్యూటీ డైరెక్టరుగా పదేళ్లు పనిచేశారు. జాయింటు డైరెక్టరుగా 2008లో ఉద్యోగోన్నతి పొందారు. మహారాష్ట్రలోని ఔరంగాబాదులో జేడీగా, హైదరాబాదు నాచారం ఈఎస్ఐసీ మోడల్ ఆస్పత్రిలో జేడీగా పనిచేసి 2016 జూన్‌లో విశాఖపట్నం బదిలీపై వచ్చారు. డైరెక్టరుగా ఆయన పదవీ బాధ్యతలను బుధవారం స్వీకరించారు.

ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి వెంకట జ్యోతిర్మయి



ప్రసంగిస్తున్న ప్రధాన న్యాయమూర్తి పి.వి జ్యోతిర్మయి

విశాఖ లీగల్ : అందరికీ ఆరోగ్యం ప్రధానమైన అంశంగా మారిందని విశాఖ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.వెంకట జ్యోతిర్మయి అన్నారు. బుధవారం ఉదయం జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయవాదుల సంఘం ఆవరణలో అపోలో ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరంతరం మానసికంగా శ్రమించే న్యాయవాదులు, న్యాయమూర్తులు, సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పూసర్ల బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి, కాంద్రేగుల జగదీశ్వర రావు, సీనియర్ న్యాయవాది శ్రీనివాసమూర్తి, బి.వి.ఆర్ మూర్తి, ఎస్.క్రిష్ణమోహన్, సి.హెచ్ మాధవీలత, బలగ సత్యం తదితరులు పాల్గొన్నారు. 600 మందికి పైగా న్యాయవాదులు, సిబ్బంది వైద్య పరీక్షలు జరిపించుకున్నారు.

బ్యాంక్‌ను మోసగించిన ముగ్గురికి జైలు

విశాఖ లీగల్ : తప్పుడు ధృవీకరణ పత్రాలతో బ్యాంక్‌ను మోసగించిన ముగ్గురికి రెండు ఏళ్ల జైలు, రూ. 22 వేలు జరిమానా విధిస్తూ నగరంలోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం–2 న్యాయమూర్తి జి.సత్యప్రభాకర్ రావు బుధవారం తీర్పునిచ్చారు. జరిమానా చెల్లించకుంటే అదనంగా 3 నెలలు సాధారణ జైలు శిక్ష అనుభవించాలని ఆ తీర్పులో పేర్కొన్నారు. వివరాలు ఇలా వున్నాయి. మొదటి నిందితుడు పసర కొండ వెంకటరామ సుబ్రహ్మణ్యం గతంలో తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు ఎస్‌బీఐలో బ్రాంచ్ మేనేజర్‌గా పనిచేశారు. రెండో నిందితుడు సబ్బాల వీరవెంకట సత్యనారాయణ రెడ్డి, అతని భార్య గంగలక్ష్మి అనపర్తిలో వ్యాపారస్తులు. వీరు 2009–10 ప్రాంతంలో మిసర్స్ ఎంఆర్ సబ్బులు, డిటర్జంట్స్ పేరుతో కంపెనీ ప్రారంభించారు. బ్యాంకులో రుణ సదుపాయం పొందడానికి మరో ఇద్దరితో కలసి ఎస్‌బీఐ మేనేజర్‌ని సంప్రదించారు. రూ. 60 లక్షల బ్యాంకుకు హామీ, రూ. 7.5 లక్షల నగదు, రూ.3 లక్షల అప్పులు ఇవ్వడానికి మేనేజర్‌తో కుమ్మక్కయ్యారు. నిందితులు బ్యాంక్‌కు సమర్పించిన పత్రాలను మేనేజర్ పరిశీలించకుండా రూ.98 లక్షల 78 వేలు ముందస్తు అనుమతికి కుట్రపన్నారు. వీరి పన్నాగాన్ని పసిగట్టిన సీబీఐ అధికారులు 2012 జనవరి 31న కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. నిందితులపై భారతీయ శిక్షాస్మృతి సెక్షన్ 120బి, 420, అవినీతి నిరోధక చట్టం 13(1) (డి) కింద నేరాభియోగ పత్రాన్ని దాఖలు చేశారు. నేరం రుజువు కావటంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పుచెప్పారు.

శిక్షణ పొందని ఉపాధ్యాయులకు డీఎల్ఈడీ తప్పనిసరి

ఆరిలోవ (విశాఖ తూర్పు): జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఎటువంటి శిక్షణ లేకుండా పనిచేస్తున్న ఉపాధ్యాయులకు జాతీయ సార్వత్రిక విద్యాపీఠం సార్వత్రిక దూరవిద్య (డీఎల్ఈడీ) ద్వారా శిక్షణ ఇస్తుంది. ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్, హెచ్ఎంలు వారి పాఠశాలల్లో శిక్షణ పొందని ఉపాధ్యాయుల వివరాలను సార్వత్రిక విద్యాపీఠం వెబ్‌సైట్‌లో సెప్టెంబరు 15లోగా నమోదు చేయాలని ఏపీ పాఠశాల విద్యా కమిషనర్ కె.సంధ్యారాణి ఇటీవల ప్రకటించినట్లు డీఈవో జి.నాగమణి ప్రకటనలో తెలిపారు. ముందుగా ప్రిన్సిపాల్/హెచ్ఎంలు పాఠశాల విద్యా కమిషన్ వెబ్‌సైట్ www.cre.ap.gov.in లో ఈ నెల 31 లోగా నమోదు చేయాలి. దరఖాస్తుతో పాటు స్కూల్లో కనీసం రెండేళ్ల పాటు పనిచేసినట్లు సర్టిఫికెట్ (ఆగస్టు 16, 2017 నాటికి), ఇంటర్మీడియట్ సర్టిఫికెట్, దాని హాల్‌టిక్కెట్ నంబరు జత చేయాలి. వెబ్‌సైట్‌లో నమోదైన టీచర్లు సార్వత్రిక విద్యాపీఠం పోర్టల్‌లో లాగిన్ అయి ఆన్‌లైన్ ద్వారా పరీక్ష రుసుం చెల్లించాల్సి ఉంటుంది. వారు 2019 మార్చి 31 నాటికి తప్పనిసరిగా శిక్షణ పొంది ఉపాధ్యాయుడికి విద్యార్హత కలిగి ఉండాలి.

82 శాతం మందికి ఎమ్మార్ వ్యాక్సిన్లు

- వచ్చేనెల 8 కల్లా కార్యక్రమం పూర్తి
- జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ వెల్లడి



ఎమ్మార్ వ్యాక్సిన్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

గాజువాక : జిల్లాలో 82 శాతం మంది చిన్నారులకు మీజిల్స్ అండ్ రూబెల్లా (ఎమ్మార్) వ్యాక్సిన్లు వేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మిగిలిన చిన్నారులకు కూడా వచ్చే నెల 8వ తేదీ కల్లా పూర్తి చేస్తామన్నారు. గాజువాక బీసీ రోడ్‌లోని మార్వెల్ స్కూల్‌లో చిన్నారులకు బుధవారం ఎమ్మార్ వ్యాక్సిన్లను వేశారు. ఈ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలతోపాటు అంగన్వాడీల ద్వారా కూడా ఈ వ్యాక్సిన్లను అందించామన్నారు. ఈ కార్యక్రమం అమలు తీరును పరిశీలించడానికి కొన్ని బృందాలను కూడా ఏర్పాటు చేశామన్నారు. అర్బన్‌తోపాటు జిల్లా ప్రాంతాల్లోను ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందన్నారు.

ప్రతి ఒక్కరికి వ్యాక్సిన్ వేయించాలి

కలెక్టరేట్‌లో పీహెచ్‌సీల సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్ చిన్నారులకు ఎమ్మార్ వ్యాక్సిన్‌లు వేయాలని ఆదేశించారు. మూడు నాలుగు రోజుల్లో లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు.


పిల్లలందరికీ నాణ్యమైన గుడ్లు

జిల్లాలో అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు గుడ్లు, బాలామృతం సరుకులు పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. గుడ్లలో నాణ్యత, బరువు తగ్గినట్టు వస్తున్న ఆరోపణలను తాము తీవ్రంగా పరిగణించి సరఫరాదారులతో కూడా మాట్లాడినట్టు చెప్పారు. ఇలాంటి విషయాలను ఎవరు గమనించినా తన దృష్టికి తీసుకొస్తే సరిదిద్దుతామని చెప్పారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ ఆర్.రమేష్, డీఐవో డాక్టర్ జీవన్‌రాణి, నేషనల్ హెల్త్ మిషన్ డీపీఎంవో డాక్టర్‌ఎల్.బి.ఎస్.హెచ్.దేవి, గాజువాక తహసీల్దార్ టి.వేణుగోపాల్, గాజువాక పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ జి.పద్మావతి, ఏపీ టూరిజం ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీరాములునాయుడు, గాజువాక పీహెచ్‌సీ సీహెచ్‌వో పి.వాసంతి పాల్గొన్నారు.

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు తప్పకపోవచ్చు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

వృషభం: శ్రమాధిక్యం. పనుల్లో తొందరపాటు. ప్రయాణాలలో అవాంతరాలు. వ్యయ ప్రయాసలు. బంధువులతో తగాదాలు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.



మిథునం: చిరకాల స్వప్నం నెరవేరుతుంది. విద్యావకాశాలు. ప్రముఖులతో పరిచయాలు. పలుకుబడి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

కర్కాటకం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆర్థిక ప్రగతి. పరిచయాలు పెరుగుతాయి. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

సింహం: పనుల్లో అవాంతరాలు. వృథా ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళ పరిస్థితి.

కన్య: కొన్ని సమస్యలు వేధిస్తాయి. ఆరోగ్యభంగం. ముఖ్యమైన వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. దూరప్రయాణాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు పెరుగుతాయి.

తుల: పరిచయాలు పెరుగుతాయి. ఆసక్తికర సమాచారం. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. ఉద్యోగావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

వృశ్చికం: కుటుంబ, ఆరోగ్యసమస్యలు. వ్యయప్రయాసలు. ఆదాయానికి మించిన ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహం.

ధనుస్సు: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యజయం. భూములు, వాహనాలు కొంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.

మకరం: శ్రమ పెరుగుతుంది. ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా ఒత్తిడులు. దైవ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో నిరాశ.

కుంభం: పలుకుబడి పెరుగుతుంది. శుభవార్తలు. వాహనయోగం. చర్చలు ఫలిస్తాయి. వస్తులాభాలు. వ్యాపారాలలో పురోగతి. ఉద్యోగులకు విధుల్లో చికాకులు తొలగుతాయి.

మీనం: పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల సాయం అందుతుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

– సింహంభట్ల సుబ్బారావు

జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పి.ఎస్.నాయుడు



విశాఖ,లీగల్ : విశాఖ జిల్లా ప్రధాన న్యాయస్థానం పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సీనియర్ న్యాయవాది పి.ఎస్ నాయుడు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి డి.వెంకటరమణ ఉత్తర్వులు జారీ చేశారు. నాయుడు ఈ పదవిలో మూడేళ్లపాటు కొనసాగుతారు. 1994 లో న్యాయవాద వృత్తిని చేపట్టిన ఆయన ప్రముఖులు, సినీ దిగ్గజాలు, రాజకీయ నాయకులకు సంబంధించిన కీలకమైన కేసులలో విజయం సాధించి మేటిగా రాణించారు. నాయుడు నియామకం పట్ల విశాఖ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పూసర్ల బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి కాండ్రేగుల జగదీశ్వరరావు, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు ఎన్.కృష్ణ మోహన్, బి. వి.ఆర్ మూర్తి, సి.హెచ్ మాధవీలత, డి.నర్సింగరావు, శిష్ట్లా శ్రీనివాసమూర్తి హర్షం వ్యక్తం చేశారు.

పర్యాటక పోటీల గడువు పెంపు

ఏయూక్యాంపస్(విశాఖతూర్పు): ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న పోటీలకు దరఖాస్తుల స్వీకరణ గడువును పొడిగించినట్లు సమన్వయకర్త ఆచార్య ఎన్.సాంబశివర రావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించి దరఖాస్తు స్వీకరణ గడువును పొడిగించామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

6 నుంచి ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

గూడెంకొత్తవీధి(పాడేరు): యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో అక్టోబరు 6 నుంచి 17 వరకు విశాఖ, విజయనగరం జిల్లాల్లో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ జరుగుతుందని జీకేవీధి సీఐ నారాయణరావు, ఎస్‌ఐ చంద్రశేఖర్ తెలిపారు. దీనికి సంబంధించి చింతపల్లి వైటీసీలో అభ్యర్థుల ఎంపిక చేపడతామని, సర్టిఫికెట్ల పరిశీలన, శారీరక దారుఢ్య పరీక్షలు ఉంటాయన్నారు. ఇంటర్మీడియట్, వృత్తి విద్యాకోర్సులు చేసిన వారు అర్హులని, 17.6 ఏళ్ల నుంచి 23 సంవత్సరాల లోపు యువకులు అర్హులన్నారు. ఈ అవకాశం గిరిజన నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

నేడు బీసీ గేట్ వద్ద ధర్నా

పెదగంట్యాడ (గాజువాక) : స్టీల్‌ప్లాంట్‌లో నెలకొన్న పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం ఉదయం బీసీ గేట్ వద్ద భారీ ఎత్తున ధర్నా నిర్వహించనున్నామని యూనియన్ నాయకుడు వై.మస్తానప్ప తెలిపారు. కొత్త బేసిక్ పై 20 శాతం హెచ్‌ఆర్‌ఏ, గ్రాట్యూటీపై సీలింగ్ ఎత్తివేయాలని, అధికారుల పింఛన్‌లాగే కార్మికులకు పది శాతం ఇవ్వాలని కోరుతూ ధర్నా చేయనున్నట్లు పేర్కొన్నారు. వైఎస్సార్‌టీయూసీ కార్మికులంతా తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

నగరంలో నేడు

- ఉదయం 10 గంటలకు సినీ రచయిత ఆరుద్ర 92 జయంతి సందర్భంగా ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్కేబీచ్ రోడ్డు, వైఎంసీఏ ఎదురుగా ఉన్న ఆరుద్ర విగ్రహం వద్ద కార్యక్రమం
- ఉదయం 11 గంటలకు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గ్యాస్ సబ్సిడీ కొనసాగించాలంటూ ధర్నా
- మధ్యాహ్నం 3 గంటలకు రైల్వేన్యూకాలనీ కేఎన్‌ఎం గర్ల్స్ హైస్కూల్‌లో వృక్షమిత్ర కన్నం శ్రీనివాసరావు చారిటబుల్ ట్రస్టు వార్షికోత్సవం
- సాయంత్రం 6 గంటలకుల లితపీఠంలో కన్యాశ ుల్కం లుబ్ధావధాన్లు పాత్రపై సాహితీ ప్రసంగం
- సాయంత్రం 7 గంటలకు సీతంపేట దుర్గాగణపతి ఆలయం వద్ద భక్త చింతామణి పౌరాణిక నాటక ప్రదర్శన.

విశాఖ బులియన్

గోల్డ్ 24 క్యారట్స్ 10గ్రా.	30,350
గోల్డ్ 22 క్యారట్స్ 10గ్రా.	30,230
వెండి కిలో ధర	40,900

కోడిగుడ్ల ధరలు

రూ.లలో (వందకు)

విశాఖ	362.00
విజయనగరం	366.00
శ్రీకాకుళం	366.00

వెండితెర తెలుగు / హిందీ / ఇంగ్లీష్





వివేకం : కామేశ్వరి : మద్దిలపాలెం : ఫోన్: 6525600, 11.00, 2.30, 6.15, 9.45, లీలా మహల్, విశాఖపట్నం, ఫోన్: 2562480, 11.00, 2.30, 6.30, 9.15,సంగం : విశాఖపట్నం: ఫోన్: 2747150, 11.00, 2.30, 6.15, 9.15, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్–2 : (104 ఏరియా) ఫోన్: 2558658, 6.00, 9.00, వీ మ్యాక్స్ సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్,

వీఐపీ-2 : శ్రీవెంకటేశ్వర : విశాఖ పట్నం, ఫోన్: 2565566, 11.00, 2.30, 6.30, 9.30, గోకుల్, విశాఖపట్నం: 11.00, 2.30, 6.15, 9.30, సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ

అర్జున్‌రెడ్డి : మెలోడి: ఫోన్: 10.45, 2.30, 6.15, 10.00, కిన్నెర : మద్దిలపాలెం: 6525600, 11.00, 2.30,6.15, 9.45, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్–1(104 ఏరియా) ఫోన్: 2558658, 10.45 2.00, 5.35, 8.40.
సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్ ఎ2

ఆనందో బ్రహ్మ : శారద : విశాఖపట్నం, ఫోన్: 2564796, 11.00, 2.30, 6.15 10.00, వీ మ్యాక్స్ స్క్రీన్–2, 11.15, 2.30, 6.15, 10.00, శ్రీకన్య విశాఖపట్నం : 11.00, 2.30, 6.30, 9.30,

నేనేరాజు నేనే మంత్రి : జ్యోతి : విశాఖ పట్నం. ఫోన్: 2788788, 11.00,2.30, 6.15,9.30, శ్రీరామా : విశాఖపట్నం ఫోన్: 2552445, 11.00, 2.45, 6.15, 9.45, సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్

జయ జానకి నాయక : శరత్ విశాఖ పట్నం: ఫోన్: 2747151,11.00, 2.30, 6.15, 9.45, రమాదేవి : విశాఖపట్నం, ఫోన్: 2564796, 11.30,2.30, 6.30, 10.00,

లై : వెంకటేశ్వర : ఫోన్: 2565 566, 11.00, 2.30, 6.15, 9.30,

నక్షత్రం : వీ మ్యాక్స్ స్క్రీన్–1 ఫోన్: 6060999, 10.30, 1.45, 5.40, 8.45,

ఫిదా : జగదాంబ : ఫోన్: 2564796, 11.00, 2.30, 6.15, 10.00, సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్,

గౌతమ్‌నంద : పరమేశ్వరి : కంచర పాలెం 10.30, 1.45, 5.40, 8.45,
ఊర్వశి : కంచరపాలెం, 10.45, 2.00, 5.35, 9.00

తిరుమల సమాచారం



- తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం : గదుల వివరాలు

- ఉచిత గదులు – ఖాళీ లేవు
- రూ.50 గదులు – ఖాళీ లేవు
- రూ.100 గదులు – ఖాళీ లేవు
- రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

- సహస్రదీపాలంకరణ సేవ– 250 ఖాళీ ఉన్నాయి
- వసంతోత్సవం– 150 ఖాళీ ఉన్నాయి
- ఆర్జిత బ్రహ్మోత్సవం –200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

వాతావరణం

రానున్న 24 గంటల్లో సౌరాష్ట్ర, కచ్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాలు, ఉత్తర పశ్చిమ బెంగాల్, పశ్చిమ తీర ప్రాంతాల్లో మధ్యస్థం నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో మిగిలిన ప్రాంతాల్లో, జార్ఖండ్, బిహార్, ఉత్తర ప్రదేశ్ పర్వతాలకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో, ఉత్తర ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, హరియాణా, పంజాబ్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడతాయి.

విశాఖపట్నం వాతావరణం

గరిష్టం కనిష్టం

32.7/24.6°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.5	27.6
కోల్‌కతా	35.2	26.0
బెంగళూరు	28.5	31.1
ముంబై	30.5	23.1
చెన్నై	36.1	25.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	36.8/27.0	కాకినాడ	33.8/24.0
ఒంగోలు	36.6/26.0	ఖమ్మం	33.0/20.0
చిత్తూరు	36.5/26.0	విశాఖపట్నం	32.7/24.6
తిరుపతి	36.5/26.0	శ్రీకాకుళం	32.6/26.5
అనంతపురం	35.0/25.0	విజయనగరం	32.6/26.5
విజయవాడ	35.0/24.6	నల్లగొండ	32.6/24.0
కడప	34.8/26.0	ఆదిలాబాద్	32.6/21.0
గుంటూరు	34.8/24.0	హైదరాబాద్	32.0/22.3
కర్నూలు	34.6/25.0	రంగారెడ్డి	32.0/22.3
కరీంనగర్	34.2/25.2	నిజామాబాద్	31.9/24.0
ఏలూరు	34.0/25.6	మెదక్	31.7/21.6
రాజమండ్రి	34.0/25.6	వరంగల్	31.6/24.5
తాడేపల్లిగూడెం	34.0/25.6	మహబూబ్‌నగర్	31.4/23.0

బుల్లితెర


www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 గూఢచారి 117
ఉ.09.30 శేషాద్రి నాయుడు
మ.12.00 పోస్ట్‌మ్యాన్
మ.03.00 శ్రీమతీ వెళ్లొస్తా
సా.06.00 ఆంధ్రుడు




మూవీస్ నౌ
ఉ.08.20 స్పిసిస్
ఉ.10.20 క్లిఫ్ హ్యాంగర్
మ.02.45 రష్ అవర్ 3
సా.05.55 సూపర్‌మాన్ రిటర్న్స్
రా.09.00 టాయ్ స్టోరీ




హెచ్‌బీవో
ఉ.08.09 ఘోస్ట్ షిప్
ఉ.09.42 ఫూల్స్ గుడ్
ఉ.11.38 కుంగ్‌ఫు పాండా 2
సా.05.10 ఐపీ మ్యాన్ 3
రా.07.00 ద అకౌంటెంట్



సోనీ పిక్స్
ఉ.0626 సెంటర్ స్టేజ్
ఉ.11.26 బ్యాటిల్‌షిప్
మ.01.47 ద ఇంక్రెడిబుల్ హల్క్
సా.06.13 వాటర్‌వరల్డ్
రా.09.00 జురాసిక్ పార్క్



మా మూవీస్
ఉ.07.00 పెద్దోడు చిన్నోడు
ఉ.09.00 ఆనంద్
మ.12.00 షాక్
మ.03.00 ఎందుకంటే ప్రేమంట
సా.05.00 సింగం



జీ సినిమా
ఉ.07.50 ఆవారా పాగల్ దీవానా
ఉ.10.54 ఐ
మ.02.42 సిర్ఫ్ తుమ్
సా.05.41 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 నామ్ షబానా

మాట్లాడుతూనే దోచేస్తారు



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ రామ్మోహన్‌రావు (వెనుక భాగంలో నిందితులు)

- ఆటో ప్రయాణికులే టార్గెట్‌గా ఓ ముఠా చోరీలు
- 9 కేసుల్లో నలుగురు నిందితుల అరెస్ట్
- 24 తులాల బంగారు ఆభరణాలు, రూ.4వేలు స్వాధీనం

గాజువాక :

అదో చోరీల బృందం. ముగ్గురు మహిళలు, ఒక పురుషుడు ఆ బృందంలో సభ్యులు. వారిలో మహిళలు ముగ్గురూ జేబు దొంగతనాల్లో ఆరితేరిన వారు కాగా, పురుషుడు మాత్రం ఇప్పుడిప్పుడే చోరీల్లో తన ప్రతిభ మెరుగుపరుచుకుంటున్నాడు. వీరందరి టార్గెట్ ఆటో ప్రయాణికులే. అందరితోపాటే ఆటో ఎక్కి తోటి ప్రయాణికులను మాటల్లోకి దించుతారు. అంతకుముందే రచించిన పథకం ప్రకారం ఆటోలో వెనుక ఇద్దరు, మధ్యలో ఇద్దరు కూర్చొంటారు. తమ పక్కన్న కూర్చున్న వారికి జాగ్రత్తలు చెప్పి బ్యాగులను వెనుక పెట్టే విధంగా ప్రోత్సహిస్తారు. పొరపాటున బ్యాగు వెనుక పెట్టారో... ఇక అందులో ఆభరణాలు మాయమైపోవాల్సిందే. ఈ విధంగా చోటు చేసుకున్న తొమ్మిది కేసుల్లో నలుగురు నిందితుల నుంచి గాజువాక క్రైం పోలీసులు 24 తులాల బంగారు ఆభరణాలు, రూ.4వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. గాజువాక పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సౌత్ ఏసీపీ జె.రామ్మోహన్‌రావు ఈ దొంగతనాలకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం...

చీడికాడ మండలం అప్పలరాజుపురం గ్రామం దరి దేవీనగర్ కాలనీకి చెందిన గంటా నూకరత్నం అలియాస్ మేకల రత్నం (కుక్కలమ్మ), అప్పలరాజుపురం గ్రామం దరి ఎస్సీ కాలనీకి చెందిన మారుతి నాగరాజు అలియాస్ రాజు, మాడుగుల మండలం తూడివీధికి చెందిన మేకల భవానీ, రావుల దుర్గ కలిసి ఆటో ప్రయాణికులను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఇటీవల కాలంలో తమ బ్యాగులు మాయమైపోయాయని, ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో తమ ఆభరణాలు పోయాయంటూ గాజువాక పోలీసులకు ఫిర్యాదులు అందాయి. దీనిపై ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం దర్యాప్తు జరుపుతుండగా ఈ నలుగురి పైనా పోలీసులకు సమాచారం అందింది. దీంతో కొత్తగాజువాక దరి జింక్ గేట్ వద్ద వీరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించడంతో చోరీల వ్యవహారం వెలుగు చూసింది. ఈ బృందం గాజువాక ప్రాంతంలో నాలుగు చోరీలు, స్టీల్‌ప్లాంట్, ఎయిర్‌పోర్టు, గోపాలపట్నం, పెందుర్తి, టూటౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒక్కో దొంగతనానికి పాల్పడినట్టు ఏసీపీ తెలిపారు. నిందితుల్లో రాజు మినహా మహిళలు ముగ్గురూ జేబు దొంగతనాల్లో ఆరితేరిన వారని పేర్కొన్నారు. వారు కొన్ని సందర్భాల్లో చిన్నపిల్లలతోపాటు బస్సుల్లోకి ఎక్కి చోరీలకు పాల్పడిన సంఘటనలున్నాయని చెప్పారు.

దర్యాప్తులో ప్రతిభ ప్రదర్శించిన సీఐలు పైడపునాయుడు, ఇమ్మానుయేలురాజు, ఎస్ఐలు అశోక్ చక్రవర్తి, సునీల్, ఏఎస్ఐ సూరిబాబు, హెడ్‌కానిస్టేబుళ్లు మురళి, వెంకటరావు, లలిత, అప్పారావులను ఆయన అభినందించారు. నిందితులను రిమాండ్‌కు తరలిస్తామని చెప్పారు.

మాధవధారలో విజిలెన్స్ దాడులు



పట్టుబడిన సామాగ్రి , తనిఖీలు జరుపుతున్న డీఎస్పీ సి.ఎం.నాయుడు, తదితరులు

మర్రిపాలెం (విశాఖ ఉత్తరం) :

మాధవధారలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బుధవారం ఆకస్మికంగా దాడులు చేశారు. ఓ ప్రైవేట్ మిల్క్ ప్రొడక్ట్స్ గోదాములో తనిఖీలు జరిపారు. కాల పరిమితి ముగిసిన పదార్థాలతో ప్యాకింగ్‌లు కలిగి ఉన్నట్టు గుర్తించారు. ఏక కాలంలో మూడు గోదాములలో తనిఖీలు చేపట్టారు. దాదాపు రూ.3 లక్షల విలువ గల సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల గోదాముల నుంచి జరిగిన క్రయ విక్రయాలపై ఆరా తీశారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ డి.కోటేశ్వరరావు ఆదేశాల మేరకు డీఎస్పీ సి.ఎం.నాయుడు నేతృత్వంలో దాడులు చేశారు. ఎస్సై రమేష్ పర్యవేక్షణలో కేసు నమోదు చేయగా దర్యాప్తు జరుగుతోంది. ఈ దాడులలో జిల్లా ఆహార తనిఖీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, నాలుగో జోన్ ఆహార తనిఖీ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మహత్యకు కారణమైన భర్త అరెస్ట్

పెదవాల్తేరు (విశాఖ తూర్పు) : భార్య ఆత్మహత్యకు కారణమైన వివాహిత భర్తను పోలీసులు రిమాండ్‌కు తరలించారు. కొత్త వెంకోజీపాలెంలో ఈ నెల 25న పైడిరాజు (27) అనే వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేయగా భర్త ఆకుల శ్రీరాములు వేధింపులే ఆత్మహత్యకు కారణమని తేలింది. దీంతో నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

విశాఖ సిటీ | గురువారం | ఆగస్టు | 31 | 2017 సాక్షి

15 నుంచి జీవీఎంసీ కార్మికుల సమ్మె

- జీవో 279 రద్దు చేసే వరకూ పోరాటం
- సీఐటీయూ అధ్యక్షుడు సిహెచ్.నర్సింగరావు
- జీవీఎంసీ కార్మికుల శంఖారావ సభ విజయవంతం



సభలో సంఘాభావం తెలుపుతున్న కార్మిక సంఘాల నాయకులు



సభకు హాజరైన కార్మికులు

ద్వారకానగర్(విశాఖ దక్షిణ): మున్సిపల్ కార్మికుల పొట్ట కొట్టే 279 జీవోను రద్దు చేసే వరకూ పోరాటం చేయాలని, ఇందులో భాగంగా వచ్చేనెల 15 నుంచి రాష్ట్ర వ్యాప్త సమ్మెకు సన్నద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్.నర్సింగరావు పిలుపునిచ్చారు. జీవీఎంసీ గాంధీ పార్కు వద్ద బుధవారం నిర్వహించిన 'మున్సిల్ కార్మికుల సమ్మె శంఖారావ సభ'విజయవంతమైంది. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో సభ హోరెత్తింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు 20 నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. సీఎం చంద్రబాబు ప్రపంచ బ్యాంకు విధానాలు అమలులో భాగంగా మున్సిపల్ సేవలను బడా కాంట్రాక్టర్లకు కట్టబెట్టేందుకు చూస్తున్నారని ధ్వజమెత్తారు. యంత్రాలతో పనులు చేపడుతూ ఏళ్ల తరబడి పనిచేస్తున్న కార్మికులను తొలగించడం దారుణమన్నారు. దీని వల్ల మున్సిపల్ మున్సిపాలిటీలే జీవనాధారంగా బతుకుతున్న 40 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు, వారి కుటుంబాలు వీధిన పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారని, సుప్రీం కోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసిందని, కానీ చంద్రబాబు ప్రభుత్వం ఇవేవీ అమలు జరపకుండా కాంట్రాక్టర్లకు ప్రజలు సొమ్ము దోచి పెట్టేందుకు చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రయత్నాలను మున్సిపల్ కార్మిక వర్గం సమైక్య పోరాటం ద్వారా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వం పంథానికి పోకుండా కార్మికుల ఉపాధి నిలబెట్టాలని కోరారు. లేని పక్షంలో జేఏసీ చేపట్టబోయే సమ్మెకు ప్రభుత్వానిదే బాధ్యత అని హెచ్చరించారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు మంత్రులు, పురపాలక శాఖ అధికారులకు సమ్మె నోటీసు ఇచ్చినా స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. టీడీపీ నేతలు నంద్యాల ఉప ఎన్నికలో గెలుపును చూసి పొంగిపోతున్నారని, మున్సిపల్ కార్మికులు సమ్మెలోకి దిగితే దాన్ని తుడిచి పారేస్తారని హెచ్చరించారు. ఇంజినీరింగ్ కార్మికులకు స్కిల్డ్, సెమీ స్కిల్డ్ జీతాలు చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి రెండేళ్లు గడుస్తున్నా నేటికీ అతీగతీ లేదన్నారు. యూనియన్ గౌరవాధ్యక్షుడు వెంకటరెడ్డి మాట్లాడుతూ రెండేళ్ల కిందట విశాఖ, విజయవాడ ఉద్యోగులకు 010 పద్దు ద్వారా ట్రెజరీ జీతాలు ఇస్తామన్న హామీ ఇప్పటికీ అమలుకు నోచుకోలేదన్నారు. అనంతరం సమ్మెకు అన్ని యూనియన్ల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సభలో మున్సిపల్ కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.సామ్రాజ్యం, సీఐటీయూ నగర కార్యదర్శి జగ్గునాయుడు, నగర మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి.సుబ్బారావు, యునియన్ రాష్ట్ర నాయకులు పి.రామచంద్రరావు, శ్రామిక మహిళా కన్వీనర్ ఎం.శివలక్ష్మి, బి.సోమయ్య, బి.ముత్యాలరావు, ఎన్.బలరాం, ఎస్.జ్యోతిబసు, భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి డి.నూకరాజు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

దోపిడీ దొంగల కోసం ముమ్మర గాలింపు

పీఎం పాలెం(భీమిలి):

పీఎం పాలెం హౌసింగ్ బోర్డు కాలనీలో మంగళవారం పట్టపగలు మూడు కిలోల బంగారు ఆభరణాలతో పరారైన దోపిడీ దొంగల ముఠా కోసం నగర పోలీసు యంత్రాంగం గాలింపు చర్యలు ముమ్మరం చేసింది. నగర నేర విభాగం డీసీపీ పీయూషీ బాజ్‌పాయి పర్యవేక్షణలో మూడు పత్యేక బృందాలు గాలిస్తున్నాయి. ఈ ఘటనలో ప్రధాన నిందితుడు రాజస్థాన్‌కు చెందిన రాకేష్‌కుమార్‌కు పీఎం పాలెం ప్రాంతంలో రోడ్డు పక్కన నిర్వహించే జిలేబీ బళ్ల వ్యాపారులతో పరిచయాలు ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు వారి నుంచి రాకేష్ కుమార్ కుటుంబ నేపథ్యంపై ఆరా తీస్తున్నట్టు తెలిసింది. దోపిడీలో రాకేష్‌కుమార్ సోదరుడు కూడా ఉన్నట్టుగా పోలీసులు భావిస్తున్నారు. గతంలోనూ ఈయన పలు నేరాలకు పాల్పడినట్టు గుర్తించారు. ఈ ముఠాలో ఉన్న మిగతా వారి వివరాల కోసం పలు కోణాలలో దర్యాప్తు చేస్తున్నారు. నగరంలోని అన్ని మార్గాల్లోనూ నాకాబందీ నిర్వహిస్తున్నారు.

మంగళగిరికి పోలీసుల బృందం!

తనను కట్టి, బెదిరించి మూడు కిలోల బంగారు ఆభరణాలు దోచుకుపోయారని ఫిర్యాదు చేసిన గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన నగల వ్యాపారి బల్లా వెంకటరమణ వ్యవహారంపై కూడా పోలీసులు దృష్టి సారించారు. ఈయన కుటుంబ నేపథ్యం, వ్యాపార వ్యవహారాలను తెలుసుకునేందుకు ఇప్పటికే పోలీసుల బృందం మంగళగిరికి వెళ్లి వివరాలు సేకరించినట్టు తెలిసింది. త్వరలోనే కేసు చిక్కుముడి విప్పేందుకు పట్టుదలగా పని చేస్తున్నామని క్రైమ్ విభాగం పోలీసులు చెబుతున్నారు.

సవాల్ విసురుతున్న భారీ చోరీలు

పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ చోరీలు పోలీసులకు సవాల్ విసురుతున్నాయి. గతేడాది అక్టోబర్ 9న హౌసింగ్ బోర్డు కాలనీలో నివసిస్తున్న వృద్ధ దంపతులను కట్టి నానా బీభత్సం చేసి 30 తులాల బంగారు అభరణాలు, రూ.10వేలు నగదు దోపిడీ దొంగలు దోచుకుపోయారు. మంగళవారం కూడా ఇదే ప్రాంతంలో దోపిడీ సంఘటన చోటు చేసుకుంది. గతేడాది నమోదైన భారీ చోరీ కేసు ఛేదనలో ఇప్పటికీ ఎటువంటి పురోగతి లేదు.

రోజా మృతిపై జుడీషియల్ విచారణకు డిమాండ్



మాట్లాడుతున్న పీవోడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి


డాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ): పద్మనాభం మండలం అనంతవరం గ్రామంలో బావిలో శవమై తేలిన రోజా మృతిపై జుడీషియల్ విచారణ చేపట్టాలని ప్రగతి శీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. రోజాది హత్యేనని తల్లిదండ్రులు, బంధువులు, గ్రామస్తులు కోడై కూస్తున్నా, ఆధారాలు చూపిస్తున్నా పోలీసులు, రెవెన్యూ అధికారుల దర్యాప్తు ఆ దిశగా సాగడం లేదన్నారు. అంతేగాక నిందితులను రక్షించేందుకు సాక్ష్యాలను తారుమారు చేస్తున్నారని ఆరోపించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి, నిందితుడు సంతోష్‌ను హత్యా నేరం నుంచి తప్పించడానికి పోలీసులు పన్నాగం పన్నుతున్నారని ఆమె ఆక్షేపించారు. నిందితులకు కొమ్ముకాస్తున్న పోలీసులు, రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో దళిత విముక్తి కన్వీనర్ సుర్ల వెంకటరమణ, కల్లుగీత కార్మికుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి అంబటి రాము, రోజా తల్లిదండ్రులు పాల్గొన్నారు.


హత్యాయత్నం చేసిన యువకుడి అరెస్ట్

పెదవాల్తేరు(విశాఖ తూర్పు): కొట్లాట ఘటనలో అడ్డుకున్న స్నేహితుడిపై కత్తితో దాడి చేసిన యువకుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎంవీపీ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఈ నెల 27న శివాజీపాలెం రాజీవ్‌నగర్ కూడలిలో శ్యామ్‌సుందర్, పీతల సంతోష్, రవిలు కలిసి ఉన్నారు. ఇంతలో రవి, పీతల సంతోష్ కొట్లాటకు దిగారు. దీంతో వారిని అడ్డుకోవడానికి శ్యామ్‌సుందర్ ప్రయత్నించాడు. ఈ క్రమంలో శ్యామ్‌సుందర్‌పై సంతోష్ కత్తితో దాడి చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎంవీపీ పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడిని ద్వారకానగర్ ఏసీపీ రామచంద్రరావు నేతృత్వంలో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

అర్ధరాత్రి కుండపోత!

సాక్షి, విశాఖపట్నం: నగరంలో బుధవారం రాత్రి కుండపోత వాన కురిసింది. ఉదయమంతా ఓ మాదిరి ఎండకు పరిమితం కాగా సాయంత్రానికి సాయంత్రానికి మబ్బులు కమ్ముకున్నాయి. రాత్రికి చినుకులతో మొదలైన తేలికపాటి వర్షం పదిన్నరకల్లా జడివానగా మారి కుండపోతగా కురిసింది. అర్ధరాత్రి దాటినా భారీగా వాన కురుస్తూనే ఉంది. మధ్యమధ్యలో ఉరుములు, మెరుపులతో దాదాపు రెండు గంటల పాటు నాన్‌స్టాప్ వర్షానికి నగరంలో రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఇటీవల ఎన్నడూ లేనంత భారీగా కురిసిన వానకు రోడ్లు, గెడ్డలు ఏకమయ్యాయి. వర్షపు నీరు వీధులు, కాలువలతో పాటు లోతట్టు ప్రాంతాల్లోకి ప్రవహించింది. దీంతో ఆయా ప్రదేశాల్లోని ప్రజలు అర్ధరాత్రి వేళ.. చిమ్మచీకట్లో నానా అవస్థలు పడ్డారు. అదే సమయంలో కొన్నిచోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో అంధకారం అలముకుంది. అర్ధరాత్రి 12.30 గంటలు దాటాక కూడా భారీ వర్షం కొనసాగుతూనే ఉంది. రాత్రి వేళ ఆలస్యంగా ఇళ్లకు వెళ్లాల్సి వచ్చిన వారు నరకాన్ని చూశారు.





ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి.. ఇద్దరిపై కేసు నమోదు

పీఎంపాలెం(భీమిలి): విధి నిర్వహణలో ఉన్న ఓ ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన ఇద్దరిపై పీఎంపాలెం పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. ఎస్ఐ రాజేష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మద్దిలపాలెం ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పని చేస్తున్న జి.తిరుపతినాయుడు ఈ నెల 28వ తేదీ రాత్రి పీఎంపాలెం ఆఖరు బస్టాపునకు వచ్చే నైట్ హాల్ట్ బస్సులో డ్యూటీపై వచ్చారు. ఆర్టీసీ సిబ్బంది చాలా కాలంగా ఉపయోగిస్తున్న ఇక్కడున్న విశ్రాంత గదికి ఈయన వెళ్లారు. ఆ గదికి యజమానిగా చెబుతున్న బి.వెంకటరావు ఇక్కడ పడుకోవడానికి వీల్లేదని తిరుపతినాయుడిని అడ్డగించాడు. ఈ విషయమై ఇద్దరి మధ్య గొడవ జరిగింది. తనపై వెంకటరావుతో పాటు మరో వ్యక్తి దాడి చేశారని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

మతిస్థిమితం లేని యువకుడు అదృశ్యం



దత్తు

తగరపువలస (భీమిలి) : భీమిలి పాత బస్టాండ్ వద్ద అమీరా హోటల్‌లో పనిచేస్తున్న దత్తు(22) అనే యువకుడు పది రోజుల క్రితం అదృశ్యమయ్యాడు. ఏడేళ్ల క్రితం భీమిలికి అనాథగా వచ్చిన దత్తును స్థానికులు చేరదీసి పనులలో పెట్టుకుని భోజనం, వసతి కల్పించారు. ఈ నేపథ్యంలో పది రోజుల నుంచి కనిపించడం లేదు. మానసిక స్థితి బాగా లేకపోవడంతో పాటు, ఒడియా తప్ప మరే భాష మాట్లాడలేని యువకుడు కనిపిస్తే 9059610221, 7997674224 నంబర్లలో తెలియజేయాలని పోలీసులు కోరారు.

విద్యార్థులు ఘనం.. వసతులు పూజ్యం

రాష్ట్ర విభజనకు ముందు శ్రీకృష్ణకమిటీ జిల్లాలో పర్యటించిన పంచాయతీ మజ్జిపేట. భీమిలి నియోజకవర్గంలోనే అతి పేద గ్రామం. పద్మనాభం మండల కేంద్రానికి ఆనుకుని, విజయనగరం పట్టణానికి చేరువలో ఉన్న ఈ పంచాయతీని స్వచ్ఛ భారత్, మన గ్రామం మన విశాఖ, జన్మభూమి వంటి కార్యక్రమాలు భౌతికస్థితిని మార్చలేకపోతున్నాయి.

- వసతులు మూరెడు గలీజు బారెడు
- మజ్జిపేటలో పరిస్థితి
- పట్టించుకోని పాలకులు.. అధికారులు



స్థలం లేక రహదారికి ఇరువైపులా సైకిళ్లు, ద్విచక్రవాహనాలు

తగరపువలస: భీమిలి మండలంలోనే 139 మంది విద్యార్థులతో నడుస్తున్న ఏకైక ప్రాథమిక పాఠశాల.. జెడ్పీహైస్కూల్ వసతి సమస్యతో బాధపడుతున్నాయి. అందుబాటులో ప్రభుత్వ పాఠశాలలు లేకపోవడంతో గత్యంతరం లేక పిల్లలను తల్లిదండ్రులు ఈ పాఠశాలలకు పంపిస్తున్నారు. విద్యార్థులు కూర్చోవడానికే వసతి లేకపోవడంతో ఇక్కడ గ్రంథాలయ పుస్తకాలు, లేబొరేటరీ పరికరాలు, ఆటవస్తువులు బీరువాలకే పరిమితయ్యాయి.

ఎటుచూసినా గలీజే..

పంచాయతీలో అంతర్గత రహదారులపై పశువులు కట్టేయడంతో పేడతోను, ప్రధానరహదారిని బహిర్భూమిగా విని యోగిస్తుండటంతో జుగుప్సాకర వాతావరణం దర్శనమిస్తోంది. ఇక పాఠశాలల చుట్టూ డ్రెయిన్లు పూడికతో కంపుకొడుతున్నాయి.



వర్షం పడితే తలుపులు లేని కిటికీల ద్వారా గదుల్లోకి వర్షపు నీరు

స్కూల్	విద్యార్థులు	ఉన్నగదులు	కావాల్సినవి	ఇతర గదులు
ప్రాథమిక పాఠశాల	139	2	3	శిథిలమైన గది-1,
జెడ్పీహైస్కూల్-	293	8	4	ఆఫీసు గది, స్టాఫ్ రూమ్

అపరిశుభ్ర వాతావరణంలోనే మధ్యాహ్నభోజనం తయారీ, తరగతుల నిర్వహణతోపాటు ఇరుకు గదుల్లో విద్యాబోధన సాగుతోంది.

బిల్లులు , వంటపాత్రలు లేవు



ఏప్రిల్ నుంచి బిల్లులు రావాలి, వంటపాత్రలు లేవు. అన్నం, సాంబారు, గుడ్లు ఉడికించడానికి ఒకటే పాత్ర ఉంది. వంటశాల లేదు. ఆరుబయటే వంట చేయాల్సి వస్తుంది. విద్యార్థుల సంఖ్యకు అనువుగా వసతులు లేవు. **– ఎర్రాజి చంద్రలక్ష్మి,** మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు.

గదుల కొరత



విద్యార్థులకు సరిపడా గదులు లేవు. దీంతో వరండాలోనే తరగతులు నిర్వహిస్తున్నారు. వర్షం పడితే ఇబ్బందే. కిటికీలకు తలుపులు లేవు. చివరకు విద్యార్థుల సైకిళ్లను కూడా రహదారిపైనే ఉంచాల్సి వస్తోంది. పాఠశాల చుట్టూ రోడ్లు జుగుప్సాకరంగా ఉన్నాయి. **– మజ్జి జ్యోతి,** విద్యార్థి తల్లి

అలరించిన సంగీత నవావధానం



కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మీగడ రామలింగస్వామి

భీమునిపట్నం: ఇక్కడ సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ హంస పురస్కార స్వీకర్త డాక్టర్ మీగడ రామలింగస్వామి నిర్వహించిన సంగీత నవావధానం కార్యక్రమం ఆకట్టుకుంది. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట మల్లికార్జునరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కళాకారులు తమదైన శైలిలో ఆలపించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరే భాషకు లేని గొప్పదనం, తీయదనం ఒక్క తెలుగు భాషలోనే ఉంటుందన్నారు. అదే తరుణంలో ఆంగ్ల భాషను కూడా నేర్చుకోవాలన్నారు. ఇందులో రాష్ట్ర ఉత్తమ అధ్యాపక పురస్కార గ్రహీత పిళ్లా వెంకటరమణమూర్తి, వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

222 మంది విద్యార్థుల రక్తదానం



రక్తదానం చేస్తున్న విద్యార్థులతో ప్రిన్సిపాల్ హనుమంతరావు

తగరపువలస: సంగివలస అనిట్స్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్, యు2 కెన్ స్టూడెంట్స్ క్లబ్, విశాఖ లయన్స్ క్లబ్‌లు సంయుక్తంగా బుధవారం కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 222మంది విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో వైద్యురాలు కె.మంజుల, లయన్స్ క్లబ్ డైరెక్టర్ ఎన్.వి.ఎన్. దుర్గాప్రసాదరావు, కళాశాల ప్రిన్సిపాల్ టీవీ హనుమంతరావు విద్యార్థులను అభినందించారు.

సిట్ ఫిర్యాదుపై విచారణ

మధురవాడ: విశాఖ రూరల్ మండలం జీవీఎంసీ 5వ వార్డు బింద్రానగర్‌లో తమ భూమిలో వేరే వ్యక్తి ఇల్లు నిర్మాణం చేస్తున్నాడని షిప్‌యార్డు కాలనీకి చెందిన మరో వ్యక్తి సిట్‌కు ఇచ్చిన ఫిర్యాదుపై రెవెన్యూ అధికారులు బుధవారం విచారణ చేపట్టారు. దీంతో ఇరు వర్గాలను విచారించి ఆ భూమిపై ఉన్న హక్కులకు సంబంధించిన పత్రాలు తమకు అందజేయాలని ఆర్ఐ రాంబాయి చెప్పారు. అలాగే కొమ్మాదిలో వివాదంలో ఉన్న భూముల వివరాలు పరిశీలించారు. కార్యక్రమంలో వీఆర్వో కె.అప్పారావు పాల్గొన్నారు.

నష్ట పరిహారం కోసం రైతుల ఆందోళన

ఆనందపురం: భూ సేకరణ చేసినా పరిహారం చెల్లించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నందుకు నిరసనగా బుధవారం గంభీరం పంచాయతీ కార్యాలయంవద్ద బాధితులు ఆందోళన చేపట్టారు. గంభీరంలో ఏపీఐఐసీ సుమారు 300 ఎకరాల భూ సేకరణ చేపట్టింది. అందులో భాగంగా ఇక్కడ సర్వే నంబరు 141లో ఉన్న 28.52ఎకరాల స్థలాన్నికూడా అధికారులు సేకరించారు. అందులో 136మంది బాధితులను అధికారులు మూడేళ్ల కిందటే గుర్తించారు. అప్పట్లోనే స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. 136 మందికి మాత్రం ఇంద వరకూ పరిహారం అందించ లేదు. దీంతో బుధవారం బాధితులు పంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం సమర్పించగా రెవెన్యూ అధికారులు దృష్టికి తీసుకు వెళ్తామని హామీ ఇవ్వడంతో బాధితులు ఆందోళన విరమించారు.



గంభీరం పంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న భూ నిర్వాసితులు

విద్యార్థులకు సామగ్రి పంపిణీ



విద్యార్థులకు సామగ్రి పంపిణీ చేస్తున్న ముత్యాలరావు

పద్మనాభం: ప్రభుత్వ పాఠశాలలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు దాతలు చేయూత నందించాలని టీచర్స్ హెల్ప్ సంస్థ గౌరవ అధ్యక్షుడు కంటుబోతు ముత్యాలరావు అన్నారు. టీచర్స్ హెల్ప్ సంస్థ సభ్యులు మరగడ అప్పారావు, ఎం.వి.వి.ఎస్.రెడ్డి సమకూర్చిన రూ.15 వేలతోపాటు మరిన్ని నిధులతో రేవిడి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని రేవిడి, వెంకటాపురం కళ్లాలు, అన్నంపేట, రౌతులపాలెం ప్రాథమిక పాఠశాలలకు చెందిన రెండు వందల మంది విద్యార్థులకు టైలు, బెల్టులు, 50 మందికి బ్యాగులు, వంద మందికి కామ్పాస్ బాక్సులు అందజేశారు. ఈ సందర్భంగా ముత్యాలరావు మాట్లాడుతూ తమ సంస్థలో 200 మంది సభ్యులు ఉన్నారు.వారి సహకారంతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో రేవిడి, భీమిలి హైస్కూళ్ల హెచ్ఎంలు రామిరెడ్డి, సింహాచలం, రేవిడి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం టి.కృష్ణ పాల్గొన్నారు.

ప్రభుత్వ విధానాలతో వెన్ను విరిగిన రైతన్న



ఆందోళన చేస్తున్న భీమిలి డివిజన్ సీపీఎం నాయకులు

తగరపువలస: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు రైతులను ఆత్మహత్యలకు పురిగొలుపుతున్నాయని సీపీఎం డివిజన్ కార్యదర్శి ఆర్.ఎస్.ఎన్.మూర్తి అన్నారు. రైతుల కష్టాలను వివరిస్తూ వారం రోజుల పాటు కరపత్రాలతో నిర్వహించే కార్యక్రమాన్ని బుధవారం స్థానిక ప్రైవేట్ మార్కెట్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడున్నరేళ్లలో ప్రభుత్వాలు పంటలకు మద్దతు ధర ఇవ్వకపోవడంతోపాటు క్రయవిక్రయాలపై ఆంక్షలు విధించడం, రుణమాఫీ చేయకుండా, కొత్త రుణాలు సక్రమంగా ఇవ్వకపోవడం వంటి కారణాలతో అన్నదాత నైరాశ్యంలో ఉన్నాడన్నారు. రాష్ట్రంలో భూసేకరణ పేరుతో రైతులను బిచ్చగాళ్లగా మార్చేసిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.అప్పలనాయుడు, కె.నాగరాణి, రవ్వ నరసింగరావు, భాగం లక్ష్మి, సోమి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

గణపతి లడ్డూ @ రూ.10,116



లడ్డూను దక్కించుకున్న టీచింగ్, నాన్ టీచింగ్ బృందం

కొమ్మాది: కొమ్మాది శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో వినాయక చవిత మహోత్సవాల ముగింపు సందర్భంగా యాజమాన్యం తయారు చేసిన లడ్డూను ఇక్కడ పని చేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ బృందం రూ. 10,116లకు వేలంలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా.రామ్‌జీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆధ్యాత్మికత కూడా పెంపొందించు కోవాలని కోరారు. కార్యక్రమంలో మురళీకృష్ణరావు, ఎస్. వర్మ , విద్యార్థులు పాల్గొన్నారు.

DOCUMENTS MISSING

POLICY BOND No. R-AP-EA-989012 పోయినది. ఈ BOND ఎవరికైనా దొరికితే ఈ క్రింది మొబైల్ నెంబరుకు కాల్‌చేస్తే తగిన ప్రోత్సాహకం ఇవ్వబడును.

Ph:80963 88813



BUSINESS OFFER



■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 75055 56666 [V- 1459]

■ KHR గోల్డ్ (రిజిస్టర్డ్) :- మీ గోల్డ్ బ్యాంకులో లేదా ప్రైవేటు సంస్థలో తనఖాలో ఉన్నచో, మా డబ్బుతో విడిపించి మార్కెట్ రేటు కంటే ఎక్కువకు కొనబడును. సంప్ర :- 70361 71223/ 0891-6444644 [V- 5608]

■ బంగారం బ్యాంకులో, ప్రైవేట్ సంస్థలో తాకట్టులో ఉన్నటువంటి బంగారాన్ని విడిపించి అధిక రేటుకు కొనబడును. స్పాట్ క్యాష్, నో చార్జీస్ సంప్రదించండి : 87906 24566. [P-856329]

■ Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

WEIGHT LOSS



■ 5వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు,తొడలు,పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7386383627. [HA-14277]

PEST CONTROL



■ Hari Pest Control చెదలు, బొద్దింకలు, చీమలు, ఎలుకలు, బల్లులు, కందిరీగలు, అపార్ట్‌మెంట్స్, హోటల్స్, రెస్టారెంట్స్‌కి సర్వీసు ఇవ్వబడును. PH: 90100 01239, 90002 53382. [V- 3507]

ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు Loans. పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్, హోమ్ లోన్స్ ఇవ్వబడును

90529 68988

OLDAGE HOME



■ Seniors Citizen Home: వృద్ధుల ఆశ్రమం, పెద్దల ఆసుపత్రి, వైద్యసేవలు, ఫిజియోథెరఫీ మరియు మీ ఇంటివద్దకే సేవలు. వైజాగ్. 96404 28395, 97047 13010. [V- 596777]



PLOT FOR SALE



■ అచ్యుతాపురం ఇరువాడలో గ॥ 3,000/- దువ్వాడలో గ॥ 4,000/- బిట్లు & ఉడా బిట్లు, రెడీ టు కన్‌స్ట్రక్షన్, లోన్ సదుపాయం, స్పాట్ రిజిస్ట్రేషన్‌కై సంప్ర ॥ 89789 75398/79818 57251. [V-680258]

■ విజయనగరం కలెక్టర్ ఆఫీసుకు 1/2 KM దూరంలో K.L.పురంలో 150 గ॥ సైట్ అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. డైరెక్ట్ పార్టీలు మాత్రమే. ✆ 98851 67078/94903 63850. [V-680252]

■ సింహాచలం, S.R.పురం, అడవివరం & పెందుర్తికి అతి దగ్గర్లో ఉడా L.P.No. ప్లాట్స్, L.R.S. ప్లాట్స్ & పంచాయతీ అప్రూవల్ ప్లాట్స్ కలవు. 70% బ్యాంక్ లోన్ కలదు. 79934 80748 [V- 680303]

■ కొత్తవలస రైల్వేస్టేషన్‌కి అత్యంత సమీపంలో ఇల్లు కట్టుటకు వీలుగా వుడా ప్లాట్లు 5,20,000/- మాత్రమే స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంకు లోన్ సౌకర్యం. ఫోన్ : 70363 22810 [V-907]

■ విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 93906 65999 [B-378]

■ అమరావతి రాజధానికి 5 కి.మీ. దగ్గరలో 500 గజాలు అమ్మబడును. అమరావతి టు గుంటూరు హైవే ప్రక్కన తుళ్ళూరు, తాటికొండ దగ్గర గృహ నిర్మాణానికి అనువైన ప్లాటు. ✆ 94915 86009 [B-599164]


PLOTS FOR SALE

SMART CITY విశాఖలో తగరపువలస (NH Road Facing), భోగాపురం, ఆనందపురం, పద్మనాభం, కొత్తవలస, కోరాడ, సబ్బవరం ఏరియాల్లో 75% బ్యాంక్ లోన్ సదుపాయంతో VUDA అప్రూవల్‌తో నూతనంగా ప్రారంభించిన వెంచర్లలో PLOTS అమ్మకానికి కలవు.

SPOT REGISTRATION

96404 29549

FLAT FOR SALE



■ **New Car + New Flat = 25 Lakhs** in Home Loan Mela @ Kanithi Road, Gajuwaka 100% Bank Loan contact : 97034 00045 [V-364]

HOUSE FOR SALE



■ **2nd Flr. Sale for Comml/Resi.,** 2200 sft (72 sq.yds share of site Regd.) under construction at waltair Phone : 76608 85963 [V- 361]

TO-LET

■ **A Fully Furnished 2 BHK Flat with** woodwork light/fan fittings. Rent : 10,000 & Additional charges - maintance, water, Electricity. S6 Samrat Enclave opp : Centuri Club, Maharanipeta. Cell : 96771 97896/70322 07470 [V-680251]



■ **Wanted** : Receptionists, Marketing Exe, Sr. cooks, cooks, Waiters, Captains H/K : Mans/Maids, Supervisors Ph : 95426 29354, info@mvboutiquehotel.com [V-680260]

■ స్వీట్ షాపులో హౌస్ కీపింగ్ పని చేయటానికి మగవాళ్ళు కావలెను. జీతం : 7,000/- సంప్రదించండి. 79958 81696, 0891-6444699 [V-596943]

■ అర్జెంటుగా కావలెను: గాజువాక, షీలానగర్, పెందుర్తి ఏరియాలో పనిచేయుటకు సెక్యూరిటీగార్డులు కావలెను. ఫోన్ : 92481 11681, 97039 05114, 92481 11689 [V-3030]

www.sakshi.com

WANTED

Required Good **COOKING MASTERS** should be able to cook all varieties of food, Salary 12,500/- to 13,500/- per month. Intrested may contact.

PHONE : 0891-6463583
CELL : 96187 24843/98663 41935

■ **Unlimited Income, No Field work.** Suitable for Retd, House wifes & Part Timers. Age : 30 & above with good Public Relations. Ph : 98661 50630 [V- 1460]

■ **Medical Coding Med lines provides** Training with 100% Placement guidance in just 45 days. Contact: 6646606, 98664 44667. www.medlines.in [V- 357]

■ నిరుద్యోగ యువతీ యువకులకు Animation & Data Entry కోర్సుల్లో ఉచిత శిక్షణ మరియు ఉపాధి అవకాశం. Phone : 77028 77622, 90003 79933 [V- 5620]

■ రిజిస్ట్రేషన్ గుర్తింపు పొందిన సంస్థ నందు రికార్డు వర్క్ చేయుటకు అభ్యర్థులు కావలెను. జీతం: 9000/- సంప్రదించండి: 78934 96089. [P- 856330]

■ **Gold Netic** నందు పనిచేయుటకు గోల్డ్ అప్రైజర్స్ మరియు బిజినెస్ మేనేజర్లు కావలెను. వివరాలకు సంప్ర ✆ 96427 96420, 96427 96421 [O-595310]

■ నిరుద్యోగులు గృహిణులు,విద్యార్థులు మీ తీరిక సమయంలో ఇంట్లో ఉంటూ SMS కంపెనీకి పార్ట్‌టైమ్, జాబ్‌చేస్తూ వారం వారం అధిక ఆధాయం పొందండి. సంప్ర: 9703513926,91609426347 [C-860784]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రయోజన కాలం

సైన్స్ కాంగ్రెస్‌కు సమాయత్తం కండి..

విద్యార్థి దశ నుంచే సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉంటే భవిష్యత్తులో శాస్త్ర, సాంకేతిక రంగాల్లో పట్టు సాధించవచ్చు. ఆసక్తి ఉన్నప్పటికీ సత్తా చాటుకునే అవకాశం లేక, అవసరమైన పోత్సాహం, ఆర్థిక స్థోమత కొరవడడంతో ఎంతో మంది విద్యార్థులు నాలుగు గదులకే పరిమితమవుతున్నారు. అందుకే ప్రతిభకు పేదరికం అడ్డుకాకూడదని, అటువంటి విద్యార్థులను గుర్తించి తగిన ప్రోత్సాహాన్ని అందిస్తోంది కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ. ఈ మేరకు ఏటా 'జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్' నిర్వహిస్తోంది.

- గుజరాత్‌లో 25వ జాతీయ సైన్స్ కాంగ్రెస్
- డిసెంబర్‌లో ఐదు రోజుల పాటు ప్రదర్శన
- 10 నుంచి 17 ఏళ్ల వారు అర్హులు





ప్రదర్శనకు సిద్ధమవుతున్న విద్యార్థులు

చింతపల్లి: జాతీయ స్థాయిలో 25వ బాలల సైన్స్ కాంగ్రెస్‌ను ఈ ఏడాది గుజరాత్‌లో ఏర్పాటు చేయనున్నారు. డిసెంబర్ 27 నుంచి 31వరకు ఏ ర్పాటు చేయనున్న ప్రదర్శనకు కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రిత్వశాఖ ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఇందుకు ముందుగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.విద్యార్థులకు అవగాహన కల్పించి ప్రాజెక్టుల రూపకల్పన చేయాలని సైన్స్ ఉపాధ్యాయులకు ఇప్పటికే అధికారులు ఆదేశించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు అదనపు పాయింట్లు కలుస్తాయన్నారు.

ప్రాజెక్ట్ రూపకల్పనలో అంశాలు..

- **ప్రధాన అంశం:** సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇన్నోవేషన్స్ ఫర్ సస్టయినబుల్ డెవలప్‌మెంట్
- **ఉప అంశాలు:**

1. సహజ వనరుల నిర్వహణ
2. ఆహారం, వ్యవసాయం
3. శక్తి, వనరులు
4. ఆరోగ్యం, పరిశుభ్రత, పోషణ
5. జీవన శైలి, జీవనోపాధులు
6. విపత్తులు ఎదుర్కొనుట
7. సాంప్రదాయ, విజ్ఞాన వ్యవస్థలు

పాటించవలసిన నియమాలు..

- 10 నుంచి 17 సంవత్సరాల వయసు గల విద్యార్థులతో పాటు బడి బయట ఉన్న బాల బాలికలు కూడా పాల్గొనవచ్చు.
- 10 నుంచి 14 ఏళ్లలోపు వారు జూనియర్లుగా, 14 నుంచి 17 ఏళ్ల వయసు వారిని సీనియర్లుగా పరిగణిస్తారు.
- ప్రతి గ్రూపులో 3 నుంచి ఐదుగురు విద్యార్థులు, అందులో ఒకరు నాయకుడిగా వ్యవహరించాలి.
- సెప్టెంబర్‌లో జరగనున్న జిల్లా స్థాయి, నవంబర్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రాజెక్టులుగా ఎంపిక కావాలి.
- జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో నాయకుడు మాత్రమే పాల్గొనాలి.
- ప్రదర్శన నిడివి 8 నిమిషాలు

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ విధానం..

- ప్రాజెక్టు, పర్యవేక్షిస్తున్న ఉపాధ్యాయుడి వివరాలు www. ncsc.co.in వెబ్‌సైట్‌లో పొందుపరిచి నామినేషన్ పొందాలి.
- న్యూ గ్రూప్ రిజిస్ట్రేషన్ వద్ద క్లిక్ చేసి గ్రూపు వివరాలు, ప్రాజెక్టు టైటిల్, భాష, పాఠశాల పేరు, ఈమెయిల్ చిరునామా, ఫోన్ నంబర్ మొదలైన వివరాలు నమోదు చేసి, పాస్వర్డ్ క్రియేట్ చేసుకోవాలి.

ఘనం. నిమజ్జనం


నిమజ్జన కోలాహలం


ప్రణామాలు గజాననా


సెల్ఫీ గణేశా..

జై గణేశా... జై జై గణేశా... గణపతి బప్పా మోరియా'... నినాదాలతో బీచ్‌రోడ్డు మార్మోగింది. వివిధ కళా రూపాల కోలాహలం మధ్య నగరంలోని పలుప్రాంతాల్లో కొలువుదీరిన వినాయక ప్రతిమలను భక్తి శ్రద్ధలతో నిమజ్జనానికి తరలించారు. పెదజాలారి పేట, కోస్టల్ బ్యాటరీ వద్ద నిమజ్జనానికి పోలీసులు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో.. ఆ పరిసర ప్రాంతాల్లో పండగ వాతావరణం నెలకొంది. సముద్రంలోకి వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేయడంతో.. విగ్రహాలను ఈతగాళ్లను అప్పగించారు. వారు నిమజ్జనం చేశారు. పెద్ద విగ్రహాలను క్రేన్ల ద్వారా తరలించారు.


వెళ్లిరా.. వినాయక


విఘ్నేశా.. వీడ్కోలు







వినాయకా..సెలవిక







ఫొటోలు: సాక్షి ఫొటోగ్రాఫర్

జలపాతాల పరవళ్లు


జారుడుబల్ల వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న జలపాతం



స్నానాల రేవు వద్ద ఉరకలు వేస్తున్న జలపాతం

జోరు వానల్లో పారే సెలయేరులు ఆహ్లాదపరుస్తున్నాయి. పెద్ద బండరాళ్ల మీద నుంచి పాల నురుగలతో పరుగులు తీస్తున్న జలపాతాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. భారీ వర్షాల కారణంగా మూడు రోజుల నుంచి ధారమఠం ధారమల్లేశ్వరస్వామి ఆలయం వద్ద జలపాతాలు జాలువారుతూ పర్యాటకులకు కనువిందు చేస్తున్నాయి. -గొలుగొండ(నర్సీపట్నం)


పెద్ద రాళ్ల వద్ద పరుగులు తీస్తున్న జలపాతం

పర్యాటక సొబగులతో కొత్త రూపు సంతరించుకుంటున్న విశాఖలో నయాజోష్ మొదలు కానుంది. సెప్టెంబర్ నుంచి వచ్చే ఏడాది జనవరి నెలాఖరు వరకు అనేక ఈవెంట్స్‌కు క్యాలెండర్‌ను రూపొందించింది పర్యాటక శాఖ. దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షిస్తూనే.. స్థానిక కళాకారులకు ప్రాధాన్యమిచ్చేలా నగరంలో తొలిసారిగా ఈ ఫెస్టివల్స్ ప్రారంభం కానున్నాయి. – విశాఖసిటీ

- సెప్టెంబర్ నుంచి టూరిజం ఫెస్టివల్స్
- జాతీయ, అంతర్జాతీయ ఈవెంట్లు
- నగరానికి నయా జోష్



తెరచాపల విన్యాసాలతో యాచ్ పెంటగోనల్

రాండోయ్.. ఎంజాయ్ చేద్దాం

విశాఖ జిల్లాకు ప్రపంచస్థాయిలో గుర్తింపు వచ్చేలా 2017–18 సంవత్సరానికి ప్రత్యేక ఈవెంట్స్ క్యాలెండర్ రూపొందించారు. గతంలో నిర్వహించిన విశాఖ ఉత్సవ్‌లో స్థానిక కళాకారులకు సరైన అవకాశం ఇవ్వకపోవడంతో విమర్శలు వచ్చాయి. ఈ సారి ఆ పరిస్థితి తలెత్తకుండా స్థానిక కళాకారులను పూర్తిస్థాయిలో ప్రోత్సహించేలా ఉత్సవాలు నిర్వహించనున్నారు.

సెప్టెంబర్‌లో మ్యూజిక్ ఫెస్ట్



ఫ్రింజ్ ఫెస్టివల్ కళాకారులు

సెప్టెంబర్ చివరి వారంలో రూ.2కోట్లతో 'సాండ్ ఆన్‌ది క్లౌడ్స్ ఆఫ్ వైజాగ్' పేరుతో అంతర్జాతీయ స్థాయి మ్యూజికల్ ఫెస్టివల్ జరగనుంది. ఇందులో ప్రధానంగా లోకల్ మ్యుజీషియన్లకు ప్రాధాన్యమివ్వనున్నారు. దీనితో పాటు అక్టోబర్ 7,8 తేదీల్లో రూ.2కోట్లతో జాతీయ అంతర్జాతీయ స్థాయి కళాకారులతో ఫ్రింజ్ ఫెస్టివల్ నిర్వహించనున్నారు. వివిధ కళల్లో రాణిస్తున్న జిల్లాలోని ప్రతిభావంతులకు తమ టాలెంట్ నిరూపించుకునే వేదిక కానుంది ఈ ఫెస్ట్. డ్యాన్స్, సాహస విన్యాసాలు, ఫోక్, ఇంద్రజాలం తదితర కళాకారులకు ఫ్రింజ్ ఫెస్టివల్ ఆహ్వానం పలకనుంది.

తీరంలో తెరచాపల సౌందర్యం

సాగర తీరంలో నిర్వహించనున్న బీచ్ మారథాన్‌లో విదేశీయులు అత్యధికంగా పాల్గొనే అవకాశముందని పర్యాటక శాఖ భావిస్తోంది. అదే విధంగా రూ.3 కోట్ల వ్యయంతో డిసెంబర్ మొదటి వారంలో ఐదు రోజుల పాటు యాచ్ పెంటాగోనల్ నిర్వహించనున్నారు. తీరంలో తెరచాపల్లాంటి పడవలతో పోటీ నిర్వహిస్తారు. 5 రోజుల పాటు జరిగే ఈ సంబరాల్లో 25 నుంచి 30 యాచ్‌లు ఉంచాలని అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

సంప్రదాయ వంటల పోటీలు

పై పోటీలన్నీ కళ్లకు ఆనందం కలిగిస్తే, వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించే పోటీలు నోరూరించనున్నాయి. జనవరి 22 నుంచి 28 వరకూ వివిధ రాష్ట్రాల సంప్రదాయ వంటల పోటీలకు సంబంధించిన కుకింగ్ ఒలంపియాడ్ జరగనుంది. వారం రోజుల పాటు నిర్వహించే ఈ పోటీల్లో ముందు రోజు ఉత్తరాంధ్ర వంటల పోటీలు.. తర్వాత.. రాష్ట్రం నలుమూలల ఉన్న సంప్రదాయ వంటల పోటీలు జరగనున్నాయి. తర్వాత దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ప్రసిద్ధి చెందిన వంటకాలతో పాటు అంతర్జాతీయ డిషెస్ నోరూరించనున్నాయి.



శాండ్ మారథాన్.. హార్స్ రైడింగ్

జిల్లాకు దేశ విదేశీ పర్యాటకుల తాకిడి గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో అంతర్జాతీయ సందర్శకులను మరింత ఆకర్షించేందుకు నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. 2015–16లో 6.93 లక్షల మంది పర్యాటకులు రాగా.. 2016–17లో 9.09 లక్షల మంది విశాఖ పర్యాటక ప్రాంతాల్ని సందర్శించారు. ఇందులో 30 శాతం విదేశీ పర్యాటకులు కాగా.. 45 శాతం మంది వివిధ రాష్ట్రాలకు చెందిన వారున్నారు. వీరిని దృష్టిలో పెట్టుకొని విదేశీ తరహా ఈవెంట్స్ జరగనున్నాయి. రూ.2 కోట్లతో నవంబర్ 11,12 తేదీల్లో హార్స్ రైడింగ్, శాండ్ మారథాన్ నిర్వహిస్తున్నారు. దాదాపు 1000 గుర్రాలతో జరిగే హార్స్ రైడింగ్ ఈవెంట్ 4 రోజుల పాటు జరగనుంది.



బీచ్ ఒడ్డున శాండ్ మారథాన్ సాగేనిలా..





దూసుకెళ్లనున్న కార్లు

ఇన్నాళ్లూ టీవీల్లో చూసే కార్ రేసింగ్ నగరవాసులకు పరిచయం కానుంది. నవంబర్ చివరి వారంలో గానీ, డిసెంబర్ మొదటి వారంలో గానీ రూ.75 లక్షలతో 200 కార్లతో విశాఖ నుంచి అరకు వరకు టీఎస్‌డీ కార్స్ ర్యాలీ జరగనుంది. నిర్ణీత సమయంలో, నిర్ణీత వేగంతో జరిగే ఈ కార్స్ ర్యాలీ దుమ్ము రేపనుంది. విదేశీ తరహాలో జరిగే ఈ పోటీలు అరకు వరకు కొనసాగుతాయి. పబ్లిక్ రోడ్, ఆఫ్ రోడ్స్, ట్రాక్ రోడ్స్.. ఇలా పోటీల్లో కార్లు రయ్యిన దూసుకెళ్లనున్నాయి.

ఇక సందడే..సందడి

ఒక్కో నెల వినూత్న రీతిలో ఈవెంట్స్ నిర్వహించి పర్యాటకుల్ని మరింతగా ఆకట్టుకునేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వీటితో పాటు ఎప్పటిలాగానే విశాఖ ఉత్సవ్, అరకులో ఫ్లవర్ ఫెస్టివల్, వాటర్ ఫాల్ ఫెస్టివల్స్ నిర్వహించనున్నారు. వచ్చే నెల రోజుల నుంచి వచ్చే ఏడాది జనవరి నెలాఖరు వరకూ పండగ చేసుకునేందుకు విశాఖ నగరం ఆహ్వానం పలుకుతోంది.



సముద్ర మధ్యలో ఆయిల్ రిగ్



పరిశ్రమల నమూనా




అరెరె.. నావ ఒరిగిపోయిందే..





దేవుడా.. నడి సంద్రంలో అందరూ గల్లంతేనా..?

జీవ ‘వైవిధ్య’ శిల్పం

- కోరింగ అడవుల్లో ‘తూర్పు’ జీవనచిత్ర నమూనా
- ఏయూ అధ్యాపకుడి కళాసృష్టి







ఉప్పు మడులలో కార్మికుల జీవనం

మత్స్యపరిశ్రమ, ఆక్వాకల్చర్, ఆయిల్‌రిగ్, ఫెర్టిలైజర్, ఉప్పుమడులు, టూరిజం, పోర్ట్-షిప్పింగ్ .. కాకినాడకు అనుబంధంగా ఉండే ఏడు రంగాలివి. అక్కడి ప్రజల జీవనశైలిని ప్రతిబింబిస్తూ శిల్పాలుగా మలచారు ఏయూ అధ్యాపకుడు జి.వి.రమణమూర్తి. విశాఖలో తీర్చిదిద్దిన ఈ చిత్రాలు కోరింగలో కొలువుదీరనున్నాయి. కాకినాడ సమీపంలోని కోరింగ మడ అడవుల్లో నెలకొల్పిన జీవ వైవిధ్యకేంద్రంలో వీటిని ఏర్పాటు చేయనున్నారు. తొలి దశలో ఇప్పటికే కోరింగ అటవీ ప్రాంతాన్ని అక్కడ సృష్టించారు. ఇప్పుడు వీటితో పాటు మడ అడవులు, సముద్ర ప్రాంతాన్ని ప్రతిబింబిస్తూ త్రిజ్యామితీయ నమూనాను ప్రత్యేకంగా తీర్చిదిద్దారు.

\- ఏయూక్యాంపస్(విశాఖ తూర్పు)




సముద్ర తీరంలో వేటకు సిద్ధమైన మత్స్యకారులు


కాకినాడ ఓడరేవు నమూనా


కోరింగ మడ అడవుల ప్రాంతం త్రిజ్యామితీయ నమూనా చిత్రం

ప్రాంతీయ ప్రాధాన్యత ఆధారంగా...



కాకినాడ నగరానికి ఆనుకుని ఉన్న పరిశ్రమలు, మత్స్య పరిశ్రమ, ఆయిల్ రిఫైనరీ తదితర అంశాలు ప్రతిబింబించేలా ప్రాంతీయ ప్రాధాన్యత ఆధారంగా వీటిని రూపొందించాం. ఫైబర్, ఫోమ్‌బోర్డ్, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, మెటల్, ఏక్రలిక్ షీట్, స్టెయిన్‌లెస్ స్టీల్ తదితరాలతో సహజంగా తీర్చిదిద్దాం. మడ అడవుల్లో జీవ వైవిధ్య కేంద్రాలను సందర్శించే ప్రజలకు విజ్ఞానదాయకంగా ఉండేలా ఈ నమూనాలను తీర్చిదిద్దాం. గతంలో జరిగిన అంతర్జాతీయ జీవ వైవిధ్య సదస్సుకు మడ అడవుల నమూనాలను తీర్చిదిద్ది అందించాం. శిల్పకళపై ఉన్న ఆసక్తి, అటవీశాఖ అధికారులు చూపిన ప్రత్యేక శ్రద్ధతో ఇది సాధ్యమైంది. – జి.వి.రమణమూర్తి, శిల్పకారుడు


ఆక్వాకల్చర్ ప్రతిరూపం





అలపై యుద్ధం చేశారిలా..

ఉవ్వెత్తున ఎగసిపడే అలలతో పోటీ పడుతూ.. నావతో ఎదురీదుతూ సాగుతుంది మత్స్యకారుల జీవనం. జానెడు పొట్ట కోసం విశాల సముద్రంలో కెరటాలకు ఎదురెళ్లి వేట సాగిస్తారు. నీలిసంద్రంలో ఎగసే అలలు ఒక్కోసారి పడవలను బోల్తా కొట్టిస్తాయి. గంగపుత్రు జీవనపోరాటంలో ఇవి తరచూ జరిగే సంఘటనలే అయినా చూసేవారికి మాత్రం ఒళ్లు గగుర్పొడుస్తుంది. పెదజాలరిపేట సమీపతీరంలో బుధవారం ఇటువంటి ఘటనే జరిగింది. పడవ అమాంతం బోర్లా పడిపోవడంతో బీచ్‌కు వచ్చిన సందర్శకులు చూసి ఉలిక్కిపడ్డారు. వారంతా తిరిగి పడవపైకి చేరేవరకు ఉత్కంఠతో ఎదురుచూశారు. అందరూ క్షేమమేనని తెలిశాక ఊపిరి పీల్చుకున్నారు. - విశాఖసిటీ

ఫొటోలు : ఎండీ నవాజ్, సాక్షి ఫొటోగ్రాఫర్


హమ్మయ్య ఒక్కొక్కరూ కనిపిస్తున్నారు.. చేయి అందించు మిత్రమా


పడవను నిలబెడదాం.. పట్టర పట్టు హైలెస్సా..


గంగమ్మ దయ : నావ దక్కింది.. పాణాలు పదిలం..

విశాఖ చేరుకున్న కోస్ట్ గార్డ్ డీజీ

పాతపోస్టాఫీసు (విశాఖ దక్షిణ) : ఇండియన్ కోస్ట్‌గార్డ్ డైరెక్టర్ జనరల్ రాజేంద్రసింగ్ బుధవారం విశాఖపట్నం చేరుకున్నారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా ముందుగా అడిషినల్ డైరెక్టర్ జనరల్ కె.సి.పాండేతోపాటు ఇతర కోస్ట్ గార్డ్ అధికారులు, సివిలియన్స్‌తో నగరంలో నిర్వహించనున్న చర్చల్లో పాల్గొంటారు. అనంతరం కాకినాడలోని కోస్ట్‌గార్డ్ స్టేషన్, భువనేశ్వర్‌లోని కోస్ట్ గార్డ్ ఎయిర్ ఎన్‌క్లేవ్‌లను సందర్శించి అక్కడ కోస్ట్ గార్డ్ చేపట్టిన నిర్మాణ పనులను సమీక్షిస్తారు. కార్యక్రమంలో భాగంగా భువనేశ్వర్‌లో నూతనంగా నిర్మించిన ఎయిర్ క్రాఫ్ట్ హ్యాంగర్‌ను ప్రారంభిస్తారు.

నూకాంబిక ఆలయ హుండీ లెక్కింపు

అనకాపల్లి: ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లిలోని గవరపాలెం నూకాంబిక అమ్మవారి ఆలయంలో బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. జూన్ 21 నుంచి ఆగస్టు 30 (70రోజులు)వరకు నూకాంబిక అమ్మవారికి భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం రూ.23,72,726. అమ్మవారి కల్యాణ మండపంలో చేసిన హుండీ లెక్కింపులో భాగంగా నగదుతో పాటు 78 గ్రాముల బంగారం, ఒక కిలో 30 గ్రాముల వెండి, 28 కిలోల అమెరికన్ డాలర్లు, 210 సింగపూర్ డాలర్లు, 109 మలేషియా రియాట్స్, 5 దీనార్లు, 5వేల బ్యాంకా ఆఫ్ ఇండోనిషియా నగదు, అన్నదాన హుండీకి రూ.38,027 లభించింది. దేవాదాయ, ధర్మాదాయశాఖ ఉప కమిషనర్ ఎన్.వి.ఎస్.ఎన్.మూర్తి, తనిఖీదారులు వి.శ్రీనివాసరాజు, ఆలయ సహాక కమిషనర్ ఎన్.సుజాత పర్యవేక్షణలో హుండీ ఆదాయం లెక్కింపు జరిగింది. హుండీ ఆదాయం లెక్కింపునకు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బుద్ద నాగజగదీష్, కొణతాల వెంకటరావు, బి.ఎస్.ఎం. కె.జోగినాయుడు, మళ్ల సురేంద్ర, ఆడారి జగన్నాథరావు, కొణతాల నూకయ్యానాయుడు, పి.వెంకటరావు పాల్గొన్నారు.

వేగవంతంగా జియో ట్యాగింగ్

రావికమతం(చోడవరం): జిల్లాలో ప్రతి ఇల్లు జియో ట్యాగింగ్ చేస్తున్నామని 5 లక్షల గృహాలు లక్ష్యం కాగా ఇప్పటికే 2 లక్షల మేర ట్యాగింగ్ జరిగినట్టు జిల్లా పంచాయితీ అధికారి వి.కృష్ణకుమారి అన్నారు. జియో ట్యాగింగ్ పనుల పర్యవేక్షణకు గానూ ఆమె బుధవారం రావికమతం వచ్చారు. సిబ్బంది చేస్తున్న పనులను ,రికార్డులను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ జియో ట్యాగింగ్ వల్ల రానున్న రోజుల్లో పనులు సులభతరమవుతాయన్నారు. ఇళ్లకు సంబంధించిన వివరాలు నిక్షిప్తమవుతాయని చెప్పారు. జిల్లాలో జియో ట్యాగింగ్ నమోదులో సబ్బవరం మొదటి స్థానంలో ఉండగా రావికమతం మండలంలో జియో రెండో స్థానంలో ఉందన్నారు. రాష్ట్రంలో మన జిల్లాలో ఇది పైలట్ ప్రాజెక్టుగా అమలు జరుగుతుందని చెప్పారు. ఇంటి పన్నుల వసూలు లక్ష్యం రూ.40 కోట్లు కాగా ఇప్పటికి 92 శాతం వసూలు చేసినట్టు ఆమె చెప్పారు.

సముద్రంలో దొంగలు పడ్డారు..



కొత్తపట్నం వద్ద తవ్వకాలు జరపడంతో సముద్ర తీరంలో భారీగా ఏర్పడిన గోతులు

ఇసుక నుంచి తైలంబు తీయవచ్చో లేదో తెలీదు కానీ ఇసుక నుంచి లక్షలు.. కోట్లు పిండుకోవచ్చని ఆ అక్రమార్కులు నిరూపిస్తున్నారు. నదులు, వాగులు, వంకల్లో ఇసుకనే కాదు.. చివరకు తీరం వెంబడి అక్రమ తవ్వకాలు సాగిస్తూ సముద్రపు ఇసుకను దోచేస్తున్నారు. జిల్లాలో ఇసుక కొరతను ఆసరాగా చేసుకుని సముద్ర ఇసుక దొంగలు రెచ్చిపోతున్నారు.

- రెచ్చిపోతున్న ఇసుకాసురులు
- గోదారి ఇసుకతో సముద్ర ఇసుక కల్తీ
- ఎన్‌ఏవోబీలో నిర్మాణాలకు వినియోగం
- ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లోనూ వాడకం

సాక్షి, విశాఖపట్నం:

అత్యంత పొడవైన సముద్ర తీరం విశాఖ జిల్లా సొంతం. మనకు భీమునిపట్నం మొదలుకొని పాయకరావుపేట మండలం పెంటకోట వరకు 125 కిలోమీటర్ల తీరం ఉంది. ఆ తీరమే ఇసుకాసురులకు వరంగా మారింది. తీరం వెంబడి భీమునిపట్నం, విశాఖ సిటీ, విశాఖ రూరల్, పరవాడ, నక్కపల్లి, ఎస్.రాయ వరం, అచ్యుతాపురం, రాంబిల్లి, పాయకరావుపేట మండలాల పరిధిలో వందకు పైగా గ్రామాలున్నాయి. ఓపక్క నదులు, వాగులు, వంకలు, గెడ్డల్లో ఇసుక అక్రమ తవ్వకాలు సాగిస్తూ వాటి దిశనే మార్చేస్తున్న ఈ అక్రమార్కులు ప్రస్తుతం సముద్రపు ఇసుకపై పడ్డారు. థర్డ్ ఆర్డర్ స్ట్రీమ్స్ ఉన్న విశాఖ జిల్లాలో ఉన్న ఏ ఒక్క రీచ్‌లోనూ పట్టుమని పది వేల క్యూబిక్ మీటర్ల ఇసుక కూడా లేని పరిస్థితి. అత్యధికంగా మంగబందలోనే లక్ష క్యూబిక్ మీటర్ల ఇసుక ఉందని అంచనా. జిల్లావ్యాప్తంగా గుర్తించిన ఇసుక రీచ్‌ల్లో మహా అయితే మూడు లక్షల క్యూబిక్ మీటర్లకు మించి ఇసుక లేని పరిస్థితి. దీంతో జిల్లా అవసరాలకు పొరుగు జిల్లాలైన శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాలపైనే ఆధారపడాల్సిఉంది. జీవీఎంసీ పరిధిలోని నియోజకవర్గాలతోపాటు చోడవరం, మాడుగుల, అనకాపల్లి నియోజకవర్గాలన్నీ శ్రీకాకుళం రీచ్‌లపైనే ఆధారపడుతున్నాయి. ఏజెన్సీలో లభించే ఇసుక పూర్తిగా ఆ ప్రాంత అవసరాలకే వినియోగిస్తున్నారు. తాండవతోపాటు రావులపాలెం, రాజమండ్రి ప్రాంతాల నుంచి వచ్చే ఇసుక మిగిలిన నియోజకవర్గాల అవసరాలను తీరుస్తోంది. ప్రస్తుతం వర్షాల నేపథ్యంలో జిల్లా పరిధి లోని రీచుల్లో ఇసుక తవ్వకాలకు అవకాశం లేకుండా ఉంది. దీంతో పూర్తిగా పొరుగు జిల్లాల నుంచి వచ్చే ఇసుకపైనే ఆధారపడాల్సి వస్తుంది. గోదావరి ఇసుక కొరత కారణంగా ఇసుకాసురులు దొంగ దారులు ఎతుకుతున్నారు. గోదావరి ఇసుకలో సముద్రపు ఇసుకను కలిపేసి గుట్టుచప్పుడు కాకుండా అమ్మకాలు సాగిస్తున్నారు. ఇందుకోసం తీరం వెంబడి ఉన్న గ్రామాల్లో సముద్ర ఇసుక తవ్వకాలు యథేచ్ఛగా సాగిస్తున్నారు. రాత్రి పూట గుట్టుచప్పుడు కాకుండా వందలాది ట్రాక్టర్లలో తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. స్థానిక అధికార పార్టీ నేతల అండదండలతో సముద్ర ఇసుక దొంగలు రెచ్చిపోతున్నారు. పరవాడ మండలం ముత్యాలంపాలెం, రాంబిల్లి మండలం కొత్తపట్నం, వాడనరసాపురం, అచ్యుతాపురం మండలం పంతండి, వాడపాలెం, పూడిమడక, ఎస్.రాయవరం మండలం బంగారయ్యపాలెం, రేవు పోలవరం, నక్కపల్లి మండలం చందనాడ, రాజీపేట, బంగారయ్యపేట, పాయకరావుపేట మండలం రాజయ్యపేట, గజపతినగరం, పాల్మన్‌పేట, పెంటకోట గ్రామాలున్నాయి. దాదాపు ఈ తీర గ్రామాల్లో యథేచ్ఛగా సముద్రపు ఇసుక తవ్వకాలు సాగుతున్నా ఎక్కువగా రాంబిల్లి, అచ్యుతాపురం, నక్కపల్లి మండలాల్లోనే ఎక్కువగా జరుగుతోంది. ఉదాహరణకు రాంబిల్లి మండలం కొత్తపట్నం, వాడనరసాపురం గ్రామాలను ఆనుకొని తీరంలో పెద్ద ఎత్తున సముద్ర ఇసుక తవ్వకాలు సాగిస్తున్నారు. ప్రతి రోజు రాత్రి 10 గంటల నుంచి ఉదయం ఎనిమిది గంటల వరకు ట్రాక్టర్లలో వందలాది ట్రిప్‌లు వేస్తున్నారు. ఇక్కడ తవ్వే ఇసుకను రాంబిల్లి మండలంలో ఏర్పాటు చేస్తున్న ప్రత్యామ్నాయ నావికా స్థావరం (ఎన్‌ఏవోబీ)లో జరుగుతున్న నిర్మాణాలకు తరలిస్తున్నారు. సబ్ కాంట్రాక్టర్‌కు గుట్టుచప్పుడు కాకుండా విక్రయిస్తుండడంతో సముద్రపు ఇసుకను ఫిల్లింగ్‌తోపాటు చిన్న చిన్న నిర్మాణాలకు సైతం వినియోగిస్తున్నారని తెలుస్తోంది. ఈ రెండు గ్రామాల్లోనే కాదు.. తీరం వెంబడి ఉన్న గ్రామాల్లో తవ్వే సముద్రపు ఇసుకను రాజమండ్రి వైపు నుంచి వచ్చే గోదావరి ఇసుకలో కలిపేసి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు.. ఇతర ప్రైవేటు నిర్మాణాల కోసం అమ్మకాలు సాగిస్తున్నారు. రాజమండ్రి వైపు నుంచి వచ్చే ఇసుక ట్రాక్టర్ రూ.3500 నుంచి రూ.4 వేల వరకు పలుకుతుంటే.. ఈ సముద్రపు ఇసుక మాత్రం రూ.2 వేలకే దొరుకుతుంది. దీంతో కాంట్రాక్టర్లు సైతం ఈ ఇసుకనే ఎక్కువగా వినియోగిస్తున్నట్టుగా ఆరోపణలు విన్పిస్తున్నాయి. కొత్తపట్నం గ్రామంలో అయితే స్థానిక బీజేపీ నాయకుడొకరు అక్రమంగా తరలి పోయే ట్రాక్టర్ల నుంచి ట్రాక్టర్‌కు రూ.100 చొప్పున వసూలు చేస్తున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సముద్ర ఇసుక తవ్వకాలపై మైనింగ్ శాఖ ఏడీని వివరణ కోరగా.. తమకు ఎలాంటి ఫిర్యాదులు రాలేదని.. తక్షణమే క్షేత్ర స్థాయి పరిశీలన జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

తీరంలో ఇష్టానుసారం తవ్వకాలు



మా గ్రామాన్ని ఆనుకొని ఉన్న సముద్ర తీరంలో యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు సాగిస్తున్నారు. ఈ ఇసుకను ఎన్‌ఏవోబీలో జరిగే నిర్మాణ పనులతోపాటు ఇతర ప్రభుత్వ కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు. గోదావరి ఇసుకలో కలిపేయడం వలన సామాన్యులు సైతం ఈ ఇసుకను కొనుగోలు చేస్తూ తమ నిర్మాణాలను వినియోగిస్తున్నారు. వీటికి అడ్డుకట్ట వేయకపోతే ఈ ఇసుకతో నిర్మించే నిర్మాణాలు అనతికాలంలోనే దెబ్బతినే ప్రమాదం ఉంది.

– ఎరిపల్లి రమణ, కొత్తపట్నం గ్రామస్తుడు

విశాఖ అభివృద్ధిలో భాగస్వాములుకండి

- బొహ్రా ముస్లింలకు మత గురువు సైఫుద్దీన్ పిలుపు
- ముగిసిన ఐదు రోజుల నగర పర్యటన



ర్యాలీలో అభివాదం చేస్తున్న సైఫుద్దీన్

సాగర్‌నగర్ (విశాఖతూర్పు): భారతదేశ ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్న స్మార్ట్‌సిటీ గ్రేటర్ విశాఖనగర అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ప్రపంచ బొహ్రా తెగ ఆధ్యాత్మిక మత గురువు, శాంతి దూత డాక్టర్ సయుద్నా ముఫద్దల్ సైఫుద్దీన్ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యటనలో భాగంగా ఐదు రోజుల పాటు నగరంలో వివిధ ప్రాంతాలను సందర్శించి గురువారం తిరిగి పయణమయ్యారు. ఈ సందర్భంగా ఆయన ముగింపు సందేశాన్ని ఇచ్చారు. ప్రపంచ నగరాలలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖలో బొహ్రా మతస్తులు వాణిజ్య, వ్యాపార రంగాల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. దేశంలో క్లీన్ సిటీల్లో విశాఖ గుర్తింపు పొందడం హర్షణీయమన్నారు. పర్యటన చివరి రోజు ఎండాడ ముబారక్ కాలనీలో ఆధ్యాత్మిక ర్యాలీ ఘనంగా జరిగింది. గుర్రాలు, జట్కాబండ్లతో లయబద్ధంగా బ్యాండ్ వాయిస్తూ కాలనీలో సంబరాలు నిర్వహించారు. వేలాది మంది భక్తులు ఆయన ప్రయాణించే వాహనానికి ఇరువైపులా బారులు తీరి నమస్కరిస్తూ విశాఖ వచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. దేశం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో బొహ్రా మతస్తులు కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమంలో ఎస్.కె.ముస్తఫా జోహార్, ఎం.అబ్జీల్ మద్రాస్‌వాలా, ఎం.జాఫర్ మసాలియా, అఖిల్ రాజా తదితరులు పాల్గొన్నారు.

కోలాహలంగా ముబారక్ కాలనీ

గత ఐదు రోజులుగా ఎండాడ ముబారక్ కాలనీలో భక్తుల సందడితో కోలాహలం నెలకొంది. ప్రపంచ మతగురువు సైపుద్దీన్ కాలనీలోనే విడిది చేయడంతో దేశ నలుమూలల నుంచి విచ్చేసిన బొహ్రా మతస్తులు, ముస్లిం మహిళలు, పురుషులతో కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం కనిపించింది. ప్రపంచంలోనే అతిపెద్ద బొహ్రా మసీదు ఇక్కడే నిర్మించడంతో పరిసరాలన్నీ తెల్లటి వస్త్రాలు ధరించిన భక్తులతో ఆకర్షణీయంగా మారాయి. ఈ ఆలయంలోకి సాధారణ ప్రజలకు ప్రవేశం లేదు. ఎవరూ వచ్చినా బయటి నుంచి తిలకించి వెళ్లాల్సిందే. కేవలం అన్ని అర్హతలు కలిగిన బొహ్రా మతస్తులకు మాత్రమే ప్రవేశం కల్పించారు.

23 మంది చిన్నారుల తరలింపునకు యత్నం

- విశాఖ స్టేషన్లో అడ్డుకున్న పోలీసులు
- స్వస్థలం పశ్చిమబెంగాల్ బాలల సంరక్షణ కేంద్రానికి అప్పగింత



రైల్వేస్టేషన్‌లో అదుపులోకి తీసుకున్న చిన్నారులు

పెదవాల్తేరు (విశాఖ తూర్పు): రైల్వేస్టేషన్‌లో 23 మంది చిన్నారులు ఒకేసారి ప్రయాణం చేస్తుండడంతో అనుమానం వచ్చి రైల్వే పోలీసులు ఆరా తీశారు. వారంతా పశ్చిమబెంగాల్‌కు చెందిన వారిగా గుర్తించి స్వస్థలానికి పంపించారు. మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. 23 మంది చిన్నారులు ఒకేసారి ప్రయాణం చేయడానికి ఈనెల 25న విశాఖ రైల్వే స్టేషన్ ఒకటో నంబర్ ప్లాట్‌ఫాంపై వేచి ఉన్నారు. దీంతో అనుమానం వచ్చి రైల్వేపోలీసులు ఆ చిన్నారులను తీసుకువెళ్తున్న నూర్ మహ్మత్ అనే వ్యక్తిని ఆరా తీశారు. వీరిని ఇక్కడి గాజువాక మదర్సా స్కూల్‌లో చేర్పించామని, అక్కడ పిల్లలకు నచ్చకపోవడంతో రాజమండ్రి మదర్సాకు తీసుకువెళ్తున్నామని సమాధానం ఇచ్చారు. టిక్కెట్లు మాత్రం కాకినాడ వరకు ఉన్నాయి. పిల్లలను అడిగితే కోల్‌కతా వెళ్తున్నామని చెప్పారు. దీంతో అనుమానం వచ్చిన పోలీసులు ఆ పిల్లలను తరలించడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం 23 మంది చిన్నారులను మహిళా శిశుసంక్షేమశాఖ పీడీ చిన్మయిదేవి ద్వారా బాల సంరక్షణ సమితికి అప్పగించారు. వారంతా పశ్చిమబెంగాల్ రాష్ట్రం ఉత్తర్ దినాజీపూర్ ప్రాంతానికి చెందినవారిగా గుర్తించారు. అక్కడే పిల్లల తల్లిదండ్రులు ఉన్నట్టుగా సమాచారం అందింది. దీంతో ఆ 23 మంది చిన్నారులను ప్రత్యేకంగా అయిదుగురు పోలీసుల సహాయంతో బుధవారం దినాజ్‌పూర్ బాలల సంరక్షణ సమితికి అప్పగించామని విశాఖ జిల్లా బాలల సంరక్షణ అధికారి సత్య నారాయణ తెలిపారు.

ముస్లింలకు దుల్హాన్ టోపీ!




ముస్లిం జంట వివాహ వేడుక

పెళ్లికి సిద్ధమైన ముస్లిం పెళ్లికూతురు

రకరకాల పథకాలు ప్రారంభించడం.. ఆర్భాటంగా ప్రచారం చేసుకోవడం.. తరువాత వాటిని అటకెక్కించడం చంద్రబాబు సర్కారుకు వెన్నతో పెట్టిన విద్య. అలాంటి జాబితాలోకే పేద ముస్లింల యువతుల కోసం ప్రవేశపట్టిన 'దుల్హాన్' పథకం చేరుతుంది.

- పేద ముస్లిం యువతులకు దుల్హాన్ పథకం
- ఆడపిల్ల పెళ్లికి రూ. 50 వేలు ఇస్తామంటూ ఆర్భాటం
- రెండేళ్లలో సాయం అందింది నలుగురికే!
- జిల్లాలో వందలాది ముస్లిం కుటుంబాల ఎదురుచూపు
- మైనార్టీ సంక్షేమం మరచిన టీడీపీ సర్కారు

విశాఖ కల్చరల్: పేద ముస్లిం ఆడపిల్లలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, వారి వివాహాలకు ఆర్థిక సాయం చేస్తామని టీడీపీ ప్రభుత్వం గొప్పలు చెప్పింది. ఆ మేరకు 'దుల్హాన్' (పెళ్లి కూతురు) పేరుతో పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు 2015లో ఆర్భాటంగా ప్రకటించి జీవో కూడా ఇచ్చింది. పేద ముస్లిం యువతులకు పెళ్లి సమయంలో రూ. 50 వేల ఆర్థిక సాయం అందిస్తామని పేర్కొంది. అయితే ఆ పథకానికి కావలసిన నిధులు కేటాయించకపోవడంతో ముందుకు కదలలేదు.

వాస్తవానికి ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం దుకాన్–మకాన్, రోష్ని లాంటి పథకాలు గత ప్రభుత్వాల హయాంలోనే అమలయ్యేవి. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ పథకాలేవీ అమలు చేయకుండా 'రోష్ని' స్థానంలో కొత్తగా 'దుల్హాన్' పథకాన్ని తీసుకువచ్చింది.

ఉద్దేశం ఇదీ..

ఈ పథకం కింద దారిద్ర్యరేఖకు దిగువగా ఉన్న ముస్లిం యువతుల పెళ్లికి ప్రభుత్వం రూ.50 వేల ఆర్థిక సాయం పెళ్లి కుమార్తె బ్యాంకు ఖాతాలో జమచేస్తుంది. ఇందుకు మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ఇప్పటివరకు జిల్లాలో 500 మంది వరకు నిరుపేద ముస్లిం నూతన జంటలు దరఖాస్తు చేసుకున్నట్టు అధికారులు చెబుతున్నారు. పథకం ఆశయం మంచిదే అయినా నిధులు నామమాత్రంగా మంజూరు చేసి చేతులు దులుపుకోవడంతో ఈ దరఖాస్తులకు మోక్షం లభించలేదు. ఎందరో నిరుపేద ముస్లింలు ఆర్థికసాయం కోసం ఎదురు చూస్తున్నారు.

పథకం అమలు నలుగురికే పరిమితం

నగరంలోనే కాకుండా జిల్లా గ్రామీణ ప్రాంతంలో దారిద్రరేఖకు దిగువగా ఉన్న ముస్లింల జనాభా సుమారు నాలుగు లక్షల వరకు ఉన్నారు. ఏటా దాదాపు రెండువేల మంది నిరుపేద యువతులకు వివాహాలు జరుగుతున్నాయి. ఈ ఏడాదే ఇప్పటికి సుమారు వెయ్యి మందికి జరిగాయి. ఇప్పటివరకు జిల్లాలో ఈ పథకం కింద ఆర్థిక సహాయం అందజేసింది మాత్రం నలుగురికే. మైనార్టీల సంక్షేమం కోసం అనేక పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్న ప్రభుత్వం ఆచరణలో మాత్రం ఇందుకు పూర్తి విరుద్ధంగా వ్యవహరిస్తోందన్న విమర్శలు ఆయా వర్గాల నుంచి వస్తున్నాయి.

అవగాహన కల్పంచడంలో ప్రభుత్వం విఫలం

దుల్హాన్ పథకంపై ప్రచారం చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. పథకం గురించి తెలియజేయడమే కాకుండా దరఖాస్తు చేసుకునే విధానంపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కాని పథకం గురించి చాలా మందికి తెలియదు. తెలిసినా కార్యాలయానికి వెళ్లే లబ్ధిదారులకు సరైన సమాచారం అందించే సిబ్బంది లేరు. దీనికి సంబంధించిన అధికారి కొద్ది రోజుల నుంచి సెలవులో ఉండటంతో అసలు ఈ విభాగం పనిచేస్తోందో లేదో తెలియడం లేదని లబ్ధిదారులు చెబుతున్నారు. ఇలాంటి పథకం ఉన్నట్లు కూడా ఇప్పటివరకు తమకు తెలియదని రఫీ అనే మైనార్టీ నాయకుడు చెప్పారు.

ప్రచారం అవసరం



నిరుపేద ముస్లిం యువతులకు ఎంతో మేలు చేసే దుల్హాన్ పథకంపై విస్తృత ప్రచారం చేపట్టాలి. ముస్లిం కాలనీల్లోకి వెళ్లి గ్రామసభలు, వార్డు స్థాయి సభలు ఏర్పాటు చేయాలి. పోస్టర్లు, ప్రచార మాధ్యమాలు ద్వారా తెలియజెప్పాలి.

– రహీమున్నాషా బేగం,
ఏపీ కో కన్వీనర్, బేటీ బచావో, బేటీ పడావో

బడ్జెట్ పెంచాలి



నిరుపేదల ముస్లిం యువతుల పెళ్లిళ్ల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన దుల్హాన్ పథకం ఆశయం మంచిదే. కాని నామమాత్రపు నిధులు మంజూరు చేయడం బాధాకరం. ఈ పథకానికి బడ్జెట్ పెంచాలి. అర్హులైన ప్రతి పేద ముస్లిం కుటుంబానికి ప్రభుత్వం చేయూతనివ్వాలి.

– అబ్దుల్ రఖీబ్, పీపుల్స్ సంస్థ కార్యదర్శి

ఆర్థిక ఇబ్బందులతో సతమతం

వివాహం చేసుకుని 5 నెలలు కావస్తోంది. తాపీ పని చేసుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నాను. దుల్హాన్ పథకం కింద ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సాయానికి దరఖాస్తు చేసుకున్నాం. నిధులు వచ్చిన వెంటనే ఇస్తామని అధికారులు చెబుతున్నారు. ఇంతవరకు మంజూరు కాలేదు.

– ఖాదర్, మసీదు కాలనీ, విశాఖపట్నం

రక్తదానంలో విద్యార్థులు ముందుండాలి

రేపు ఏయూలో మెగా రక్తదాన శిబిరం

ఏయూక్యాంపస్ (విశాఖతూర్పు): ఆంధ్ర విశ్వవిద్యాలయంలో శుక్రవారం నిర్వహిస్తున్న మెగా రక్తదాన శిబిరంలో ఏయూ, అనుబంధ కళాశాలల విద్యార్థులు పాల్గొనాలని ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎన్.ఎ.డి పాల్ కోరారు. బుధవారం ఉదయం ఏయూ క్యాంపస్‌లో ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో కలసి రక్తదానంపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా వర్సిటీలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించి, యువతను రక్తదాతలుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. నగరంలో రక్తం కొరతను తీర్చే దిశగా వర్సిటీ విద్యార్థులు, నగర పౌరులు కృషిచేయాలని సూచించారు.

ఏయూ కట్టమంచి రామలిగారెడ్డి స్నాతకోత్సవ మందిరంలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి రక్తదాన శిబిరం జరుగుతుందన్నారు. అత్యధికంగా విద్యార్థులు రక్తదానం చేసిన కళాశాలకు ట్రోఫీని బహూకరిస్తామన్నారు. వర్సిటీ అనుబంధ కళాశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనే విధంగా కళాశాలల ప్రిన్సిపాల్స్, ఎన్ఎస్ఎస్ అధికారులు సహకారం అందించాలని కోరారు.

రీయింబర్స్‌మెంట్ సొమ్ము యాజమాన్యాల ఖాతాలోకి!



ప్రభుత్వం మంజూరు చేసిన ఫీజు రీయింబర్స్‌మెంట్ కాపీలను చూపుతున్న విద్యార్థులు

డాబాగార్డెన్స్ (విశాఖ దక్షిణం): బీసీ, ఎస్సీ, ఎస్టీ ఇంటర్మీడియట్ విద్యార్థుల ఫీజురీయింబర్స్‌మెంట్ సొమ్ము కార్పొరేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాల అకౌంట్లలోకి వెళ్తోందని జన జాగరణ సమితి అధ్యక్షుడు కె.వాసు ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అక్రమాలపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక్కో ఎంపీసీ విద్యార్థికి రూ.3,700, బైపీసీ విద్యార్థికి రూ.4,710 ఫీజు రీయింబర్స్‌మెంట్ వస్తే ఆ సొమ్ము తిరిగి విద్యార్థులకు చెల్లించకుండా అక్రమాలకు పాల్పడతున్నారని పేర్కొన్నారు. అన్ని రకాల ఫీజులు పూర్తిగా చెల్లించినా ఫీజురీయింబర్స్‌మెంట్ సొమ్ము యాజమాన్యం అకౌంట్‌లోకి వెళ్లడం దారుణమన్నారు. 90 శాతం మంది కార్పొరేట్ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఫీజురీయింబర్స్‌మెంట్‌పై సరైన అవగాహన లేకపోవడం వల్ల యాజమాన్యాలు అక్రమాలకు పాల్పడతున్నాయని, గత నాలుగేళ్లుగా సుమారు 20 వేల మంది విద్యార్థుల ఫీజురీయింబర్స్‌మెంట్ సొమ్మును ఆయా యాజమాన్యాలు దోచుకుతింటున్నాయని చెప్పారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఈ విషయంపై ఆయా శాఖల డీడీలకు పలుమార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. అధికారులు స్పందించి ఫీజు రీయింబర్స్‌మెంట్ అక్రమాలపై విచారణ జరిపించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడి నిజాయితీ



బాధితునికి పర్సు అందిస్తున్న హెచ్ఎం (కుడి)

మునగపాక (యలమంచిలి): జిల్లా కాని జిల్లాకు చెందిన వ్యక్తి తన జేబులో ఉన్న పర్సును పోగొట్టుకోగా.. అందులో రూ.కోటి చెక్కు సహా రూ.లక్షా 50వేల మేర నగదు ఉండగా, బాధితునికి తిరిగి అందించి శభాష్ అనిపించుకున్నారు మునగపాక మండలం అరబుపాలెం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దివాకర్. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన డి.నాగిరెడ్డి స్థానికంగా ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నారు. వినాయక చవితి(25న)కి ఊరెళ్లడానికని ఈ నెల 24న అనకాపల్లి నాలుగు రోడ్ల జంక్షన్ మీదుగా రైల్వేస్టేషన్‌కు చేరుకునేందుకు బైకుపై వెళ్తుండగా అతని జేబులో ఉన్న పర్సు పడిపోయింది. ఓ యువకుడు దానిని తీసుకొని పట్టుకుపోతుండగా దూరం నుంచి గమనించిన హెచ్ఎం దివాకర్ పరుగున వెళ్లి అతడిని పట్టుకొని పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే తప్పయిపోయింది.. నన్ను వదిలేయండంటూ ఆ యువకుడు పర్సు ఇచ్చేసి వెళ్లిపోయాడు. పర్సును పరిశీలించగా అందులో రూ. కోటి విలువైన చెక్కు, రూ.2వేలు, రూ.500 కొత్తనోట్లు కలిపి మొత్తం రూ.లక్షా 50వేల నగదుతోపాటు, 6 ఏటీఎం కార్డులు, మూడు లైసెన్స్‌లు ఉండడాన్ని గుర్తించి ఇంటికి చేరుకున్నాడు. పర్సులో ఉన్న నంబర్ ఆధారంగా దివాకర్ వెంటనే చేయడంతో నాగిరెడ్డి అదేరోజు రాత్రి హెచ్ఎం ఇంటి వచ్చి పర్సు తీసుకున్నారు.

పర్యాటకులను ఆకర్షించేలా తీరం అభివృద్ధి

అధికారులకు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదేశం



సాగరతీరంలో పర్యటిస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు): పర్యాటకపరంగా సాగరతీరానికి ఎంతో ప్రాముఖ్యత ఉంటుందని, కావునా యారాడ నుంచి భీమిలి వరకు ఉన్న తీర ప్రాంతంలో పర్యాటకులను ఆకర్షించేలా అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. పర్యాటక, జీవీఎంసీ, రెవెన్యూ అధికారులతో కలిసి బుధవారం క్షేత్ర స్థాయిలో పర్యటించారు. తొలుత రామకృష్ణా బీచ్‌లో ఏర్పాటుచేయబోయే వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ స్పోర్ట్స్‌పై పర్యాటక శాఖ అధికారులతో చర్చించారు. రామకృష్ణ, యారాడ, రుషికొండ బీచ్‌లలో 50 నుంచి 100 మీటర్ల పరిధి వరకు తీర ప్రాంతాన్ని సురక్షిత ఈత ప్రాంతంగా గుర్తించి తగు ఏర్పాట్లు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. దేశంలో ఎక్కడాలేని విధంగా విశాఖతీర ప్రాంతంలో విభిన్న వాతావరణం ఉంటుందని, పర్యాటకులకు మరిన్ని వసతులు కల్పిస్తే పర్యాటక రంగానికి మంచి ఊపు రావడమే కాక యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. యారాడ బీచ్ ప్రకృతి ప్రసాదించిన అద్భుతమైన ప్రాంతమని.. నగరానికి చేరువలో ఉన్నా, దూరంగా ఉన్నట్లు అనిపించి భిన్న వాతావరణం కలిగి ఉన్న ప్రాంతమని చెప్పారు. యారాడ ప్రాంతాన్ని పర్యాటకపరంగా అభివృద్ధి చేసి పర్యాటకులకు స్వర్గధామంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. చుట్టూ పచ్చని కొండల మధ్య ఉన్న ఈ ప్రాంతంలో పర్యాటకులకు సౌకర్యాలలేమి కొట్టొచ్చినట్టు కనిపిస్తోందన్నారు. ఈ ప్రాంతంలో తొట్లకొండలో లాగా కుటీరాలు, టాయిలెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. వాటిని ఏర్పాటుచేయటానికి అవసరమైన ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు కలెక్టర్‌కు చూపించారు. ఈ పర్యటనలో పర్యాటక శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీరాములు నాయుడు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న స్వచ్ఛ గణపతులు

మధురవాడ:

జీవీఎంసీ 4,5 వార్డుల్లోని వివిధ ప్రాంతాల్లో కొలువు దీరిన మండపాలు, మట్టి వినాయకలు ప్రతిమలు విశేషంగా ఆకట్టు కుంటున్నాయి. ఈ దఫా మట్టి వినాయక బొమ్మలు ఏర్పాటు చేసి పర్యావరణంపై తమకు ఉన్న ఆసక్తిని పలువురు చాటుకున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల కంటే మట్టి విగ్ర హాలు ధర ఎక్కువైనా కొనుగోలు చేసి ప్రతిష్టించారు.

తరలిన సుఖీభవ వినాయకుడు

తగరపువలస: జీవీఎంసీ భీమిలి జోన్ ఐదోవార్డు సుఖీభవ లే-అవుట్‌లో ఏర్పాటు చేసిన భారీ గణనాధుని విగ్రహాన్ని బుధవారం భీమిలితీరంలో నిమజ్జనానికి తరలించారు. అంతకు ముందు నిర్వాహకులు భారీ అన్న దానం చేశారు. ఇందులో చిల్లపేట, జీరుపేట, చిట్టివలసకు చెందిన భక్తులు పాల్గొన్నారు. 10వ వార్డు సత్యనారాయణపేటలో జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని పట్టణ టీడీపీ అధ్య క్షుడు కొప్పల రమేష్ ప్రారంభించారు.


పరదేశిపాలెంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పార్వతీ పుత్రుడు


పూజలు నిర్వహిస్తున్న మహిళలు


వాంబేకాలనీలో బస్సుఆకారంలో ఏర్పాటు చేసిన మండపం

బాధిత మత్స్యకారులను ఆదుకోవాలి

తగరపువలస: గోస్తనీనదిలో వలలు గల్లంత యిన మత్స్యకార కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని భీమిలి మండలం పెదనాగమ య్యపాలెం పంచాయతీకి చెందిన మత్స్యకారు లు కోరుతున్నారు. పాతపాలెం వద్ద గోస్తనీతీ రంలో ఉంచి తోట రాంబాబు, వాసుపల్లి కొండకు చెందిన రూ.60వేల విలువైన వలలు వరదనీటికి గల్లంతయ్యాయన్నారు. గురు వారం పంచాయతీలో మన గ్రామం- మన విశాఖ, పల్లె నిద్ర కార్యక్రమాల్లో తమ సమ స్యను అధికారులు పట్టించుకోవాలని బాధితు లు కోరుతున్నారు.

అవగాహనతోనే రసాయనాల వినియోగం

తగరపువలస:

రైతులు రసాయనాల వాడకంపై అవగాహన కలిగి ఉండాలని ఆస్ట్రేలియాకు చెందిన సీఈఈసీ ఇంటర్నేషనల్ లిమిటెడ్ డైరెక్టర్ డాక్టర్ డి.ఎం.ఆర్.శేఖర్ అన్నారు. సంగివ లస అనిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం కెమికల్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన అతిథి ఉపన్యాసంలో ఆయన 'ఇండియన్ ఫెర్టిలైజర్స్ సినారియో- ప్రోమో టెక్నాలజీ'పై విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. వ్యవసాయంలో ఫాస్పేట్, పాస్పరస్ వినియోగం గురించి వివరించారు. కెమికల్ విద్యార్థులు క్షేత్రస్థాయికి వెళ్లి రసాయనాల వాడకం మోతాదును నమోదు చేసి ఫలితాలు తెలుసుకోవాలన్నారు. సంప్రదాయ రైతులు రసాయనాల వాడకంలో తీసు కుంటున్న చర్యలు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య ఎస్.సుబ్బారావు పాల్గొన్నారు.



ఉపన్యాసం చేస్తున్న డాక్టర్ శేఖర్

దీపకాంతుల్లో గణపతి


దీపాలతో రూపొందించిన వినాయకుడు

ఆనందపురం : మండలంలోని గొట్టిపల్లిలో దీపాలతో వినాయకుడు ఆకారాన్ని రూపొందించారు. స్థానిక ఎగువ పేట బీసీకాలనీలో ఉత్సవ కమిటీ సభ్యులు 516 ప్రమిదలలో దీపాలను వెలిగించి గణపతి ఆకారం లో పేర్చారు. దీప కాంతుల్లో వినాయకుడు అందరినీ ఆకట్టుకున్నాడు.

నిర్దిష్ట లక్ష్యంతోనే విజయం



మాట్లాడుతున్న స్వరూప్

ఆనందపురం : విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని నిర్దే శించుకొని వాటి సాధనకు కృషి చేయాలని ఎక్సెల్ గ్లోబెల్ సొల్యూషన్స్ (అమెరికా) బహుళ జాతీ సంస్థ హెచ్‌ఆర్ మేనేజరు స్వరూప్ కిషన్ సూచించారు. శొంఠ్యాంలో ఉన్న ఎన్ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాల లో బుధవారం ఉపాధి కల్పన విభాగం ఆధ్వర్యంలో సక్సెస్‌ఫుల్ ఇంజినీ రింగ్ కెరీర్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్వరూప్ కిషన్ మాట్లాడుతూ ముందస్తు ప్రణాళికలతోనే లక్ష్యాలను సాధించగలరన్నారు. సాంకేతిక రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిన క్లౌడ్ కంప్యూటింగ్, బిగ్ డేటా ఎనాల సిస్, బిజినెస్ ఇంటలిజెన్స్, రీ సోర్స్ ప్లానింగ్, ఉపాధికి అవసరమైన విధానాలను వివరించారు. ప్రిన్సిపాల్ బి.వి.ఆర్.రవికుమార్, కార్యదర్శి ఎన్.ప్రసాదరాజు, ఉపాధి కల్పనాధికారి చందు జగన్ పాల్గొన్నారు.

అంధుల వసతి గృహానికి బియ్యం అందజేత


బియ్యం అందజేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

పద్మనాభం: మండలంలోని కోరాడ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు మారికవలస అంధుల వసతిగృహ విద్యార్థులకు బుధవారం 150 కిలోల బియ్యం అందజేశారు. వైఎస్సార్ సీపీ మండల యువజన విభాగం అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, ఉత్సవ కమిటీ సభ్యులు శివ, గణేష్, పాపునాయుడు పాల్గొన్నారు.

అణుపితామహుడు రూథర్‌ఫర్డ్


రూథర్‌ఫర్డ్‌కు నివాళులర్పిస్తున్న విద్యార్థులు

తగరపువలస: అణువుల్లో శక్తితో కూడిన కేంద్రకం ఉంటుందని, బీటా వికిరణాలను ఆవిష్కరించిన వ్యక్తి రూథర్‌ఫర్డ్ అని జీవీఎంసీ బంగ్లామెట్ట ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు ఆర్. అప్పలరాజు తెలిపారు. బుధ వారం పాఠశాలలో రూథర్‌ఫర్డ్ జయంతి సంద ర్భంగా ఆయన గురించి వివరించారు. న్యూజిలాండ్‌కు చెందిన ఈయన నైట్రోజన్‌ను ఆక్సిజన్‌గా మార్చవచ్చని తెలిపిన పరిశోధనకు గాను 1908లో నోబెల్ ప్రైజ్ అందుకున్నార న్నారు. అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత లక్ష్యంతో వెళ్లాలని సూచించారు.

పలు చోట్ల అన్న ప్రసాదం వితరణ


పోలీస్ శిక్షణ కేంద్రంలో అన్నదానం


అన్నప్రసాదం పంపిణీ చేస్తున్న నాయకులు

మధురవాడ: గణపతి నవరాత్రి ఉత్సవాలు పురస్కరించు కుని బుధవారం జీవీఎంసీ 4,5 వార్డుల్లోని మిథిలాపురి వుడా కాలనీ, మధురవాడ ఆదిత్యనగర్, మారికవలస రాజీవ్ గృహకల్ప తదితర ప్రాంతాల్లో నిర్వహించిన అన్నదాన కార్య క్రమాల్లో సుమారు 15 వేల మంది వరకు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆదిత్యనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వ హించిన కార్యక్రమంలో పోతిన సాంబశివరావు, సంఘం అధ్యక్షుడు ఎల్ఎస్ నాయుడు, ఉపాధ్యక్షుడు నాగోతి సూర్య ప్రకాశరావు బైపిల్లి బాబూరావు, రాజు, ఆనంద్ పాల్గొన్నారు. మిథిలాపురి వుడాకాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో త్రిమూర్తులు రాజు, ఎంవీరమణమూర్తి అన్నదాన కార్యక్ర మాన్ని ప్రారంభించారు.మారికవలస జేఎన్ఎన్‌యూఆర్ఎం రాజీవ్‌గృహకల్ప కాలనీలో 35,36 బ్లాకుల వద్ద నిర్వ హించినకార్యక్రమంలోనానాజీ, వంశీ, చిన్నంనాయుడు, సురేష్, రుషికేష్‌రావు, సంతోష్ పాల్గొన్నారు.

పీఎంపాలెం: బక్కన్నపాలెం పోలీస్ శిక్షణ కేంద్రంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని 16 వ బెటాలియన్ కమాండెంట్ ఎం. చక్రధరరావు ప్రారం భించారు. పోలీసు కుటుంబాలు, ఉత్సాహంగా పాల్గొ న్నారు. సాయంత్రం నిమజ్జనోత్సవంలో సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ ఏసీ అమృతరావు, డి. దామోదరరావు, స్థానిక నాయకులు రమణ,తదితరులు పాల్గొన్నారు.

వరినాట్లు దగ్గరగా వేసుకోవాలి


వేపపిండి అందజేస్తున్న ఏవో శివకోమలి

ఆనందపురం : వరినాట్లు ఆలస్యంగా వేస్తున్న దృష్ట్యా దగ్గరగా వేసు కోవాలని వ్యవసాయా ధికారి బి.శివకోమలి రైతు లకు సూచించారు. కుసు లువాడ రైతులకు పురు గుల నివారణకు వేపపిండి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివకోమలి మాట్లాడుతూ వరినాట్లు వేసేటప్పుడు చదరపు మీటరుకు 66 కుదుళ్ల ఉండేలా చూసుకోవాలన్నారు. ఒక్కొక్క కుదురులో 5 నుంచి 6 మొనలు ఉండాలన్నారు.నారుతీయడానికి ఇబ్బందులు ఎదరురైతే 2 కిలోల జిప్సం వేసి 24 గంటలు తీసుకుంటే సులభంగా వస్తుందన్నారు.

ఎస్‌డీపీ నిధులు గోవిందా!




- 2017-18 ఆర్థిక సంవత్సరానికి కేంద్రం 'నో'
- మూడేళ్లలో మంజూరైన నిధులన్నీ పక్కదారి
- యూసీలు సమర్పించని వివిధ శాఖలు

విభజన హామీల్లో భాగంగా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ (ఎస్‌డీపీ) కింద రాష్ట్రంలో వెనుక బడిన జిల్లాలకు ఇస్తున్న రూ.50 కోట్ల నిధులకు కేంద్రం మంగళం పాడేలా ఉంది. నిధులు పక్కదారి పట్టడమే అందుకు కారణం. విశాఖ జిల్లాకు 2014 నుంచి ఏటా రూ.50 కోట్ల చొప్పన విడుదల చేస్తున్నారు. ఇప్పటి వరకు కేటాయించిన నిధులు ఖర్చు చేయడంలో నిర్లక్ష్యం, నిబంధనలకు విరుద్ధంగా శిక్షణ కార్యక్రమాలు, పీహెచ్‌సీల్లో స్కానింగ్ యంత్రాలు, మరమ్మతుల పేరిట ఖర్చు చేయడం తదితర కారణాల వల్ల ఈ ఏడాది ఇంత వరకు నిధులు విడుదల కాలేదు.



ఎస్‌డీపీ పథకంలో అచ్యుతాపురం నుంచి మార్టూరుకు వేసిన రోడ్డు



సాక్షి, విశాఖపట్నం : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం దాదాపు సగం పూర్తి కావచ్చినా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ కింద కేంద్రం మంజూరు చేయాల్సిన నిధులు ఇంతవరకు రాలేదు. గత ఆర్నెల్లుగా కేంద్రం రాష్ట్రానికి మంజూరు చేయాల్సిన వివిధ అభివృద్ధి నిధుల్లో కోత పెడుతూనే ఉంది. ఉపాధి కూలీలకు వేతనాల్లో కోత పెట్టిన కేంద్రం తాజాగా ఎస్‌డీపీ నిధుల్లో కూడా కోత పెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. విభజన హామీల్లో భాగంగా ఏడాదికి రూ.50 కోట్ల చొప్పున గడిచిన మూడేళ్లుగా రూ.150 కోట్లు విడుదలయ్యాయి. క్రమం తప్పకుండా మంజూరవుతుండడంతో ఈ ఏడాది కూడా నిధులు విడుదల కాకుండానే పనుల పంపకాలు కానిచ్చేశారు. కానీ ఆగస్టు నెల పూర్తికావచ్చినా ఆ నిధులు ఇంకా రాలేదు. 2014-15 నుంచి 2017-18 వరకు రూ.194.13 కోట్ల అంచనాలతో 3,368 పనులకు పరిపాలనా ఆమోదం ఇచ్చారు. ఇంకా నిధులు మంజూరు కానీ 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పరిపాలనామోదం ఇచ్చిన పనులతో కలిపి ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలకు రూ.133.74 కోట్లు విడుదల చేయగా రూ.122.27 కోట్లు ఖర్చు చేయగలిగారు. కానీ ఇప్పటివరకు రూ.76.14 కోట్ల విలువైన 2377 పనులను మాత్రమే పూర్తి చేయగలిగారు. నిధులు విడుదల కాకుండానే 2017-18 సంవత్సరానికి సంబంధించి మంజూరు చేసిన పనులకు సంబంధించి రూ.10.16 కోట్లు ఖర్చు చేసేశారు. గడిచిన మూడేళ్లలో మంజూరైన ఎస్‌డీపీ నిధులు ఎక్కువగా నిబంధనలకు విరుద్ధంగా పక్కదారి పట్టినట్టుగా తెలుస్తోంది. నూరు శాతం ఉపాధి హామీ మెటీరియల్ కాంపోనెంట్ నిధులను ఖర్చు చేయాలన్న అత్యుత్సాహంతో 2015-16 సంవత్సరానికి పెద్ద ఎత్తున సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారు. గడువులోగా వీటి నిర్మాణం పూర్తి చేయలేకపోవడంతో సుమారు రూ.17 కోట్ల వరకు బిల్లులు చెల్లించలేని పరిస్థితి నెలకొనడంతో ఆ నిధులను ఎస్‌డీపీ నుంచి మళ్లించాలని జిల్లా యంత్రాంగం నిర్ణయించి ఆ మేరకు సర్దుబాటు చేసింది. మరోవైపు పీహెచ్‌సీలు, అర్బన్ హెల్త్ సెంటర్లలో పెద్ద ఎత్తున స్కానింగ్ యంత్రాల కొనుగోలుకు వెచ్చించారు. ఇక పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో ఎక్కువగా ఈ నిధులను రహదారి మరమ్మతులు, మధ్యలో నిలిచిపోయిన రహదారులను పూర్తి చేసేందుకు వినియోగించారు. హైస్కూళ్లలో రన్నింగ్ ట్రాక్స్ నిర్మాణానికి ఖర్చు చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలో ఓహెచ్ఆర్ ట్యాంకుల మరమ్మతుల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేశారు. ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో ఏజెన్సీ గ్రామాల్లో గ్రావిటీ పథకం కింద నీటిని మళ్లించేందుకు హైడ్రాలిక్ పంప్‌ల పేరిట ఖర్చు చేశారు. స్కిల్ డెవల్‌మెంట్ పేరుతో యువతకు, కాఫీ ప్లాంటేషన్ పేరుతో రైతులకు శిక్షణ తరగతులకు కోసం ఈ నిధులను ఖర్చు చేశారు. ఇలా నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు చేయడమే కాకుండా ఇందుకు సంబంధించిన యూసీలు సమర్పించడంలో ఆయా శాఖలు తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. ఈ ఏడాది నిధుల విడుదల జాప్యానికి ఇదే కారణంగా కన్పిస్తోంది.

నిజమే.. నిధులు విడుదల కాలేదు

2014-15 నుంచి 2016-17 వరకు రూ.50 కోట్ల చొప్పున రూ.150 కోట్లు విడుదలయ్యాయి. కానీ 2017-18 సంవత్సరానికి సంబంధించి ఇప్పటి వరకు నిధులు విడుదల కాలేదు. అయినప్పటికీ పనులు ప్రతిపాదించి పరిపాలనా ఆమోదం ఇచ్చాం. నిధుల విడుదల కోసం ప్రభుత్వం కేంద్రంతో సంప్రదింపులు జరుపుతోంది.

– రామశాస్త్రి, సీపీవో

సూపర్ బజార్ సంగతి చూస్తా!

- తప్పు జరిగితే ఉపేక్షించేది లేదు
- జాయింట్ కలెక్టర్ సృజన



సూపర్‌బజార్ (ఫైల్)

సాక్షి ఎఫెక్ట్..

జగదాంబ (విశాఖ దక్షిణ) : సూపర్ బజార్‌లో అవకతవకలపై సూపర్ బజార్ చైర్మన్, జాయింట్ కలెక్టర్ సృజన ప్రత్యేక దృష్టి సారించారు. సూపర్ బజార్ టెండర్లు, లావాదేవీల్లో జరుగుతున్న అవకతవకలపై బుధవారం 'సాక్షి'లో ప్రచురితమైన 'ఎండీ ఇష్టారాజ్యం' కథనంపై ఆమె స్పందించారు. పుస్తకాల కొనుగోళ్ల విషయంలో జరుగుతున్న గోల్‌మాల్ సహా ఇతర అంశాలను పూర్తిగా తెలుసుకుంటానని ఆమె స్పష్టం చేశారు. గతంలో వివాదాలకు నిలయంగా మారిన సూపర్ బజార్‌ను ప్రక్షాళన చేసిన తర్వాత సజావుగా ఉందని భావించానన్నారు. అయితే.. ఈ స్థాయిలో అవకతవకలు జరుగుతున్నట్టు తన దృష్టికి రాలేదనీ..ఇకపై ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తానన్నారు. తప్పు జరిగిందని తెలిస్తే..ఎంతటి వారైనా ఉపేక్షించబోనని స్పష్టం చేశారు. సామాన్యుడికి అందుబాటులో ఉండేందుకే సూపర్ బజార్లు ఏర్పాటయ్యాయని, అయితే మార్కెట్ ధరలతో సమానంగా, అధికంగా అమ్మకాలు చేస్తే ఇక ఈ తరహా బజార్లు నిర్వహించి లాభమేంటన్నారు. సూపర్ బజార్లపై ఇకపై ప్రత్యేక దృష్టి సారించి వ్యవస్థను గాడిన పడేలా చేస్తానని చైర్మన్, జేసీ సృజన 'సాక్షి'తో బుధవారం చెప్పారు.

ఉక్కు నగరంలో తడి, పొడి చెత్త సేకరణకు సన్నాహాలు

- సెక్టార్-2లో పైలెట్ ప్రాజెక్ట్
- రేపు సీఎండీ అధికారికంగా ప్రారంభం

స్టీల్ సిటీ సమాచారం

ఉక్కునగరం (గాజువాక) :



స్టీల్‌ప్లాంట్ ముఖచిత్రం

స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్‌లో సెప్టెంబర్ 2 నుంచి తడి, పొడి చెత్త సేకరణ కార్యక్రమం ప్రారంభించనున్నారు. కేంద్రం విడుదల చేసిన 'సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్-2016' ఉత్తర్వులను అమలు చేయనున్నారు. ఈ మేరకు ప్రతి పౌరుడు విధిగా తడి, పొడి చెత్తను వేరు చేయడం, స్థానిక సంస్థలు ప్రతి ఇంటి వద్ద నుంచి అలా వేరు చేసిన చెత్తను సేకరించాలన్నది నిబంధన.

ఈ మేరకు స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం ఉక్కు నగరంలో అమలు చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగా టౌన్ అడ్మిన్ విభాగానికి చెందిన పబ్లిక్ హెల్త్ సెక్షన్ ఆధ్వర్యంలో తొలుత సెక్టార్-2లో పైలెట్ ప్రాజెక్ట్‌ను అమలు చేయనున్నారు. సెప్టెంబర్ 1న సెక్టార్-2లో స్టీల్‌ప్లాంట్ సీఎండీ పి. మధుసూదన్ చెత్త సేకరణ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించనున్నారు. ఇప్పటికే ఈ అంశంపై ఉక్కు నగర వాసులకు అవగాహన కల్పించేందుకు కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు.

- ఈ ప్రాజెక్టుల్లో భాగంగా చెత్త కుండీల్లో చెత్త వేయరాదు.
- పబ్లిక్ హెల్త్ సిబ్బంది ఇకపై వాటి నుంచి చెత్త సేకరించరు.
- క్వార్టర్లలో ఉంటున్న నివాసులు పొడి, తడి చెత్తను వేర్వేరుగా భద్రపర్చాలి.
- రోజూ (ఆదివారం, సెలవు దినాలు సహా) ప్రతీ ఇంటికీ వాహనం వచ్చినపుడు వాటిని ఆ సిబ్బందికి అందజేయాలి.
- ఉదయం 9నుంచి మధ్యాహ్నం 3గంటల మధ్యలో వాహనాలు చెత్తను సేకరించనున్నాయి. ప్రజలు సహకరించాలని కోరుతున్నారు.

పతకాల కోసం 'కుస్తీ' పట్టారు

- గోపాలపట్నంలో జిల్లా స్థాయి కుస్తీ పోటీలు
- ఓవరాల్ చాంప్‌గా తోటగరువు జెడ్పీ హైస్కూల్ టీం
- వేచలం జెడ్పీకి ద్వితీయం
- గొల్లలపాలెం జెడ్పీకి తృతీయం



తోటగరువు టీముకు ట్రోఫీ అందజేస్తున్న వాణిజ్యపన్నుల శాఖ జేసీ శివశంకరరావు

గోపాలపట్నం (విశాఖ పశ్చిమ) : గోపాలపట్నం జెడ్పీ బాలుర హైస్కూల్ ఆవరణలో బుధవారం జిల్లా స్థాయి కుస్తీ (రెజ్లింగ్) పోటీలు ఉత్కంఠగా సాగాయి. విద్యార్థుల కుస్తీలతో హోరాహోరీగా జరిగాయి. పోటీలను ఎమ్మెల్యే గణబాబు ప్రారంభించారు. జిల్లాలోని ప్రభుత్వ, జెడ్పీ హైస్కూళ్ల నుంచి అండర్-14, అండర్-17 విభాగాల విద్యార్థులు 220మంది హాజరయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ నిర్విరామంగా జరిగిన ఈ పోటీల్లో ఓవరాల్ చాంపియన్‌గా ఆరిలోవలోని తోటగరువు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు నిలిచారు. అనకాపల్లి వేచలం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు ద్వితీయ, కె.కోటపాడు మండలం గొల్లలపాలెం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు తృతీయ స్థానాల్ని దక్కించుకున్నారు. విజేతలకు వాణిజ్యపన్నుల శాఖ సంయుక్త కమిషనర్, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు తమ్మిరెడ్డి శివశంకరరావు ట్రోఫీలు అందజేశారు.

త్వరలో రెజ్లింగ్ పోటీలు : గణబాబు

త్వరలో జాతీయ రెజ్లింగ్ పోటీలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే గణబాబు హామీ ఇచ్చారు. కుస్తీ జాతీయ క్రీడ అని, దీనికి ప్రాచుర్యం పెరుగుతుండడం శుభపరిణామమన్నారు. శివశంకరరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో క్రీడలకు సమయం కేటాయించాలని, దీనివల్ల శారీరక మానసిక బలంతో నాయకత్వ లక్షణాలు వస్తాయన్నారు. జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, చీఫ్ కోచ్ పాండ్రంగి రుక్మాకర్‌రావు, స్కూల్ గేమ్స్ అసోసియేషన్ కార్యదర్శి సతీష్, ఒలింపిక్ అసోసియేషన్ నేత సూర్యనారాయణ, హెచ్‌ఎం రజనీదేవి, పీఈటీ సత్యకళ తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలకు రాష్ట్ర స్థాయి దూరం..

ఇక్కడ రాణించిన విజేతలు విజయవాడలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించాలన్న నిబంధన ఉంది. అయితే దీన్ని కేవలం బాలురకు మాత్రమే కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చినట్టు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నాయకులు స్పష్టం చేశారు. దీంతో ఇక్కడ పోటీలకు ప్రోత్సహించిన జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, చీఫ్ కోచ్ పాండ్రంగి రుక్మాకర్‌రావు అభ్యంతరం వెలిబుచ్చారు. తమ అసోసియేషన్ ద్వారా గతంలో ఎన్నో పోటీలు నిర్వహించామని, ఇలాంటి నిబంధనలెపుడూ లేవని గుర్తు చేశారు. రెజ్లింగ్‌లో అండర్-14, అండర్-17 విభాగాల్లో బాలురకు మాత్రమే అని ప్రకటించడాన్ని ఖండించారు. రూల్సు తమ పరిధిలో లేనపుడు ఏం చేయాలని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నేతలు బదులిచ్చారు. దీనిపై కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, మంత్రి గంటా శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. క్రీడల్లో బాలికల రాణింపుపై నీళ్లుచల్లడం సరికాదన్నారు.



హోరాహోరీగా కుస్తీ పోటీ.. చిత్రంలో ఎమ్మెల్యే గణబాబు తదితరులు

పరిస్థితి.. గంభీరం

- రిజర్వాయర్‌లో కానరాని కనీస నీటి నిల్వలు
- ప్రారంభం కాని తాగునీటి పంపింగ్
- పంట పొలాలకు పారని నీరు
- అధికారుల్లో ఆందోళన



గంభీరం రిజర్వాయర్

ఆనందపురం(భీమిలి):

నగర ప్రజల దాహార్తిని తీర్చే మండలంలోని గంభీరం రిజర్వాయర్ పరిస్థితి దయనీయంగా ఉంది. పంట పొలాలకు సాగునీరు, నగర ప్రజలకు తాగునీరు అందించే ఈ బహుళ ప్రయోజనకారి కనీస నీటినిల్వలు లేక వెలవెలబోతోంది. రెండు రోజులుగా కురిసిన వర్షాల వల్ల కూడా పరిస్థితిలో ఏ మార్పు లేకపోయింది.

ఏటా వర్షాకాలం ప్రారంభంలోనే నిండిపోయే ఈ రిజర్వాయర్ నిండుకుండలా తొణికిసలాడుతూ ఉండేది. దీంతో తాగునీటి సరఫరాకు అధికారులు పంపింగ్ ప్రారంభించేవారు. కానీ రెండు నెలలు దాటిపోతున్నా నీటి నిల్వలు లేని కారణంగా అధికారులు పంపింగ్ ప్రారంభించ లేకపోయారు. రిజర్వాయర్ గరిష్ట నీటి నిల్వ సామర్థ్యం 26 అడుగులు కాగా ప్రస్తుతం ఫిల్టర్ పాయింట్‌ల వద్ద నాలుగు అడుగులు కూడా నీరు లేని పరిస్థితి నెలకొంది. ఇక్కడ నుంచి నగరానికి సుమారు 6 నెలలు పాటు, నగరంలోని వివిధ ప్రాంతాలకు రోజూ రెండు ఎంజీడీల నీటిని సరఫరా చేయవలసి ఉంది. కానీ రిజర్వాయర్‌లోకి నీరు చేరకపోవడంతో పంపింగ్ విషయమై అధికా రులు చేతులెత్తేశారు. ఇప్పటికే రెండు నెలలు గడిచిపోయింది. దీంతో ఎన్నడూ లేని విపత్కర పరిస్థితి నెలకొనడంతో అధికార వర్గాల్లో ఆందోళన మొదలైంది.

తవ్వకాలతో పెనుముప్పు

పూడికతీత పేరుతో రిజర్వాయర్ గర్భం లో కుడివైపు అంచున ఆనుకొని 20 అడుగుల లోతులో సుమారు 4 ఎకరాలలో ఇసుక, మట్టి, గ్రావెల్‌ను తరలించారు. దీంతో రిజర్వాయర్‌లోకి వస్తున్న కొద్దిపాటి వరద నీరు ఆ అగాధంలోకి వెళ్లిపోతోంది. దీంతో ఫిల్టర్ పాయింట్ వద్ద అడుగు నీరు కూడా చేరడం లేదు. ప్రస్తుతం కొద్దిపాటి నీటి నిల్వలు ఉన్నా పంపింగ్‌కు పనికిరావడం లేదు.

పొలాలకు అందని నీరు

రిజర్వాయర్ నీటి నిల్వ సామర్థ్యం 0.15 టీఎంసీలు. అధికారుల అంచనా ప్రకారం 640 ఎకరాల ఆయకట్టుకు నీరందాలి. కానీ భూములు చాలావరకు అమ్ముడు పోవడంతో ప్రస్తుతం 200 ఎకరాలే మిగిలాయి. ఆ ఆయకట్టుకు కూడా నీరు అందని దుస్థితి. ఇప్పటికైనా అధికార యంత్రాంగం రిజర్వాయర్‌లో నీటి నిల్వలు పెంపునకు చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తులో మరిన్ని చిక్కులు వచ్చి నీటి సరఫరా ఉనికికే ప్రమాదం వాటిల్లనుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఈ పరిస్థితి ఎప్పుడూ లేదు

రిజర్వాయర్‌లో నీటి నిల్వల పరిస్థితి ఈ ఏడాది ఉన్నంత ఘోరంగా ఎప్పుడూ లేదు. ప్రస్తుతం గోస్తనీ పైపులైన్ ద్వారా నీటి సరఫరా చేయడం వల్ల ఇబ్బందులు తలెత్తడం లేదు గానీ అవేమైనా మొరాయిస్తే కష్టమే. ఇలాగే కొనసాగితే రెండు మూడు నెలల్లో పరిస్థితి మరింత తీవ్రమౌతుంది. భూగర్భ నిల్వలపై ఈ ప్రభావం ఎక్కువ. బోరుల్లో నీరు పడదు. చాలా ఇబ్బందులు ఎదురవుతాయి.

– మణికుమార్, వాటర్ వర్క్స్ ఏఈ



రిజర్వాయర్‌లో నీటి నిల్వల సూచిక

మారిన నీటి ప్రవాహ దిశ

కణమాం కొండల నుంచి వరద నీరు గుడిలోవ చానల్ గుండా ప్రవహించి గంభీరం రిజర్వాయర్ క్యాచ్‌మెంట్ ఏరియాకు చేరుతుంది. గతంలో కొండల్లో చిన్నపాటి వర్షం కురిసినా వరద నీరు నేరుగా రిజర్వాయర్‌లోకి చేరేది. కాగా భూములు కొనుగోలు చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు గెడ్డలను ఇష్టానుసారంగా పూడ్చివేయడంతో వరద నీటి ప్రవాహదశ మారిపోయిందని అంటున్నారు. దీంతో అపసవ్య దశలో ప్రవాహం ఉండడంతో రిజర్వాయర్‌లోకి నీరు ప్రవహించడం లేదు.



గ్రావెల్ తరలించిన గోతిలో చేరిన వరద నీరు

ఆత్మీయతతోనే రోగులకు సాంత్వన



ఫ్రెషర్స్‌డే వేడుకలు ప్రారంభిస్తున్న బాజ్జీ తదితరులు

వైద్య విద్యా సంచాలకుడు డాక్టర్ బాజ్జీ

పాతపోస్టాఫీసు : రోగులకు ఆత్మీయతతో, మర్యాద పూర్వకంగా సేవలు అందించడం వైద్యుడి ప్రధాన లక్ష్యమని వైద్య విద్యా సంచాలకుడు డాక్టర్ కె.బాజ్జీ అన్నారు. ఆంధ్ర వైద్య కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన 95వ ఫ్రెషర్స్ డే వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రతి విద్యార్థి మంచి వైద్యుడిగా ఎదగాలని సూచించారు. వ్యాధిగ్రస్తులు సహనం కోల్పోయి మాట్లాడినా.. వైద్య వృత్తిలో ఉన్నవారు వారితో శాంతంగా మాట్లాడాలని సూచించారు. వైద్య విద్యార్థులకు రోగులే ఉపాధ్యాయులని, పుస్తకాలు మార్గదర్శకాలు మాత్రమేనని చెప్పారు. కష్టపడి పనిచేసి ఉత్తమ వైద్యులుగా రాణించాలన్నారు. వైద్య కళాశాల, కేజీహెచ్ వేరువేరు కాదని, రెండు ఒక్కటేనన్నారు. నిరంతర వైద్య విద్య ఎంతో అవసరమన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వైద్య రంగంలో ఎన్నో మార్పులు వస్తుంటాయని, వాటిని వైద్య విద్యార్థులు సదా గుర్తించాలని సూచించారు. వైద్య వృత్తిలోకి ప్రవేశించిన విద్యార్థులంతా తమ కలలను నెరవేర్చుకోడానికి నిరంతరం కష్టపడాలన్నారు. ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.సుధాకర్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.అర్జున విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూ ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీకృష్ణ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ టి.పద్మావతి, డాక్టర్ జయరాజ్, డాక్టర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ డి.దేవిమాధవి తదితరులు పాల్గొన్నారు.

దొర్లిపడ్డ బండరాయి



సింహగిరి ఘాట్ రోడ్డుపై బండరాయి

సింహాచలం(పెందుర్తి): సింహగిరి ఘాట్‌రోడ్డులో బుధవారం తెలవారుజామున ఓ బండరాయు దొర్లిపడింది. రెండు రోజులుగా వర్షాలు కురడంతో.. ఘాట్‌రోడ్డును ఆనుకుని ఉన్న కొండనుంచి బండరాయి దొర్లుకుంటూ తెల్లవారుజామున పడింది. ఆ సమయంలో రాకపోకలు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

ప్రైవేట్, కార్పొరేట్ పరిశ్రమల్లో

రిజర్వేషన్లు కల్పించాలి



శిక్షణ తరగతుల్లో ప్రసంగిస్తున్న సత్యనారాయణమూర్తి, పాల్గొన్న ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ప్రతినిధులు

ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ శిక్షణ తరగతుల్లో 'నాని'

అల్లిపురం (విశాఖ తూర్పు) : ప్రైవేట్, కార్పొరేట్ పరిశ్రమల్లో కూడా రిజర్వేషన్లు కల్పించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి (నాని) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ సంయుక్తగా అల్లిపురం సీపీఐ కార్యాలయంలో మంగళవారం నుంచి ఉత్తరాంధ్ర జిల్లాల విద్య, వైద్య, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రెండోరోజు బుధవారం 'ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు–ఆవశ్యకత' అనే అంశంపై ఆయన ప్రశంగించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం రిజర్వేషన్ల పద్ధతిని కొనసాగించాలన్నారు.

కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.లోవరాజు, ఏఐవైఎఫ్ కార్యదర్శి చంద్రశేఖర్, ఏఐఎస్ఎఫ్ ఇన్‌చార్జి రాజుబాబు, ఫణీంద్రకుమార్, యుగంధర్, నాగేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్య కోర్సుల్లో మార్పులు అవసరం

ప్రపంచ ఆరోగ్య సంస్థ నిపుణుడు డా. రాజగోపాల్



మాట్లాడుతున్న రాజగోపాల్

సాగర్‌నగర్ (విశాఖ తూర్పు) : వైద్య విద్యా కోర్సుల్లో నూతన అంశాలను చేర్చి సిలబస్ మార్పు చేయాల్సిన అవసరం ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిపుణుడు, సెంటర్ ఫర్ పాలసీ అండ్ ట్రైనింగ్ ఇన్ యాక్సెస్ టూ పెయిన్ రిలీఫ్ సంస్థ డైరెక్టర్ డా. రాజగోపాల్ తెలిపారు. గీతం ఆస్పత్రి మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో వైద్య విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రస్తుత సిలబస్‌ను మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 1997లో రూపొందించారని, కానీ దానిని మార్పు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. దీర్ఘకాలిక, ప్రాణాంతక వ్యాధులతో మంచం పట్టిన రోగులకు మనోవ్యథ తీర్చి వారికి స్వావలంబన చేకూరే విధంగా పాశ్చాత్య దేశాల్లో పెయిన్ రిలీఫ్ క్లినిక్‌లు ఏర్పాటవుతున్నాయని, దీనివల్ల రోగులు తమ జీవితంపై ఆశ పెంచుకుంటారన్నారు. చికిత్స జరుగుతున్న సమయంలోనే వారి మానసిక, శారీరక బాధ అర్థం చేసుకుని సూచనలు చేయడం చికిత్సలో అంతర్భాగం కావాలన్నారు. కొన్ని వ్యాధులకు అల్లోపతి వైద్యం కుదరనప్పుడు యోగా, ఆక్యుపంక్చర్ ద్వారా స్వాంతన చేకూర్చవచ్చన్నారు. కార్యక్రమంలో గీతం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.పి.రావు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే సిబ్బందికి ప్రశంసాపత్రాలు



సిబ్బందికి సర్టిఫికెట్లు అందజేస్తున్న ఏడీఆర్ఎం అజయ్ అరోరా

'స్వచ్ఛత పక్వాడా'లో సేవలకు..

తాటిచెట్లపాలెం (విశాఖ ఉత్తర) : ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేర్ డివిజన్‌లో ఈ నెల 16నుంచి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛత పక్వాడా' కార్యక్రమం బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా సిబ్బందికి వివిధ పోటీలు నిర్వహించారు. స్వచ్ఛత పక్వాడాలో నిత్యం పాల్గొన్న సిబ్బందికి సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజినీర్ యస్.కె.పాత్రో ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏడీఆర్ఎం అజయ్ అరోరా మాట్లాడుతూ పరిశుభ్రత అనేది ఇక్కడ నిరంతరం కొనసాగే ప్రక్రియ అన్నారు. ప్రతి ఒక్కరూ దీనిని అవలంభించాలని కోరారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అందర్నీ అభినందించారు. సిబ్బంది, సూపర్‌వైజర్లకు సర్టిఫికెట్లు అందజేసినట్టు డివిజనల్ కో–ఆర్డినేటర్ జి.సునిల్‌కుమార్ తెలిపారు.

సాక్షి
విశాఖ సిటీ | గురువారం | ఆగస్టు | 31 | 2017

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

'మార్తాండ సూర్యాలయం' నిర్మాత ఎవరు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.





మాదిరి ప్రశ్నలు

1. 'కవిరాజ మార్గం'ను అమోఘవర్షుడు ఏ భాషలో రాశాడు?
   1) బెంగాలీ 2) సంస్కృతం
   3) కన్నడం 4) మరాఠి
2. 'దిల్వారా జైనాలయం' ఎక్కడ ఉంది?
   1) రాజస్థాన్ 2) గుజరాత్
   3) బెంగాల్ 4) కర్ణాటక
3. కాలచూరుల (హైహయులు) రాజధాని?
   1) కనోజ్ 2) త్రిపురి
   3) మౌంట్ అబూ 4) ఢిల్లీ
4. గహద్వాల చంద్రదేవుడు విధించిన ప్రత్యేక పన్ను ఏది?
   1) పురిటి సుంకం 2) గణాచారి సుంకం
   3) పాయ్యి సుంకం
   4) తురుష్క దండన సుంకం
5. కింది వాటిలో చాంద్‌బర్దాయ్ హిందీలో రాసిన గ్రంథం?
   1) పృథ్వీరాజ్ రాసో 2) రాజస్థాన్ కథావళి
   3) నైషధ చరిత్ర 4) శిశుపాల వధ
6. మధ్యప్రదేశ్‌లోని ఖజురహో దేవాలయాన్ని ఎవరు నిర్మించారు?
   1) సోలంకీలు 2) చౌహాన్‌లు
   3) చందేలులు 4) గహద్వాలులు
7. కింది వాటిలో సరైన జత ఏది?
   1) విక్రమశిల విశ్వవిద్యాలయం – ధర్మపాలుడు
   2) సోమనాథ దేవాలయం – ప్రభాస్ పఠాన్
   3) మిహిర భోజుడు – ప్రతీహార వంశం
   4) పైవన్నీ సరైనవే
8. మిహిరభోజుని ఆస్థానాన్ని సందర్శించిన అరబ్బు యాత్రికుడు ఎవరు?
   1) సులేమాన్ 2) అబ్దుల్ రజాక్
   3) ఫిరదౌసి 4) లేన్‌పూల్
9. జతపరచండి.

రాజవంశం	రాజధాని
i) చౌహాన్‌లు	a) అన్హిల్‌వాడ్
ii) పరమారులు	b) ఖజురహో
iii) సోలంకీలు	c) గౌర్
iv) చందేలులు	d) ధారానగరం
v) సేన	e) అజ్మీర్

   1) i-a, ii-b, iii-c, iv-d, v-e
   2) i-e, ii-d, iii-a, iv-b, v-c
   3) i-a, ii-d, iii-c, iv-b, v-e
   4) i-e, ii-d, iii-a, iv-b, v-c
10. పృథ్వీరాజ్ చౌహాన్ వివాహమాడిన గహద్వాల జయచంద్రుడి కుమార్తె ఎవరు?
    1) శీలమహాదేవి 2) సంయుక్త
    3) మాచల్దేవి 4) పద్మిని
11. మొదటి తరైన్ యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?
    1) క్రీ.శ. 1191 2) క్రీ.శ. 1192
    3) క్రీ.శ. 1193 4) క్రీ.శ. 1194
12. కింది వాటిలో సరికాని జత ఏది?
    1) కల్నల్ టాడ్ – రాజస్థాన్ కథావళి
    2) షానామా – ఫిరదౌసి
    3) జగన్నాథాలయం – భువనేశ్వర్
    4) హిందూ జాతీయ వీరుడు – పృథ్వీరాజ్ చౌహాన్
13. చందేవార్ యుద్ధ విజేత ఎవరు?
    1) గజనీ మహమ్మద్
    2) మహమ్మద్ ఘోరి
    3) పృథ్వీరాజ్ చౌహాన్ 4) జయచంద్రుడు
14. 'ముంజేశ్వర' చెరువు ఎక్కడ నిర్మించారు?
    1) ధారానగరం 2) ఢిల్లీ
    3) అజ్మీర్ 4) జోధ్‌పూర్
15. తమ శీల సంరక్షణకు రాజపుత్ర స్త్రీలు ఆత్మహత్య చేసుకోవడాన్ని ఏమంటారు?
    1) జనానా 2) జిజియా
    3) జౌహార్ 4) సల్లేఖన
16. 'సమరాంగణ సూత్రధార' గ్రంథాన్ని పరమార భోజుడు ఏ అంశాలపై రాశాడు?
    1) వాస్తు అంశాలు 2) రాజనీతి అంశాలు
    3) యోగా అంశాలు
    4) అలంకారశాస్త్ర అంశాలు
17. 'పంచరత్నాలు' అనే కవులను పోషించిన వారెవరు?
    1) మొదటి భీమరాజు 2) లక్ష్మణసేనుడు
    3) విజయసేనుడు 4) జయసింహుడు
18. కింది వాటిలో గాంగయ నరసింహదేవుడు నిర్మించిన నిర్మాణం ఏది?
    1) సూర్యాలయం (మెండ్గోరా)
    2) సూర్యాలయం (అల్మోరా)
    3) సూర్యాలయం (కోణార్క్)
    4) కైలాసనాథాలయం (ఎల్లోరా)
19. టిబెట్‌లో అతిశదీపాంకరుడు ప్రచారం చేసిన బౌద్ధమత శాఖ ఏది?
    1) మహాయానం 2) హీనయానం
    3) తాంత్రికయానం 4) వజ్రయానం
20. 'జ్ఞానమే మోక్షానికి మార్గం' అని ప్రబోధించిందెవరు?
    1) ఆదిశంకరాచార్యులు
    2) రామానుజాచార్యులు
    3) మధ్వాచార్యులు 4) వల్లభాచార్యులు
21. 'ప్రతీహారులు' అంటే..?
    1) శిల్పులు 2) వ్యాపారులు
    3) నావికులు 4) ద్వార పాలకులు
22. త్రైపాక్షిక పోరాటం రాష్ట్రకూట, పాల, ప్రతీహార రాజ్యాల మధ్య ఏ భూభాగం కోసం జరిగింది?
    1) రాయచూర్ 2) కనోజ్
    3) ఢిల్లీ 4) నవద్వీపం
23. కింది వాటిలో సరికాని జత ఏది?
    1) కందరీయ మహాదేవాలయం – ఖజురహో
    2) గిరిజాదేవి శక్తి పీఠం – కటక్
    3) ఉడిపి – కర్ణాటక
    4) విఠలాలయం – హంపీ
24. 'రాజతరంగిణి' గ్రంథం ఎవరికి సంబంధించింది?
    1) కశ్మీర్ రాజులు 2) సేన రాజులు
    3) సోలంకీలు 4) పరమారులు
25. 'భారత చరిత్ర పితామహుడు' ఎవరు?
    1) చాంద్‌బర్దాయ్ 2) జె.ఎన్. సర్కార్
    3) కల్హణుడు
    4) మామిడిపూడి వెంకటరంగయ్య
26. పృథ్వీరాజ్ చౌహాన్ (మూడో పృథ్వీరాజ్) రాణి సంయుక్తను ఏ విధమైన వివాహం చేసుకున్నాడు?
    1) స్వయంవర వివాహం
    2) రాక్షస వివాహం 3) బ్రహ్మ వివాహం
    4) ప్రజాపత్య వివాహం
27. మహమ్మద్ బిన్ ఖాసీం సైన్యాలను ఎదుర్కొన్న దాహిర్ రాజు భార్య పేరు?
    1) రాణీబాయి 2) పరిమళదేవి
    3) సూరజ్‌దేవి 4) రాణి పద్మిని
28. అరబ్బులు హిందువులు, బౌద్ధులు ఇతర పౌరులను ఏమని వ్యవహరించారు?
    1) జిమ్మీలు 2) తైవైఫ్‌లు
    3) కాఫిర్‌లు 4) మ్లేచ్చులు
29. గజనీ మహమ్మద్ ధ్వంసం చేసిన శ్రీ చక్రస్వామి ఆలయం ఎక్కడ ఉంది?
    1) కనోజ్ 2) మథుర
    3) ముల్తాన్ 4) స్థానేశ్వరం
30. సోమనాథ్ దేవాలయాన్ని గజనీ మహమ్మద్ ఎప్పుడు ధ్వంసం చేసాడు?
    1) క్రీ.శ. 1020 2) క్రీ.శ. 1022
    3) క్రీ.శ. 1023 4) క్రీ.శ. 1025
31. కింది వాటిలో సరైంది ఏది?
    1) కితాబ్-ఉల్-యామిని గ్రంథం – ఉత్బి
    2) కితాబ్-ఉల్-హింద్ గ్రంథం – అల్‌బెరూనీ
    3) బహ్మనామా గ్రంథం – అజారీ
    4) పైవన్నీ సరైనవే
32. గజనీ మహమ్మద్ దండయాత్రను తొలిసారి ఎదుర్కొన్న హింద్‌షాహీ రాజు ఎవరు?
    1) జయపాలుడు 2) ఆనందపాలుడు
    3) త్రిలోచనపాలుడు 4) భీమపాలుడు
33. ఖజురహోలోని దేవాలయాలను ఏ శైలిలో నిర్మించారు?
    1) ఇండో-గ్రీక్ 2) ఇండో-ఆర్యన్
    3) ద్రావిడ 4) గోథిక్
34. జతపరచండి.

i) జయనకుడు	a) కుమారపాల చరిత్ర
ii) రాజశేఖరుడు	b) మాలతీ మాధవం
iii) హేమచంద్రుడు	c) ప్రబోధ చంద్రోదయం
iv) భవభూతి	d) పృథ్వీరాజ విజయం
v) ఆనందవర్ధనుడు	e) కర్పూర మంజరి

    1) i-e, ii-a, iii-d, iv-c, v-b
    2) i-c, ii-e, iii-b, iv-a, v-d
    3) i-d, ii-e, iii-a, iv-b ,v-c
    4) i-b, ii-c, iii-a, iv-e, v-d
35. కశ్మీర్‌లోని 'మార్తాండ సూర్యాలయం' నిర్మాత ఎవరు?
    1) హరిసింగ్
    2) లలితాదిత్య ముక్తాపీడుడు
    3) బాలాదిత్య 4) జయపాలుడు
36. 'శిలా నిర్మిత సుందరనగరం' అని దేన్ని పిలిచేవారు?
    1) ఉదయ్‌పూర్ 2) భగత్‌పూర్
    3) జైపూర్ 4) జోధ్‌పూర్
37. 'ఖండన ఖండఖాద్యం' గ్రంథకర్త ఎవరు?
    1) శ్రీహర్షుడు 2) దండి
    3) పద్మగుప్తుడు 4) కల్హణుడు
38. ప్రతీహారులు తాము ఎవరి సంతతికి చెందిన వాళ్లమని చెప్పుకొన్నారు?
    1) ఇంద్రుడు 2) లక్ష్మణుడు
    3) వరుణుడు 4) బ్రహ్మ
39. విద్యాధరుడు అనే రాజు ఏ వంశానికి చెందినవాడు?
    1) ఛందేల 2) సోలంకీ
    3) పాల 4) పరమార
40. 'అరబ్బుల సింధూపై దండయాత్ర ఫలితం లేని విజయం' అని అన్నదెవరు?
    1) జె.ఎన్. సర్కార్
    2) రాధాకుముద్ ముఖర్జీ
    3) లేన్‌పూల్ 4) వి.ఎ. స్మిత్
41. హర్షుడి పాలనాకాలం ఏది?
    1) క్రీ.శ. 606 - 647
    2) క్రీ.శ. 606 - 656
    3) క్రీ.శ. 606 - 666
    4) క్రీ.శ. 600 - 647
42. 'సూర్య శతకం' రాసిందెవరు?
    1) బాణుడు 2) మతంగ దివాకరుడు
    3) భర్తృహరి 4) మయూరుడు
43. కింది వాటిలో సరికాని జత?
    1) యాత్రికుల్లో యువరాజు – హుయాన్‌త్సాంగ్
    2) మహామోక్ష పరిషత్ – స్థానేశ్వరం
    3) నలంద విశ్వవిద్యాలయం – రాజ్‌గిర్
    4) కాదంబరి గ్రంథం – బాణుడు
44. హర్షుడి తొలి రాజధాని ఏది?
    1) కనోజ్ 2) ఉజ్జయిని
    3) శ్రీనగర్ 4) స్థానేశ్వరం
45. కింది వాటిలో హుయాన్‌త్సాంగ్ రచన ఏది?
    1) నేచురల్ హిస్టరీ 2) ది ట్రావెల్స్
    3) సి-యూ-కి 4) ఫో-కో-కి
46. 'సకలోత్తరాపథేశ్వరుడు' అనేది ఎవరి బిరుదు?
    1) భాస్కర వర్మ 2) రెండో పులకేశి
    3) రెండో ధ్రువసేనుడు 4) హర్షుడు
47. హర్షుడి వంశం ఏది?
    1) పుష్యభూతి 2) పశ్చిమ చాళుక్య
    3) ప్రతీహార 4) గహద్వాల
48. కింది వాటిలో హర్షుడి రచన కానిది ఏది?
    1) నాగానందం 2) చండీ శతకం
    3) రత్నావళి 4) ప్రియదర్శిక
49. రెండో పులకేశి, హర్షుడి రాజ్యాల సరిహద్దుగా ఉన్న నది ఏది?
    1) యమున 2) గోమతి
    3) నర్మద 4) కావేరి
50. 'రాజశ్రీ' ఎవరు?
    1) హర్షుడి తల్లి 2) హర్షుడి కుమార్తె
    3) హర్షుడి సోదరి 4) హర్షుడి పినతల్లి
51. కింది వాటిలో సరైన జత ఏది?
    1) మహామోక్ష పరిషత్ – ఐదేళ్లకోసారి
    2) ప్రభాకర వర్ధనుడు – హూణ హరిణ కేసరి
    3) గృహవర్మ – మౌఖరి వంశం
    4) పైవన్నీ సరైనవే
52. జతపరచండి.

పదజాలం	అర్థం
i) రాజస్థానీయ	a) కోశాధికారి
ii) మహాబలాధీకృత	b) అమ్మకం పన్ను
iii) భాండాగారాధీకృత	c) పన్ను వసూలు చేసే అధికారి
iv) తుల్యమేయ	d) సేనాపతి
v) ధ్రువాధికరణ	e) విదేశీ వ్యవహారాలు

    1) i-e, ii-d, iii-c, iv-b, v-a
    2) i-e, ii-b, iii-c, iv-d, v-a
    3) i-c, ii-d, iii-a, iv-b, v-e
    4) i-e, ii-d, iii-a, iv-b, v-c
53. సి-యూకి గ్రంథం ప్రకారం, క్రీ.శ. 7వ శతాబ్దంలో భారతీయులు ఏం తినరని పేర్కొన్నారు?
    1) ఉల్లి, వెల్లుల్లి
    2) మిరపకాయ, కందిపప్పు
    3) అల్లం, మెంతులు
    4) పెసరపప్పు, మినప పప్పు
54. కనోజ్‌లో జరిగిన సర్వమత మహాసభ అధ్యక్షుడెవరు?
    1) భాస్కర వర్మ 2) హుయాన్‌త్సాంగ్
    3) తాయిసుంగ్ 4) గౌడశాంకుడు
55. 'దానధర్మ క్షేత్రం' అని ఏ ప్రాంతాన్ని పిలుస్తారు?
    1) కనోజ్ 2) అజ్మీర్
    3) ప్రయాగ 4) శ్రీనగర్
56. హర్షుడి తండ్రి ఎవరు?
    1) ఆదిత్య వర్ధనుడు 2) రాజ్య వర్ధనుడు
    3) ప్రభాకర వర్ధనుడు
    4) భాస్కర వర్మ
57. కింది వాటిలో సరైన జత ఏది?
    1) యశోమతీదేవి – హర్షుడి తల్లి
    2) కామరూప – అస్సాం
    3) సోమోద్భవ – నర్మదా నది
    4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 3	2) 1	3) 2	4) 4	5) 1
6) 3	7) 4	8) 1	9) 2	10) 2
11) 1	12) 3	13) 2	14) 1	15) 3
16) 1	17) 2	18) 3	19) 4	20) 2
21) 4	22) 2	23) 2	24) 1	25) 3
26) 2	27) 1	28) 1	29) 4	30) 4
31) 4	32) 1	33) 2	34) 3	35) 2
36) 4	37) 1	38) 2	39) 1	40) 3
41) 1	42) 4	43) 2	44) 4	45) 3
46) 4	47) 1	48) 2	49) 3	50) 3
51) 4	52) 4	53) 1	54) 2	55) 3
56) 3	57) 4			

టెన్త్ బయాలజీ సీసీఈ విధానంలో..



పి. నీలకంఠయ్య
జెడ్‌పీహెచ్‌ఎస్,
కమ్మకండ్రిగ,
చిత్తూరు జిల్లా.



పిల్లల సంపూర్ణ వికాసానికి విద్య తోడ్పడాలనే లక్ష్యంతో రాష్ట్రంలో నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)ని అమలు చేస్తున్నారు. విద్య ద్వారా పిల్లల్లో మానసిక పరిపక్వతతోపాటు స్నేహం, సహకారం, సహనశీలత, ఓర్పు వంటి వైఖరులు అలవడాలి. వారిలో తార్కిక వివేచన, సృజనాత్మక ఆలోచనలు పెంపొందాలి. సమస్యలకు కుంగిపోకుండా ఎదురునిలిచి వాటిని పరిష్కరించే నేర్పు రావాలి. వీటన్నింటి కోసం సీసీఈని ప్రవేశపెట్టారు. ఈ విధానంలో కేవలం పిల్లలకు పరీక్షలు పెట్టడం మాత్రమే కాకుండా వారి జ్ఞానాత్మక, మానసిక చలనాత్మక, భావావేశ నైపుణ్యాలను పెంపొందించడం ఉంటుంది. ఈ మూల్యాంకనం రెండు రకాలు. అవి..

1) నిర్మాణాత్మక మూల్యాంకనం - ఫార్మేటివ్ అసెస్‌మెంట్
2) సంగ్రహణాత్మక మూల్యాంకనం - సమ్మేటివ్ అసెస్‌మెంట్

నిర్మాణాత్మక మూల్యాంకనం: ఇది అంతర్గత మూల్యాంకనం. విద్యార్థి సామర్థ్యాలను, సాధన స్థితిగతులను అంచనా వేసేందుకు, అభ్యసనాన్ని మెరుగుపర్చడానికి ఈ మూల్యాంకనం సహాయపడుతుంది. తరగతి గదిలో జరిగే చర్చలు, పిల్లల ప్రతిస్పందనలు, పిల్లలు రాసిన నోటు పుస్తకాలు, తరగతి పని, ఇంటిపని, ప్రాజెక్ట్ పనులు, ప్రయోగశాల కృత్యాలు వంటి అంశాల ఆధారంగా ఈ అధ్యయనాన్ని నిర్వహిస్తారు. ఇందులో నాలుగు రకాల సాధనాలను ఉపయోగిస్తారు.

జీవ, భౌతిక, రసాయన శాస్త్రాలు

1) రాత అంశాలు – 10 మార్కులు
2) ప్రాజెక్ట్ పనులు–10 మార్కులు
3) ప్రయోగశాల పనులు – 10 మార్కులు
4) లఘు పరీక్ష–20 మార్కులు. పై సాధనాల ద్వారా సాధించిన గ్రేడ్‌లను నమోదు చేయాలి.

జీవశాస్త్రంలో ఫార్మేటివ్ అసెస్‌మెంట్ నిర్వహణ:

విద్యార్థులు రెండు లాంగ్‌సైజ్ నోట్‌బుక్‌లు తీసుకోవాలి. ఒకదానిలో తరగతి గది రాత పని, మరొకదానిలో ప్రాజెక్ట్ పని, ప్రయోగశాల నివేదిక, లఘు పరీక్షను రాయాలి.

1. రాత పనులు - నోటు పుస్తకాలు: పిల్లలు తాము అవగాహన చేసుకున్న అంశాన్ని సొంత మాటలతో వ్యక్తీకరించడానికి, భావాన్ని లిఖిత రూపంలో తెలియజేయడానికి లేఖనా నైపుణ్యం అవసరమని మనకు తెలుసు. ఇందుకోసం నోటు పుస్తకాలు ఉపయోగపడతాయి. వీటిలో పిల్లలు ప్రశ్నలకు జవాబులను సొంత మాటల్లో రాయాలి. దీనివల్ల పిల్లల్లో భావనల పట్ల స్పష్టత వస్తుంది. రాత పనికి పది మార్కులుంటాయి. ఉపాధ్యాయుడు కింది అంశాల ఆధారంగా మార్కులు కేటాయించాలి.

1) సొంతంగా రాసినదై ఉండటం
2) బొమ్మలు గీసి ఉండటం
3) భాషాదోషాలు లేకుండా ఉండటం.

2. ప్రాజెక్ట్ పని: పాఠ్య పుస్తకంలో ప్రతి పాఠం మధ్యలో కొన్ని ప్రాజెక్టులు ఇచ్చారు. వీటితోపాటు స్థానిక వనరులు, అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయుడు సొంతంగా కొన్ని ప్రాజెక్ట్‌లు తీసుకోవచ్చు.

ప్రతి ఫార్మేటివ్ కాలంలో ఒక ప్రాజెక్ట్‌ను తప్పనిసరిగా చేయాలి. పాఠంలో ఇచ్చిన కృత్యాలు ప్రాజెక్ట్‌లు కావు. ప్రాజెక్ట్‌లో ఒక సమస్య పరిష్కారం కోసం వేర్వేరు సాధనలు ఉపయోగించి సమాచారాన్ని సేకరించి విశ్లేషించాలి. చివరకు నిర్ధారణకు రావాలి. ప్రాజెక్ట్‌ని వ్యక్తిగత, జట్టు ప్రాజెక్ట్ పనిగా ఇవ్వాలి. ఇంటర్వ్యూ చేయడం, సమాచార సేకరణ, పరిశోధన గ్రంథాలు, రిఫరెన్స్ పుస్తకాలు చదవడం ద్వారా ప్రయోగాలు చేయడం, వస్తువును, నమూనాను తయారు చేయడం కూడా ప్రాజెక్ట్‌లో భాగమే. ప్రాజెక్ట్‌లో రెండు ప్రధానాంశాలుంటాయి. అవి...

1) ప్రాజెక్ట్‌కు సిద్ధం కావడం, నిర్వహించడం.
2) ప్రాజెక్ట్ నివేదిక రాయడం.

కింది అంశాలు ప్రాజెక్ట్ నివేదికలో ఉండాలి.

1) ప్రాజెక్ట్ పేరు/సమస్య/ప్రశ్న
2) లక్ష్యాలు
3) ఎంచుకునే సాధనాలు/అధ్యయనం చేయడం
4) అధ్యయన పద్ధతి
5) విషయ విశ్లేషణ – పట్టికలు
6) ముగింపు 7) ఉపయోగించిన వనరులు
8) కృతజ్ఞతలు

విద్యార్థులు ఉపయోగించిన సాధనాలు, ప్రాజెక్ట్ నిర్వహణ తీరును బట్టి మార్కులు కేటాయిస్తారు. జట్టుగా ప్రాజెక్ట్‌ను నిర్వహించినా వ్యక్తిగతంగా ప్రతి విద్యార్థి మొత్తం నివేదికను ఫార్మేటివ్ నోట్స్‌లో రాయాలి.

3. విద్యార్థి ప్రతిస్పందనలు, ప్రయోగశాల పనులు/రికార్డ్ నిర్వహణ

విజ్ఞాన శాస్త్రాన్ని నేర్చుకోవడంలో ప్రయోగాల నిర్వహణ ముఖ్యమైంది. విద్యార్థులు ప్రయోగశాలలో చేసిన ప్రయోగ విధానాన్ని, సాధించిన ప్రక్రియ నైపుణ్యాలను మదింపు చేయాలి. ఇందుకోసం పరికరాల అమరికలో వారు ప్రదర్శించే నైపుణ్యం, పరిశీలనల నమోదు, ఫలితాల విశ్లేషణ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. అదే విధంగా ప్రయోగాలు చేసిన తర్వాత నివేదిక రూపంలో దాన్ని ఫార్మాట్ మూల్యాంకనం నోట్స్‌లో రాయాలి.

ల్యాబ్ రికార్డ్‌లో ఉండాల్సిన అంశాలు..

ఉద్దేశం, కావాల్సిన పరికరాలు, ప్రయోగ విధానం, పరిశీలనలు/ నమోదు, ఫలితాల విశ్లేషణ, సాధారణీకరణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రయోగం చేసిన పద్ధతికి 4 మార్కులు, ప్రయోగశాల రికార్డుకు 6 మార్కులు మొత్తంగా పది మార్కులు కేటాయిస్తారు.

4. లఘు పరీక్ష (స్లిప్ టెస్ట్): పాఠాన్ని బోధించిన తర్వాత విషయావగాహన ఏ మేరకు జరిగిందో ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవడం కోసం పరీక్షను నిర్వహించాలి. నిర్దేశించిన సమయంలో కాకుండా పరీక్ష అనే భావన కలగకుండా ఏ సమయంలోనైనా పరీక్షను నిర్వహిస్తారు. ఇది సాధారణ యూనిట్ పరీక్ష వంటిది కాదు. ఇది 20 మార్కులకు జరుగుతుంది. దీన్ని కూడా ఫార్మేటివ్ నోట్స్‌లోనే రాయాలి. విద్యా సంవత్సరంలో నాలుగుసార్లు ఈ పరీక్ష నిర్వహిస్తారు.

సంగ్రహణాత్మక మూల్యాంకనం: బోధనాభ్యసన ప్రక్రియల ద్వారా విద్యార్థి నేర్చుకున్న అంశాలను మొత్తంగా మూల్యాంకనం చేయడమే సంగ్రహణాత్మక మూల్యాంకనం. ఏడాదిలో మూడుసార్లు అంటే SA-I, SA-II, SA-III (పబ్లిక్) పరీక్షలు నిర్వహిస్తారు. నిర్దేశిత విద్యా ప్రమాణాల ఆధారంగా వెయిటేజ్‌ను నిర్ణయించి పరీక్షను నిర్వహిస్తారు.

పై ప్రమాణాల ఆధారంగా దీర్ఘ సమాధాన ప్రశ్నలు, లఘు రూప, స్వల్ప సమాధాన, బహుళైచ్ఛిక రూపంలో ప్రశ్నలు వస్తాయి. భాషేతర అంశాలైన గణితం, విజ్ఞానశాస్త్రం, సాంఘిక శాస్త్రంలో ప్రశ్నల స్వరూపం, సంఖ్య ఇదే విధంగా ఉంటుంది. కేవలం 4 మార్కుల ప్రశ్నలకు అంతర్గత చాయిస్ ఉంటుంది. మిగిలిన ప్రశ్నలన్నింటినీ విద్యార్థి తప్పకుండా రాయాలి. చాయిస్ ఉండదు.

సైన్స్‌లో విద్యా ప్రమాణాల వారీగా వెయిటేజ్

విద్యా ప్రమాణాలు	వెయిటేజీ	మార్కులు
విషయావగాహన	40%	16
ప్రశ్నించడం, పరికల్పనలు చేయడం	10%	4
ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు	15%	6
సమాచార నైపుణ్యాలు	15%	6
బొమ్మలు గీయడం ద్వారా భావ ప్రసారం	10%	4
నిజ జీవిత వినియోగం, ప్రశంస	10%	4

ప్రశ్న రకం	ప్ర. సం.	మార్కులు	మొత్తం
స్వల్ప సమాధానం	4	4	4×4=16
లఘురూపం	5	2	5×2=10
దీర్ఘ సమాధాన ప్రశ్నలు	4	1	4×1=4
బహుళైచ్ఛికం	20	1/2	20×1/2=10

The validity of the GST registration?



K.V. Gnana Kumar
Director,
DBS, Hyderabad



Model Questions

1. The Banking Ombudsman may reject a complaint at any stage if it appears to him that a complaint made to him ____:
   a) If the Compensation sought from the Banking Ombudsman is beyond Rs. 20 lakh
   b) If it requires consideration of elaborate documentary and oral evidence
   c) If the proceedings before the Banking Ombudsman are not appropriate for adjudication of such complaint
   d) If the complaint is without any sufficient cause
   e) All the above
2. Who among the following set up the Credit Guarantee Fund Trust for Micro and Small Enterprises (CGTMSE)?
   a) GOI
   b) Ministry of MSME
   c) SIDBI d) a & c
   e) Reserve Bank of India
3. Who among the following can issue Commercial Paper(CP)?
   a) Corporates
   b) Primary Dealers
   c) All India Financial Institutions
   d) a, b, & c e) a & b only
4. As per the latest audited balance sheet, If the tangible net worth of the company is not less than ______ crore, then the corporate would be eligible to issue CP.
   a) 4 b) 3 c) 2
   d) 5 e) None of these
5. Compensation amount not exceeding Rs. _____ lakh to the complainant for mental agony and harassment may be awarded by Banking Ombudsman.
   a) 1 b) 2 c) 3
   d) 5 e) None of these
6. As per the existing Priority Sector guidelines Which of the following categories are there?
   a) Export Credit b) Agriculture
   c) Social Infrastructure
   d) Renewable Energy
   e) All of these
7. Currency note of Rs. 500 will have ' five bleed lines on left and right in raised print'. Similarly how many bleed lines are there on the left and right in Rs. 2000 currency note?
   a) 3 b) 4 c) 6 d) 7 e) 8
8. Which of the following forms are used for Acknowledgement of registration for GST?
   a) Form GSTR -1
   b) Form GSTR -2
   c) Form GST REG-02
   d) Form GST REG
   e) None of these
9. If the fourth letter in PAN CARD is 'P' then it denotes _____:
   a) Company b) Firm
   c) Person d) Trust
   e) HUF
10. The validity of the GST registration certificate is:
    a) One year b) Two years
    c) Five years
    d) Valid till it is canceled
    e) None of these
11. The Headquarters of TransUnion CIBIL is located in _________ :
    a) Chennai b) Kolkatta
    c) Mumbai d) Bengaluru
    e) None of these
12. Net Owned Funds of a Non-Banking Finance Company should be Rs.______ to get the NBFC license from RBI.
    a) 100 Lakh b) 150 Lakh
    c) 200 Lakh d) 250 Lakh
    e) None of these
13. In NRE account "R" stands for:
    a) Residential b) Recoverable
    c) Resident d) Residual
    e) None of these
14. Bharat Nirman is a four-year business plan embarked by the Government of India for providing rural infrastructure in the areas of:
    a) Irrigation & water supply
    b) Electrification c) Housing
    d) Telecommunication & connectivity
    e) All the above
15. NIXI stands for:
    a) National & International Exchange of India
    b) National Internet Exchange of India
    c) National Inter Exchange Interest
    d) None of the above
    e) National Industrial Exchange of India

KEY

1) e	2) d	3) d	4) a
5) a	6) e	7) d	8) c
9) c	10) d	11) c	12) c
13) c	14) e	15) b	16) c

గుర్తించండి



raft	b	p	b	i	h	t	h	b	b
hike	r	g	r	k	w	n	i	w	r
kiwi	e	l	a	z	m	f	k	j	a
branch	h	o	n	a	v	o	e	o	f
sweater	c	g	c	p	b	n	u	p	t
teacher	a	v	h	j	g	q	z	t	u
lolipop	e	c	n	z	t	i	w	i	k
log	t	r	e	t	a	e	w	s	t
	i	l	o	l	i	p	o	p	j

పైన ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

దారి కనుక్కోండి

తన స్నేహితులతో కలిసి వచ్చిన వంకాయ తప్పిపోయింది. తన స్నేహితుల వెళ్లడానికి దారి చూపిస్తారా?



నాన్నా చెప్పవా?

పెంగ్విన్లు సముద్రంలో ఎలా ఉండగలుగుతాయి?




మన భూగోళం మీద, మంచుతో నిండిన అంటార్కిటికా ప్రాంతంలో నివసించే పెంగ్విన్లు అద్భుతమైన డైవర్లనీ, గజఈతగాళ్ళనీ వర్ణించ వచ్చు. ఇవి సముద్రంలో 500 మీటర్ల లోతు దాకా వెళ్లడమే కాకుండా, పైకి రాకుండా సుమారు 15 నిమిషాల దాకా నీటిలోపల ఉండ గల్గుతాయి. ఇందుకు ఒక ముఖ్య కారణమే ఉంది లెండి.

పెంగ్విన్ల శరీర ఉష్ణోగ్రత సాధారణంగా 38 డిగ్రీల సెల్సియస్ వుంటుంది. అయితే ఇవి సముద్రం లోపలికి దిగాక వాటి ఉష్ణోగ్రత 11 డిగ్రీలకు పడిపోతుంది. దాంతో వాటి శరీరం లోపలి కణజాలాలన్నీ తమ తమ జీవన చర్యల వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి అవసరమైన ఆమ్లజని వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి ఆవసరమైన ఆక్సిజన్ కూడా గణనీయంగా తగ్గిపోతుందన్నమాట. ఈ కారణంగా అవి అంతకు ముందు పీల్చుకున్న గాలిలోని ఆక్సిజన్ సాయంతో సుమారు 15 నిమిషాల దాకా నీటి లోపల ఉండగల్గుతాయి.


ఒకవేళ సముద్రం లోపలికి వెళ్ళాక వాటి శరీర ఉష్ణోగ్రత పడిపోయి తద్వారా జీవన చర్యలు మందగించకుండా ఉన్నట్లయితే పెంగ్విన్లు అంతసేపు నీటిలో ఉండటం అసాధ్యమవు తుంది. ఎందుకంటే వాటి శరీరానికి.... పావుగంట సేపు బతికేందుకు కావలసిన ఆక్సిజన్‌ని తమలో నిలుపుకోగలిగే సామర్థ్యం వుండదు.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 8 తేడాలను గుర్తించండి



నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో ఈ జంతువు అసలు నీడ ఏదో గుర్తించండి



కనుక్కోండి



నిజం!


డచ్ దేశస్తులు ఏడాదికి సగటున వెయ్యి కిలోమీటర్లు ప్రయాణిస్తారు




ప్రపంచ దేశాలతో పోల్చినపుడు చైనాలో ఉరిశిక్షలు 4 రెట్లు అధికం



కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



స్కంద గణపతిగా సంపత్ వినాయకుడు



సంపత్ వినాయకుడు స్కంద గణపతిగా భక్తులకు దర్శనమిచ్చాడు. ఆశీలమెట్టలోని సంపత్ వినాయగర్ ఆలయంలో బుధవారం స్వామిని స్కంద గణపతిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఉదయం గణపతి హోమం, తర్వావ ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఉదయం గీతా ప్రచార సమితి సభ్యులు భగవద్గీత సామూహిక పారాయణం నిర్వహించారు. సాయంత్రం సర్వదర్శనం కల్పించారు. ఆలయ ప్రాంగణంలో జి.ఇంద్రాణి రెడ్డి జానపద నృత్యం ప్రదర్శించారు. తర్వాత సీహెచ్ఎస్ఎస్ నారాయణమూర్తి భక్తి సంగీత విభావరి నిర్వహించారు. స్వామి గురువారం శివపూజ గణపతి రూపంలో దర్శనమిస్తారు. కార్యక్రమంలో ఈవో ఎస్.జ్యోతి మాధవి, వ్యవస్థాపక ధర్మకర్త టీఎస్ రాజేశ్వరన్ తదితరులు పాల్గొన్నారు.

-ద్వారకానగర్(విశాఖ దక్షిణ)

చిన్నారుల ప్రతిభకు పట్టం

SAKSHI arena one School fest

Brought to you by Dukes Waffy

Associate Sponsor DELHI PUBLIC SCHOOL

త్వరలో 'సాక్షి ఎరీనా వన్ స్కూల్ ఫెస్ట్'

రిజిస్ట్రేషన్లకు గడువు సెప్టెంబర్ 10

స్కూల్ విద్యార్థులారా! మీలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు చక్కటి అవకాశాన్ని 'సాక్షి' కల్పిస్తోంది. చదువుతో పాటు, క్రీడలు, సృజనాత్మక అంశాల్లో మీ టాలెంట్‌ను నిరూపించుకోవచ్చు.'సాక్షి ఎరీనా వన్ స్కూల్ ఫెస్ట్'లో మీ సామర్థ్యాన్ని ప్రదర్శించవచ్చు. అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ, మిమ్మల్ని ప్రపంచానికి సాక్షి పరిచయం చేస్తుంది. ముందుగా మీరు చేయాల్సిందల్లా జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రదర్శన ఇవ్వడమే. ఆపై రాష్ట్ర స్థాయిలో పోటీ పడతారు. విజేతలకు మెడల్స్/ట్రోఫీలతో పాటు పాల్గొన్న ప్రతీ విద్యార్థికి ప్రశంసాపత్రం అందజేస్తారు. ఒక్కో పోటీ అంశానికి సోలో/ గ్రూప్‌ని బట్టి రూ. 50 నుంచి 1000 వరకు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

పోటీలు

సాక్షి ఇండియా స్పెల్‌బీ, మ్యాథ్ బీ

SAKSHI INDIA SPELL BEE 2017 · SAKSHI MATH BEE 2017

ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులు అర్హులు. ఈ పోటీలు నాలుగు కేటగిరీలుగా జరుగుతాయి. మొదటి విజేతకు గోల్డ్‌మెడల్‌తో పాటు రూ. 15 వేలు, ద్వితీయ విజేతకు రజత పతకంతో పాటు రూ. 10 వేలు, తృతీయ విజేతకు కాంస్య పతకంతో పాటు రూ. 5 వేలు నగదు అందజేస్తారు.

- క్రియేటివ్ ఎరీనా - 'పోస్టర్ మేకింగ్'
- లిటరరీ - 'ఆర్టికల్ రైటింగ్, హ్యాండ్ రైటింగ్, ఎల్లోకేషన్
- ఫైన్ ఆర్ట్స్ - 'పెయింటింగ్'
- పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ - 'డ్యాన్స్ (సోలో/గ్రూప్)', సింగింగ్
- స్పోర్ట్స్ - 'క్రికెట్ (టీమ్), క్యారమ్స్ (సింగిల్/డబుల్స్), చెస్, బాడ్మింటన్ (సింగిల్/డబుల్స్), టేబుల్ టెన్నిస్ (సింగిల్/డబుల్స్)

రిజిస్ట్రేషన్, మరిన్ని వివరాలకోసం...

సాక్షి కార్యాలయం, డోర్ నం: 49-5-9, దాలిరాజు సూపర్‌మార్కెట్ పక్కన, లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం. ఫోన్ నంబర్: **9666283534** కు కాల్ చేయవచ్చు.

వర్షాలతో రైళ్ల రద్దు



తాటిచెట్లపాలెం (విశాఖ- ఉత్తర): భారీ వర్షాల కారణంగా ఈశాన్య రైల్వే పరిధిలోని పలు రైళ్లు రద్దయ్యాయి. దేశం వివిధ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలను, దేశం కొన్ని ప్రాంతాలలో చోటుచేసుకున్న అవాంఛనీయ సంఘటనలను దృష్టిలో ఉంచుకుని రైళ్లను రద్దు చేసినట్టు తూర్పుకోస్తా రైల్వే వాల్తేర్ డివిజన్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ జి.సునీల్ కుమార్ తెలియజేశారు.

రద్దయిన రైళ్లు

- ఆగస్టు 31న బయలుదేరవలసిన కన్యాకుమారి- దిబ్రూగఢ్ (15905) ఎక్స్‌ప్రెస్, బెంగళూరు కంటోన్మెంట్ – గౌహతి (12509)ఎక్స్‌ప్రెస్
- సెప్టెంబరు 3న బయలుదేరాల్సిన త్రివేంద్రం –గౌహతి (12515) ఎక్స్‌ప్రెస్. వర్షాల కారణంగా ముంబయి–భువనేశ్వర్ కోణార్క్ ఎక్స్‌ప్రెస్, ఎల్.టి.టి.–భువనేశ్వర్ ఎక్స్‌ప్రెస్ ఆలస్యంగా బయల్దేరాయి.

శాంతి భద్రతల దృష్ట్యా రద్దయిన రైళ్లు

ఆగస్టు 30న బయల్దేరాల్సిన అమృత్‌సర్–విశాఖపట్నం హిరాకుడ్ ఎక్స్‌ప్రెస్ (18508), జమ్ముతావి–మూరి–సంబల్‌పూర్ లింక్ ఎక్స్‌ప్రెస్ (18102).

పనుల కారణంగా రద్దు

లైన్ అభివృద్ధి పనుల కారణంగా ఆగస్టు 30న బయలుదేరవలసిన పారాదీప్–విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ రద్దయింది. రాయగడ – టిట్లాగఢ్ లైన్ లో కూలిన బ్రిడ్జి నిర్మాణ పనుల దృష్ట్యా సెప్టెంబరు 30 వరకు దుర్గ్ –విశాఖపట్నం–దుర్గ్ పాసింజర్, సంబల్‌పూర్–కోరాపుట్–సంబల్‌పూర్ పాసింజర్, రూర్కెలా–కోరాపుట్ –రూర్కెలా ఎక్స్‌ప్రెస్, దుర్గ్–జగదల్‌పూర్–దుర్గ్ ఎక్స్‌ప్రెస్ రద్దయ్యాయి. బిలాస్‌పూర్–తిరుపతి–బిలాస్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలు బిలాస్‌పూర్, రాయ్‌పూర్, నాగ్‌పూర్, బల్హారా స్టేషన్ల మీదుగా రాకపోకలు సాగిస్తుంది.సంబల్‌పూర్ –రాయగడ–సంబల్‌పూర్ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ మునిగుడ వరకు మాత్రమే రాకపోకలు సాగిస్తుంది. ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ మునిగుడ – రాయగడ స్టేషన్ల మధ్య సెప్టెంబరు 30 వరకు రాకపోకలు సాగించదు.

ప్రత్యేక రైళ్లు

ఈస్ట్‌కోస్ట్ రైల్వే పరిధి గుండా ప్రయాణించవలసిన కొన్ని రైళ్లు రద్దయిన నేపథ్యంలో రైల్వే శాఖ కొన్ని ప్రత్యేక రైళ్లు నడుపుతోంది.

- 31న హౌరా – యశ్వంత్‌పూర్ స్పెషల్ (02524), కన్యాకుమారి–సాంత్రగచ్చి (06905), హౌరా – త్రివేంద్రం స్పెషల్ (06516), సెప్టెంబరు 4న సాంత్రగచ్చి–కన్యాకుమారి స్పెషల్ (06906),
- సెప్టెంబరు 5న త్రివేంద్రం–హౌరా (06515)స్పెషల్, సెప్టెంబరు 3న మాల్దా నుండి మాల్దా టౌన్–బెంగళూరు కంటోన్మెంట్ (02510), సికింద్రాబాద్ నుండి సెప్టెంబరు 3న సికింద్రాబాద్ –హౌరా (02513)స్పెషల్, సెప్టెంబరు 5న హౌరా–సికింద్రాబాద్(02514)స్పెషల్, సెప్టెంబరు 1న సికింద్రాబాద్–హౌరా (07149)స్పెషల్, సెప్టెంబరు 3న హౌరా –సికింద్రాబాద్ (07183)స్పెషల్ రైళ్లను నడుపుతున్నట్టు డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ప్రకటనలో తెలిపారు.

జాతీయ కబడ్డీ పోటీలకు గుడిలోవ విద్యార్థులు



సత్తా చూపిన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఆనందపురం (భీమిలి): విద్యా భారతి జాతీయ క్రీడా పోటీలలో భాగంగా కబడ్డీ పోటీలకు, మండలంలోని గుడిలోవ శ్రీ సరస్వతి విద్యా విహార్ విద్యార్థులు ఎంపికైనట్టు పాఠశాల యాజమాన్యం బుధవారం ప్రకటనలో తెలిపింది. గుంటూరు జిల్లా, నరసరావుపేటలో ఈ నెల 27, 28 తేదీలలో దక్షిణ మధ్య క్షేత్ర స్థాయి పోటీలలో అండర్–14 వర్గం కింద జరిగిన కబడ్డీ పోటీలలో కర్నాటక జట్టుపై సరస్వతి విద్యా విహార్ విద్యార్థుల విజయం సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. త్వరలో మధ్యప్రదేశ్‌లో జరగనున్న జాతీయ కబడ్డీ పోటీలకు వీరు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జట్టు కెప్టెన్ ఎం.విజయ్ కుమార్‌తో పాటు సభ్యులను పాఠశాల చైర్మన్ ఎ.నారాయణస్వామి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి.విజయ్ కుమార్, క్యాంపస్ ఇన్‌చార్జి జి.గోపి, ప్రిన్సిపాల్ ఎం.వి.ఎల్.పార్వతి అభినందించారు.

జిల్లా స్థాయి ఫుట్‌బాల్ జట్టు ఎంపిక పోటీలు

తగరపువలస(భీమిలి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వచ్చే నెల 1,2 తేదీల్లో చిట్టివలస జూట్‌మిల్లు బంతాట మైదానంలో జిల్లా స్థాయి ఫుట్‌బాల్ జట్టు ఎంపికల పోటీలు జరగనున్నాయి. జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు హాజరుకావచ్చని చిట్టివలస జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు పొట్నూరు మురళీమోహనరావు తెలిపారు.

1న అండర్–14 బాలురు, బాలికలకు, 2న అండర్–17 బాలురు, బాలికలకు పోటీలు నిర్వహించి ఎన్నికైన వారిని రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు పంపుతామన్నారు. వివరాలకు 98664 01002లో సంప్రదించాలని ఆయన కోరారు.

ఓ కార్డుంటెయ్యమ్మో!

- బిచ్చగాడి వెరైటీ యాచన
- సరదాగా నవ్వించేందుకే..

తనివితీరా నవ్వడం కరువైన ఈ రోజుల్లో.. పదిమందినీ క్షణకాలమైనా నవ్వించాలని ఆరాటపడుతున్నాడా బిచ్చగాడు. భిక్షాటనే జీవనాధారంగా బతుకుతున్న వాడే అయినా తనకు తోచిన విధంగా హాస్యాన్ని పండిస్తూ అందరికీ వినోదం కల్పిస్తున్నాడు. పారిశ్రామిక ప్రాంతంలో అంతో ఇంతో తెలిసిన శ్రీను అనే ఈ యాచకుడు గతంలో తనకు తోచిన రీతిలో.. నాటి మేటి నటుల్ని అనుకరిస్తూ అందరి దృష్టినీ అకర్షించేవాడు. తాజాగా అతడు చేతిలో ఓ స్వైపింగ్ మెషిన్‌తో కనిపిస్తున్నాడు. నగదు రహిత లావాదేవీల గురించి ఎలా తెలుసుకున్నాడో ఏమిటో.. తనకు రూపాయో, రెండో ధర్మం చేయాలని.. వీలు కాకుంటే కార్డు ఇస్తే స్వైప్ చేసుకుంటానని అంటున్నాడు. ఇంతా చేసి అది పని చేయని మిషన్ కావడమే విశేషం! ఏదైతేనేం.. యాచకుడే అయినా నవ్వు పంచుతున్న వాడు ధన్యుడే కదా!

-మల్కాపురం (విశాఖ పశ్చిమ)



విశాఖ సిటీ | గురువారం | ఆగస్టు | 31 | 2017
సాక్షి

పర్యాటక సొబగులతో కొత్త రూపు సంతరించుకుంటున్న విశాఖలో నయాజోష్ మొదలు కానుంది. సెప్టెంబర్ నుంచి వచ్చే ఏడాది జనవరి నెలాఖరు వరకు అనేక ఈవెంట్స్‌కు క్యాలెండర్‌ను రూపొందించింది పర్యాటక శాఖ. దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షిస్తూనే.. స్థానిక కళాకారులకు ప్రాధాన్యమిచ్చేలా నగరంలో తొలిసారిగా ఈ ఫెస్టివల్స్ ప్రారంభం కానున్నాయి. – విశాఖసిటీ


తెరచాపల విన్యాసాలతో యాచ్ పెంటగోనల్

- సెప్టెంబర్ నుంచి టూరిజం ఫెస్టివల్స్
- జాతీయ, అంతర్జాతీయ ఈవెంట్లు
- నగరానికి నయా జోష్

రారండోయ్.. ఎంజాయ్ చేద్దాం

విశాఖ జిల్లాకు ప్రపంచస్థాయిలో గుర్తింపు వచ్చేలా 2017–18 సంవత్సరానికి ప్రత్యేక ఈవెంట్స్ క్యాలెండర్ రూపొందించారు. గతంలో నిర్వహించిన విశాఖ ఉత్సవ్‌లో స్థానిక కళాకారులకు సరైన అవకాశం ఇవ్వకపోవడంతో విమర్శలు వచ్చాయి. ఈ సారి ఆ పరిస్థితి తలెత్తకుండా స్థానిక కళాకారులను పూర్తిస్థాయిలో ప్రోత్సహించేలా ఉత్సవాలు నిర్వహించనున్నారు.

సెప్టెంబర్‌లో మ్యూజిక్ ఫెస్ట్


ఫ్రింజ్ ఫెస్టివల్ కళాకారులు

సెప్టెంబర్ చివరి వారంలో రూ.2కోట్లతో 'సౌండ్ ఆన్‌ది క్లౌడ్స్ ఆఫ్ వైజాగ్' పేరుతో అంతర్జాతీయ స్థాయి మ్యూజికల్ ఫెస్టివల్ జరగనుంది. ఇందులో ప్రధానంగా లోకల్ మ్యుజీషియన్లకు ప్రాధాన్యమివ్వనున్నారు. దీనితో పాటు అక్టోబర్ 7,8 తేదీల్లో రూ.2కోట్లతో జాతీయ అంతర్జాతీయ స్థాయి కళాకారులతో ఫ్రింజ్ ఫెస్టివల్ నిర్వహించనున్నారు. వివిధ కళల్లో రాణిస్తున్న జిల్లాలోని ప్రతిభావంతులకు తమ టాలెంట్ నిరూపించుకునే వేదిక కానుంది ఈ ఫెస్ట్. డ్యాన్స్, సాహస విన్యాసాలు, ఫోక్, ఇంద్రజాలం తదితర కళాకారులకు ఫ్రింజ్ ఫెస్టివల్ ఆహ్వానం పలకనుంది.

తీరంలో తెరచాపల సౌందర్యం

సాగర తీరంలో నిర్వహించనున్న బీచ్ మారథాన్‌లో విదేశీయులు అత్యధికంగా పాల్గొనే అవకాశముందని పర్యాటక శాఖ భావిస్తోంది. అదే విధంగా రూ.3 కోట్ల వ్యయంతో డిసెంబర్ మొదటి వారంలో ఐదు రోజుల పాటు యాచ్ పెంటాగోనల్ నిర్వహించనున్నారు. తీరంలో తెరచాపల్లాంటి పడవలతో పోటీ నిర్వహిస్తారు. 5 రోజుల పాటు జరిగే ఈ సంబరాల్లో 25 నుంచి 30 యాచ్‌లు ఉంచాలని అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

సంప్రదాయ వంటల పోటీలు

పై పోటీలన్నీ కళ్లకు ఆనందం కలిగిస్తే, వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించే పోటీలు నోరూరించనున్నాయి. జనవరి 22 నుంచి 28 వరకూ వివిధ రాష్ట్రాల సంప్రదాయ వంటల పోటీలకు సంబంధించిన కుకింగ్ ఒలంపియాడ్ జరగనుంది. వారం రోజుల పాటు నిర్వహించే ఈ పోటీల్లో ముందు రోజు ఉత్తరాంధ్ర వంటల పోటీలు.. తర్వాత.. రాష్ట్రం నలుమూలల ఉన్న సంప్రదాయ వంటల పోటీలు జరగనున్నాయి. తర్వాత దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ప్రసిద్ధి చెందిన వంటకాలతో పాటు అంతర్జాతీయ డిషెస్ నోరూరించనున్నాయి.



సాండ్ మారథాన్.. హార్స్ రైడింగ్

జిల్లాకు దేశ విదేశీ పర్యాటకుల తాకిడి గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో అంతర్జాతీయ సందర్శకులను మరింత ఆకర్షించేందుకు నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. 2015–16లో 6.93 లక్షల మంది పర్యాటకులు రాగా.. 2016–17లో 9.09 లక్షల మంది విశాఖ పర్యాటక ప్రాంతాల్ని సందర్శించారు. ఇందులో 30 శాతం విదేశీ పర్యాటకులు కాగా.. 45 శాతం మంది వివిధ రాష్ట్రాలకు చెందిన వారున్నారు. వీరిని దృష్టిలో పెట్టుకొని విదేశీ తరహా ఈవెంట్స్ జరగనున్నాయి. రూ.2 కోట్లతో నవంబర్ 11,12 తేదీల్లో హార్స్ రైడింగ్, శాండ్ మారథాన్ నిర్వహిస్తున్నారు. దాదాపు 1000 గుర్రాలతో జరిగే హార్స్ రైడింగ్ ఈవెంట్ 4 రోజుల పాటు జరగనుంది.


బీచ్ ఒడ్డున శాండ్ మారథాన్ సాగేనిలా..





దూసుకెళ్లనున్న కార్లు

ఇన్నాళ్లూ టీవీల్లో చూసే కార్ రేసింగ్ నగరవాసులకు పరిచయం కానుంది. నవంబర్ చివరి వారంలో గానీ, డిసెంబర్ మొదటి వారంలో గానీ రూ.75 లక్షలతో 200 కార్లతో విశాఖ నుంచి అరకు వరకు టీఎస్‌డీ కార్స్ ర్యాలీ జరగనుంది. నిర్ణీత సమయంలో, నిర్ణీత వేగంతో జరిగే ఈ కార్స్ ర్యాలీ దుమ్ము రేపనుంది. విదేశీ తరహాలో జరిగే ఈ పోటీలు అరకు వరకు కొనసాగుతాయి. పబ్లిక్ రోడ్, ఆఫ్ రోడ్స్, ట్రాక్ రోడ్స్.. ఇలా పోటీల్లో కార్లు రయ్యిన దూసుకెళ్లనున్నాయి.

ఇక సందడే..సందడి

ఒక్కో నెల వినూత్న రీతిలో ఈవెంట్స్ నిర్వహించి పర్యాటకుల్ని మరింతగా ఆకట్టుకునేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వీటితో పాటు ఎప్పటిలాగానే విశాఖ ఉత్సవ్, అరకులో ఫ్లవర్ ఫెస్టివల్, వాటర్ ఫాల్ ఫెస్టివల్స్ నిర్వహించనున్నారు. వచ్చే నెల రోజుల నుంచి వచ్చే ఏడాది జనవరి నెలాఖరు వరకూ పండగ చేసుకునేందుకు విశాఖ నగరం ఆహ్వానం పలుకుతోంది.


జీవ'వైవిధ్య' శిల్పం


సముద్ర మధ్యలో ఆయిల్ రిగ్


ఉప్పు మడులలో కార్మికుల జీవనం


- కోరింగ అడవుల్లో 'తూర్పు' జీవనచిత్ర నమూనా
- ఏయూ అధ్యాపకుడి కళాసృష్టి

మత్స్యపరిశ్రమ, ఆక్వాకల్చర్, ఆయిల్‌రిగ్, ఫెర్టిలైజర్, ఉప్పుమడులు, టూరిజం, పోర్ట్-షిప్పింగ్ .. కాకినాడకు అనుబంధంగా ఉండే ఏడు రంగాలివి. అక్కడి ప్రజల జీవనశైలిని ప్రతిబింబిస్తూ శిల్పాలుగా మలచారు ఏయూ అధ్యాపకుడు జి.వి.రమణమూర్తి. విశాఖలో తీర్చిదిద్దిన ఈ చిత్రాలు కోరింగలో కొలువుదీరనున్నాయి. కాకినాడ సమీపంలోని కోరింగ మడ అడవుల్లో నెలకొల్పిన జీవ వైవిధ్యకేంద్రంలో వీటిని ఏర్పాటు చేయనున్నారు. తొలి దశలో ఇప్పటికే కోరింగ అటవీ ప్రాంతాన్ని అక్కడ సృష్టించారు. ఇప్పుడు వీటితో పాటు మడ అడవులు, సముద్ర ప్రాంతాన్ని ప్రతిబింబిస్తూ త్రిజ్యామితీయ నమూనాను ప్రత్యేకంగా తీర్చిదిద్దారు.
- ఏయూక్యాంపస్(విశాఖ తూర్పు)


సముద్ర తీరంలో వేటకు సిద్ధమైన మత్స్యకారులు


పరిశ్రమల నమూనా


కాకినాడ ఓడరేవు నమూనా


కోరింగ మడ అడవుల ప్రాంతం త్రిజ్యామితీయ నమూనా చిత్రం

ప్రాంతీయ ప్రాధాన్యత ఆధారంగా...



కాకినాడ నగరానికి ఆనుకుని ఉన్న పరిశ్రమలు, మత్స్య పరిశ్రమ, ఆయిల్ రిఫైనరీ తదితర అంశాలు ప్రతిబింబించేలా ప్రాంతీయ ప్రాధాన్యత ఆధారంగా వీటిని రూపొందించాం. ఫైబర్, ఫోమ్‌బోర్డ్, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, మెటల్, ఏక్రలిక్ షీట్, స్టెయిన్‌లెస్ స్టీల్ తదితరాలతో సహజంగా తీర్చిదిద్దాం. మడ అడవుల్లో జీవ వైవిధ్య కేంద్రాలను సందర్శించే ప్రజలకు విజ్ఞానదాయకంగా ఉండేలా ఈ నమూనాలను తీర్చిదిద్దాం. గతంలో జరిగిన అంతర్జాతీయ జీవ వైవిధ్య సదస్సుకు మడ అడవుల నమూనాలను తీర్చిదిద్ది అందించాం. శిల్పకళపై ఉన్న ఆసక్తి, అటవీశాఖ అధికారులు చూపిన ప్రత్యేక శ్రద్ధతో ఇది సాధ్యమైంది. – జి.వి.రమణమూర్తి, శిల్పకారుడు


ఆక్వాకల్చర్ ప్రతిరూపం


అలపై యుద్ధం చేశారిలా..

ఉవ్వెత్తున ఎగసిపడే అలలతో పోటీ పడుతూ.. నావతో ఎదురీదుతూ సాగుతుంది మత్స్యకారుల జీవనం. జానెడు పొట్ట కోసం విశాల సముద్రంలో కెరటాలకు ఎదురెళ్లి వేట సాగిస్తారు. నీలిసంద్రంలో ఎగసే అలలు ఒక్కోసారి పడవలను బోల్తా కొట్టిస్తాయి. గంగపుత్రు జీవనపోరాటంలో ఇవి తరచూ జరిగే సంఘటనలే అయినా చూసేవారికి మాత్రం ఒళ్లు గగుర్పొడుస్తుంది. పెదజాలరిపేట సమీపతీరంలో బుధవారం ఇటువంటి ఘటనే జరిగింది. పడవ అమాంతం బోర్లా పడిపోవడంతో బీచ్‌కు వచ్చిన సందర్శకులు చూసి ఉలిక్కిపడ్డారు. వారంతా తిరిగి పడవపైకి చేరేవరకు ఉత్కంఠతో ఎదురుచూశారు. అందరూ క్షేమమేనని తెలిశాక ఊపిరి పీల్చుకున్నారు. - విశాఖసిటీ

ఫొటోలు : ఎండీ నవాజ్, సాక్షి ఫొటోగ్రాఫర్


అరెరె.. నావ ఒరిగిపోయిందే..


దేవుడా.. నడి సంద్రంలో అందరూ గల్లంతేనా..?


హమ్మయ్య ఒక్కొక్కరూ కనిపిస్తున్నారు.. చేయి అందించు మిత్రమా


పడవను నిలబెడదాం.. పట్టర పట్టు హైలెస్సా..


గంగమ్మ దయ : నావ దక్కింది.. ప్రాణాలు పదిలం..